సెప్టెంబరు-2025

3rd Year of Publication
Simultaneously Published from Telangana & Andhra Pradesh

వెల రూ॥ 25/-

# కాపు నేస్తం

KAAPU NESTAM

कापु नेस्तं

A House - Journal for the welfare of Kapu (Kapu, Munnuru-Kapu & Toorpu-Kapu) Telaga, Balija & Ontaris

పవనోత్సవం..



గౌ॥ శ్రీ కొణిదెల పవన్‌కళ్యాణ్ గారికి

జన్మదిన శుభాకాంక్షలు

సెప్టెంబరు 2

## కందుల దుర్గేష్

పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖమాత్యులు, ఆంధ్రప్రదేశ్

2 కోట్ల మన సోదర, సోదరీమణుల ఏకైక సమాచార వేదిక

తులసి TULASI FILES ®

# Tulasi Filing Systems

*Mfrs. of high quality files, folders & pads*



**Browne Rambo Box File**



**Browne Cobra & Ring Files**



**Browne King Cobra File**




**Browne U/O Pads**



**Browne Conference Folder**



**Browne Envelope Folder**

ECO Friendly Product

## 'సంవత్సరాల తరబడి నలగవు, చిరగవు'

**60 Varieties of office files, Folders, Rambo box files, Urgent / Ordinary pads, etc. are innovatively manufactured**

**All products are ECO friendly Product. No plastic / No plastic film.**

Door No. 6-4-6 Arundelpet 4/5, Guntur - 522 002, Andhra Pradesh, Bharat
www.tulasifiles.com | Mobile: +91 7995 33 7995 | E-mail: sales@tulasifiles.com








జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు,
రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,
పర్యావరణం, అటవీ మరియు సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు

# గౌ॥ శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు

## బత్తుల బలరామకృష్ణ

శాసనసభ్యులు, రాజానగరం నియోజకవర్గం,
తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

# Bondada Group's Achievements & Social Activities



**Bondada Raghavendrarao**
Founder & CMD

## 4. Topic : Strength Bharat's Digital Backbone with Microsoft Collaboration
**Date: 23-06-2025**

**Content : "Strengthening Digital Infrastructure with Precision"**




Bondada Group has secured a Rs. 2.3 crore General Mechanical, Electrical, and O & M Project for the Microsoft Data Center in Hyderabad, reinforcing its role in Bharat's digital transformation. This high-impact engagement involves integrated systems and facility operations, reflecting Bondada's trusted ability to deliver scalable, uptime-driven solutions for mission-critical infrastructure.

Their collaboration with Microsoft further expands our footprint in the high-tech sector, complementing their leadership in telecom, renewable, and core infrastructure.

With every project, Bondada continue to build infrastructure that empowers progress, delivering today, anticipating tomorrow.

## 5. Topic : Smart Brix and Shintech Earn Railway Endorsement for public infrastructure Excellence
**Date : 30-06-2025**

**Content : "South Central Railway Approves Smart Brix and Shintech Products"**



Bondada EcoBuild Pvt Ltd has earned a notable endorsement with Smart Brix AAC blocks and Shintech UPVC doors, windows, and frames now approved by South Central Railway in the Revised Brands and Makes List 2025. Recognized for their quality thermal efficiency, and BIS-complaint performance, these products are poised for wider public sector adoption. This milestone, driven by the leadership of Dr. Bondada Raghavendra Rao and Shri ATV Varaprasad, reinforces Bondada Ecobuild's commitment to sustainable infrastructure and positions the brand at the forefront of railway and government construction initiatives.

## 6. Topic : Bondada Group Joins BSE India's Historic 150-Year Celebration,
**Date : 17-04-2025**

**Content : "Honouring 150 Years of Financial Legacy"**

Their Chairman and Managing Director, Dr. Bondada Raghavendra Rao, attend the 150th anniversary celebrations of the Bombay Stock Exchange, a defining institution in India's financial history.

His presence underscored Bondada Group's growing engagement with the nation's economic Joureny and its institutions of progress.

Dr. Rao's entrepreneurial rise echoes the BSE's legacy of transformation and ambition, built on trust, innovation, and vision.

As they celebrate the historic, they join the business community in applauding BSE's contribution to shaping India's capital markets and reaffirm our commitment to advancing a future defined by opportunity and leadership.

## 1. Bondada Group Commissions 9 MW Solar Plant in Maharasshtra under MSKVY 2.0







Bondada Group has successfully commissioned a 9 MW solar power plant at Midsangvi, Ahilyanagar, on 23rd August 2025.

The commissioning ceremony was graced by distinguishd dignitaries including Shri Abhay Harne, project Director – Mahagenco, Shri Sanjay Khurade, CE Pune, and the Mahagenco Ahilyanagar team, along with the company's leadership – Dr. Bondada Raghavendra Rao, Chairman & Managing Director, Rear Admiral Sreenivas Ratnam (Indian Navy, Retd), Chief Executive Officer, Shri Sanjay Razdan, Chief Operating Officer, and the Bondada Maharashtra team, The event also received strong support from partners JMR Energy and Saksham Engineers.

The project was executed under an EPC contract covering the design, engineering, supply, erection, testing, and commissioning of a 9 MW (AC) ground-mounted crystalline solar PV plant, implemented under the Mukhyamanri Saur Krishi Vahini Yojana (MSKVY 2.0) Scheme. The scope further includes three years of operations and maintenance (O&M) on a EPC basis, synchronized with the 33/11 kV Midsangvi Substation in Ahilyanagar district, Maharashtra.




This accomplishment underscores Bondada Group's engineering excellence and execution capabilities in delivering large scale renewable energy projects, while supporting Maharashtra's clean energy mission and strengthening Bharat's path towards a sustainable and self-relant energy future.

## 2. Crisil Rating upgraded!




Bondada Group's credit rating has been upgraded to **Crisil A/Stable,** reflecting the company's strong growth and financial discipline.

From Rs. 483 Cr (Crisil A-)
To Rs. 800 Cr (Crisil A/Stable)

This milestone marks a proud moment in Bondada Group's journey of building trust, resilience, and excellence. The achievement has been made possible through the collective efforts of its team, partners, and stakeholders.

## 3. Bee_lite Shines Brighter with Category-1 Approval from the Government of Andhra Pradesh & Teleangana.

Bee_lite, the flagship lighting brand of Bondada group, has secured **Cagtegory-1 approval under SSR** from the Governments of Andhra Pradesh and Telangana.






This achievement reflects the brand's unwavering commitment to :

- Quality manufacturing
- Energy-efficient solutions
- Innovative smart lighting

As Bee-lite continue to illuminate smart cities, rural landscapes, and urban infrastructure, this milestone further strengthens its vision of Make in India and self-reliant innovation.

## 4. Bondada Group at the Federation of Telangana Chambers of Commerce and Industry (FTCCI)-IITEX 2025: Powering Telangana's Indudstrial Growth

Bondada Group participated as the Renewable Energy Partner at the Federation of Telangana Chambers of Commerce Industry (FTCCI) – IITEX 2025 (Industrial Innovation Technology Expo). reaffirming its commitment to enabling sustainable and future-ready industrial solutions.

As a Comprehensive Infrastructure partner, Bondada Group – along with its subsidiaries Bondada EcoBuild Private Limited, Bee_Lite, and ATPOLE Products – showcased cutting-edge innovations ingreen building materials, energy-efficient lighting, and smart utility infrastructure. Together, the Group presented integrated solutions that support industries in moving closer to Net Zero goals.

The participation reflected the Group's alignment with Telangana's vision for holistic industrial development. Bondada Group was honored to receive a memento from Sri D. Sridhar Babu Duddilla, Hon'ble IT Minister of Telangana, along with the FTCCI leadership, in recognition of its contribution to sustainable innovation.

Bondada Group remains at the forefront of industrial transformation – driving progress, Innovation, and sustainability in Telangana and beyond.

(to be continued...)

-Kapunestam Representative, Hyderabad


SEP
2
జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు,
రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,
పర్యావరణం, అటవీ మరియు సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
గౌ|| శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
సుందరపు విజయ్‌కుమార్
శాసనసభ్యులు, యలమంచిలి నియోజకవర్గం,
అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్ : 98859 96699




# కాపునేస్తం

కాపు (మున్నూరు కాపు-తూర్పు కాపు) తెలగ, బలిజ, ఒంటరి జన సంక్షేమ మాస పత్రిక

సంపాదకులు : **బండారు రామమోహనరావు,** M.Sc, M.Ed, ఉపసంపాదకురాలు : **శ్రీమతి బండారు రత్నావతి,** M.Com





సంపుటి: 03 సంచిక:02

**రిజిష్టర్డు కార్యాలయం :**
**'ఆదిలక్ష్మి' నిలయం**
డో.నెం. 9-2-48, బండారు గార్డెన్స్,
ఎర్రవంతెన వద్ద, అమలాపురం-533 201,
కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 08856-235780, సెల్: 7780433728
email:bandaruramuauos@gmail.com
విడిపత్రి : రూ. 25/-
సంవత్సరం చందా: 300/-లు

©all Rights Reserved

**ప్రాంతీయ కార్యాలయం :**
సూర్యభవన్, డో.నెం. 24ఎ-23/1, ఎమ్.ఎమ్. వీధి,
గంగానమ్మ టెంపుల్ దగ్గర, అశోక్‌నగర్,
ఏలూరు-2, ఏలూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

**కేంద్ర కార్యాలయం :**
**సత్యరాఘవ** ప్రచురణలు
డో.నెం. 10-2-241/1సి
స్ట్రీట్ నెం. 5, లక్ష్మి టవర్స్
వెస్ట్ మారేడుపల్లి, సికింద్రాబాద్-26,
తెలంగాణ. సెల్: 9963195232

**NRI Office :**
317, Caisson Trl, Liberty Hill
Texas 78642 ,USA, **Cell:** +1(512) 947-8399


## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | సమర్థుడు.. కందుల దుర్గేష్<br>శ్రీ టి.వి. గోవిందరావు | 06 |
| 2. | సేనానికి జన్మదిన శుభాకాంక్షలతో..<br>శ్రీ చందక రామదాసు | 08 |
| 3. | పవన్‌తుఫాన్ మరోప్రస్థానం..<br>శ్రీ అడపా దుర్గ | 13 |
| 4. | ఒక్కడే...!!<br>శ్రీ తోట నాగశేషు | 21 |
| 5. | కాలప్రవాహంలో...<br>శ్రీ దూపం అభిమన్యుడు | 23 |
| 6. | డిజిటల్‌యుగపు శక్తిమాన్<br>శ్రీ మారిశెట్టి మురళీకుమార్ | 29 |
| 7. | పడిలేచిన కెరటం..<br>ఆచార్య ఆర్.యు. నరసింహం | 31 |
| 8. | రంపవిప్లవసారథి<br>శ్రీ కోటిపల్లి సుబ్బారావు | 33 |
| 9. | మహాబలిజ<br>శ్రీ కె.ఎన్. కుమార్ | 49 |
| 10. | ఔరా! అనిపించేలా..<br>శ్రీ అక్షరసత్యం | 51 |
| 11. | నిత్యకృషీవలుడు..<br>శ్రీ చిల్లగట్టు శ్రీకాంత్‌కుమార్ | 57 |
| 12. | గమ్యం కోసం అన్వేషణ<br>పద్మశ్రీ డా॥ సంకురాత్రి చంద్రశేఖర్ | 58 |
| 13. | అనంతపురం పట్టణ చరిత్రలో..<br>డా॥ సుంకర గిరిధర ప్రసాద్‌రాయ్ | 65 |
| 14. | చిరంజీవి జాతీయ రాజకీయాలలోకి..<br>శ్రీ యేపుగంటి ఏడుకొండలు | 66 |


## గీతా ధ్యానమ్



శ్లో॥మాత్రాస్పర్శాస్తు కాంతేయ శీతోష్ణసుఖ దుఃఖదాః
ఆగమాపాయినోఽ నిత్యాః తాంస్తితిక్షస్వ భారత।

తాత్పర్యం: ఓ కౌంతేయా! విషయేంద్రియసంయోగమువలన శీతోష్ణములు, సుఖదుఃఖములు కలుగుచున్నవి. అవి ఉత్పతత్తి వినాశశీలములు. అనిత్యములు. కనుక భారతా! వాటిని సహింపుము.

శ్లో॥ యం హి న వ్యథయంత్యేతే పురుషం పురుషర్షభ।
సమదుఃఖసుఖం ధీరం సోఽ మృతత్వాయ కల్పతే।

తాత్పర్యం: ఏలనన, ఓ పురుషశ్రేష్ఠా! ధీరుడైనవాడు సుఖ దుఃఖములను సమానముగా చూచును. అట్టి పురుషుని విషయేంద్రియ సంయోగములు చలింపజేయజాలవు. అతడే మోక్షమును పొందుటకు అర్హుడు.

శ్లో॥ నాసతో వద్యతే భావో నాభావో విద్యతే సతః।
ఉభయోరపి దృష్టోఽంతః త్వనయోస్తత్వదర్శిభిః।

తాత్పర్యం: అసత్తు అనుదానికి (అనిత్యమైనదానికి ఉనికియే లేదు. సత్తు అనుదానికి లేమి లేదు. ఈ విధముగా ఈ రెండింటియొక్క వాస్తవస్వరూపములను తత్త్వజ్ఞానియైన వాడే ఎఱుంగును.

● ఎందరో మహానుభావులు ●

**వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, విద్యావేత్తలు, పరిశోధకులు, కాలమిస్ట్‌లు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు మరియు 'పద్మ' అవార్డు గ్రహీతలు పర్యవేక్షణలో ఉన్నతమైన లక్ష్యాలతో నడుపబడుచున్న మాసపత్రిక - 'కాపునేస్తం'**

**పర్యటన : సంపాదకులు: 5-9-2025 నుండి 10-9-2025 వరకు హైద్రాబాద్ కేంద్రకార్యాలయంలో ఉంటారు.**

గమనిక: ✤ వివాదాలు, లావాదేవీలు అన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా యందుగల కోర్టులు, ఫోరమ్‌లు ప్రత్యేక పరిధిలోనే పరిష్కారం.
✤ మాసపత్రికలో ప్రచురణలు నిమిత్తం రచనలు, ప్రకటనలు మరియు వార్తలు ప్రతీనెలా 20వ తేదీలోగా కార్యాలయానికి అందేటట్లు పంపగలరు. -ప్రచురణకర్త

రచయితలకు విన్నపం

**ఒకే రచన లేదా వ్యాసాన్ని పలు పత్రికలకు పంపటం కాపీరైట్ నిబంధనలకు విరుద్ధం, మీరు వ్రాసిన ఆర్టికల్స్ ముందుగా సోషల్ మీడియాలో కూడా పెట్టరాదు, గమనించగలరు.**

**"కాపునేస్తం" సచిత్ర మాసపత్రిక ప్రచురించే రచనలకు, ప్రకటనలకు ఆయా రచయితలు, ప్రకటన దారులే బాధ్యులు**
**-సంపాదకులు**

**"కాపునేస్తం" మాసపత్రికకు చందాకట్టి, ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించవలసిందిగా మనవి చేస్తున్నాం. వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 77804 33728**

# సమర్థుడు, మృదుభాషి మరియు మితభాషి "కందుల దుర్గేష్"

**(సెప్టెంబరు 17న జన్మదినోత్సవం సందర్భంగా)**

-టి.వి. గోవిందరావు,
అడ్వకేట్/జర్నలిస్ట్, మండపేట,
సెల్: 985001925





రాజమండ్రికి చెందిన మంత్రి కందుల దుర్గేష్ రాజకీయ నాయకుల కుటుంబం నుంచి వచ్చిన వారు.. ఆయన విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసి, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడిగా పనిచేశారు. దుర్గేష్ ఎమ్మెల్సీగా పనిచేయడంతో పాటు రాష్ట్ర విభజన తర్వాత తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీని బలోపేతం చేసారు. కాంగ్రెస్ పట్ల ప్రజలు వ్యతిరేకంగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 2014లో రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీచేసి 21,243 ఓట్లు సాధించారు. ఆయన ఆ తరువాత 2016 డిసెంబరు 12న వైఎస్సార్‌సిపిలో చేరారు. కందుల దుర్గేష్ 2018 ఆగస్టు 30న జనసేనలో చేరారు. 2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుండి జనసేన అభ్యర్థిగా పోటీచేసి 42,688 ఓట్లు సాధించి మూడోస్థానంలో నిలిచారు.

2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షుడిగా ఉన్న కందుల దుర్గేష్ పేరును తెలుగుదేశంతో పొత్తులో భాగంగా నిడదవోలు నుంచి జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా జనసేన పార్టీ ప్రకటించింది. ఆయన 2024లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో నిడదవోలు నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా పోటీచేసి తన సమీప ప్రత్యర్థి వైయాస్సార్‌సిపి అభ్యర్థి జి. శ్రీనివాస్‌నాయుడుపై 33,304 ఓట్ల మెజార్టీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికై జూన్ 12న పర్యాటక, సాంస్కృతిక & సినిమాటోగ్రఫీ శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మంత్రి కందుల దుర్గేష్‌కు కేంద్రప్రభుత్వం ఇటీవల అత్యంత కీలక బాధ్యలను అప్పగించింది. భారతప్రభుత్వం బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలో ప్రదర్శించే కార్యక్రమానికి మంత్రి దుర్గేష్ ఆధ్వర్యం వహించాలని ప్రధాని నరేంద్రమోదీ ఆదేశించారు.

వియత్నాంలో జరిగే బుద్ధ భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమ బాధ్యతను కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజుజు, మంత్రి కందుల దుర్గేష్‌కు అప్పగిస్తూ పిఎంవో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఆదేశాలు జారీ చేసింది. వియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వం బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హో చి మిన్హ్ నగరంలో ప్రదర్శించాలని నిర్ణయించింది.

ఇందులో భాగంగా కేంద్రమంత్రి కిరణ్ రిజుజు, రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో దేశంలోని బుద్ధుడి పవిత్ర అవశేషాలను (కపిల్వాస్తు అవశేషాలు) పటిష్ట భద్రత నడుమ భారత వైమానిక దళానికి (ఐఎఫ్-ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్ క్రాఫ్ట్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్‌లో కేంద్రం పంపించింది.



బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను మే 1న న్యూఢిల్లీ నుంచి వియత్నాంలో ప్రదర్శనకు పంపారు. మే 6 వరకు వియత్నాంలో ప్రదర్శన జరగనుంది.

ఈ ప్రదర్శనతో వియత్నాం, భారతదేశ బౌద్ధ సమాజాలు, ప్రజల మధ్య దీర్ఘకాలిక, స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుబడ్డాయి. వియత్నాం వెళ్ళేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 30న మంత్రి కందుల దుర్గేష్ న్యూఢిల్లీ చేరుకుని అక్కడ నుంచి వియత్నాం బయలుదేరారు. రాష్ట్రమంత్రి కందుల దుర్గేష్‌కు లభించిన ప్రత్యేక గౌరవంపై ప్రభుత్వం నుంచి, ప్రజల నుంచి ప్రశంసల వెల్లువిరిశాయి. ముఖ్యంగా భారతదేశంలో బౌద్ధ మతస్తులు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను ఎంతగానో ప్రశంసించారు.

అప్పట్లో శాసనమండలి సభ్యుడుగా వైఎస్ ఆయనను ఎంపిక చేసారు. ఆ పదవిలో 2007-2013 వరకూ కొనసాగి శాసనమండలిలో తన గళం వినిపించారు. నిడదవోలు నియోజకవర్గంగా ఆవిర్భవించి 15 ఏళ్ళు కాగా తొలిసారి దుర్గేష్ విజయం సాధించడంతోనే మంత్రి పదవి దక్కించుకున్నారు.

**దుర్గేష్‌ది అంతా రికార్డుల మయమే...**

నిడదవోలు నియోజకవర్గంలో రికార్డుల నమోదయ్యాయి. జనసేన అభ్యర్థిగా కందుల దుర్గేష్ కేవలం రెడు నెలలు ముందు రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా రావడం.. వచ్చిన అనంతరం హడావిడిగా ప్రచారంలోకి దిగడం.. గత మూడు ఎన్నికల్లో ఎవరికి రానంత మెజార్టీతో విజయం సాధించి మంత్రివర్గంలో స్థానం పొందడం అన్నీ రికార్డులుగా చెప్పుకోవచ్చు.

**కుటుంబ నేపథ్యం:** 17 సెప్టెంబర్ 1962న జన్మించారు. జీవిత భాగస్వామి శ్రీమతి ఉషారాణి, పిల్లలు2 (కుమార్తె & కొడుకు). ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎ (ఎకనామిక్స్) పట్టా పొందారు. తాతగారు అనగా తల్లి గారి తండ్రి స్వర్గీయ పోతుల వీరభద్రరావు గారు రాజమహేంద్రవరం పురపాలకసంఘ ఛైర్మన్‌గానూ, శాసనసభ్యునిగాను పనిచేసారు. మంత్రి దుర్గేష్‌పై తన తాతగారి ప్రభావం ఎంతగానో ఉంది. అంతేకాకుండా రాజమండ్రిలో "కందుల" కుటుంబానికి కూడా ఘనమైన కుటుంబ నేపథ్యం ఉంది. ఈయన పూర్వీకులు ఈ ప్రాంతాలలో అనేక దానధర్మాలు చేసి పేరుప్రఖ్యాతులు పొందియున్నారు. అజాతశత్రువుగా, మంచివక్తగా పేరొందిన ఈయన మన సామాజికవర్గానికి చెందినవారవ్వటం మనందరికీ గర్వకారణం. ***

# పవనిజం



బండారు రామమోహనరావు
M.Sc (Maths), M.Ed.

సెప్టంబరు 2 పవన్‌కళ్యాణ్ భక్తులకు పండుగరోజు. ఆరోజుకి అంతటి ప్రాముఖ్యత ఏర్పడటం వెనకాల పవన్‌కళ్యాణ్ కఠోరశ్రమ దాగిఉంది. 'అన్న' ఇమేజ్‌తో సినీరంగంలోకి అడుగుపెట్టిన కొద్దికాలంలోనే తనదైనముద్ర వేసుకోగలిగాడు, కాని వారసత్వంగా మాత్రంకాదు. అలాగైతే నందమూరి, అక్కినేని, ఘట్టమనేని కుటుంబాల నుండి కూడా కొంతమంది సినీ రంగంలోకి ప్రవేశించి నిలదొక్కుకోలేకపోయారు. ప్రతిభ లేకుండా సినీ రంగంలో కేవలం వారసత్వంతో నెట్టుకురావటమనేది చాలా కష్టం. కాబట్టి పవన్‌కళ్యాణ్ ఎవరో వేసినబాటలో కాకుండా తాను ఏర్పాటు చేసుకున్న బాటలోనే రాణించటం జరిగిందనేది వాస్తవం. సాధారణంగా సినీరంగం సక్సెస్‌వెంట పరుగులు తీస్తుంది. చాలామంది హీరోలు సినీరంగం యందలి అగ్రదర్శకులు, అగ్రనిర్మాతలు మరియు అగ్రశ్రేణి నిర్మాణసంస్థలతో పనిచేయాలని ఉవ్విళ్ళురుతుంటారు. ఎందుకంటే వీళ్ళతో పనిచేస్తే సినిమా సగం సక్సెస్ అయినట్లే కాని పవన్‌కళ్యాణ్ ఆ మార్గాన్ని ఎంచుకోలేదు. నామమాత్రపు పేరున్న దర్శకులు, నిర్మాతలు మరియు సంస్థలతోపనిచేసి తనతోపాటు వారికి కూడా స్టార్‌హోదాను తీసుకురావడం జరిగింది. తొలిప్రేమ సినిమా పవన్‌కు సక్సెస్‌ను తొలిసారిగా రుచిచూపించింది. అప్పట్లో బద్రిసినిమా ఒక సంచలనం. ఖుషి సినిమాతో పూర్తిస్థాయి స్టార్‌డమ్ వచ్చేసింది. ఇక గబ్బర్‌సింగ్, అత్తారింటికిదారేది సినిమాలు ఇండస్ట్రీహిట్స్‌గా నిలిచాయి. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోక్రియాశీలకంగా పనిచేయడంతో సినిఇండస్ట్రీ పలు ఇండస్ట్రీ హిట్స్‌ను కోల్పోయింది. 2008 సంవత్సరం నుండి ప్రజారాజ్యం పార్టీలో ఆయన తనదైనశైలిలో పనిచేసారు. యువరాజ్యం అధ్యక్షుడుగా యువతను చైతన్యపర్చటం జరిగింది. అప్పట్లో ప్రధాన పార్టీలకు వ్యతిరేకంగా ఆయన చేసిన ఆవేశపూరితమైన ప్రసంగాలు యువతను ఉత్తేజపరిచినాయి. సరికొత్త అభిమానగణాన్ని సంపాదించుకున్నాడు. యువతకు పవన్‌కళ్యాణ్ పిచ్చి అప్పటినుండే ముదిరిపాకనపడింది. 2009 ఎన్నికల ఫలితాలు అనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా రాజకీయంగా ఆయన కెరీయర్‌లో స్తబ్దత ఏర్పడింది. ఒకవిధంగా పవన్‌కళ్యాణ్ పిచ్చోళ్ళు ఆవేశంపై నీళ్ళుజల్లినట్లయింది. అయితే వీళ్ళ ఆశలు అడియాశలు కాకుండా 2014 ఎన్నికలకు ముందు సొంతంగా జనసేనపార్టీని స్థాపించి మరలా ప్రజల్లోకి రావడం జరిగింది. 2014 ఎన్నికల్లో వై.యస్. రాజశేఖర్ రెడ్డి సానుభూతి ప్రజల్లో చాలాఉండేది. ఖచ్చితంగా వైయస్సార్‌సిపి పార్టీ గెలిచి జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయ్యేవాడే. అయితే పవన్‌కళ్యాణ్ టిడిపితో భేషరతుగా జతకట్టడంతో వైయస్సార్‌సిపి స్వల్పతేడాతో అధికారాన్ని చేజిక్కించుకోలేక పోయింది. మొత్తంమీద పవన్‌కళ్యాణ్ అండతో టిడిపి గండం గట్టెక్కింది. ఆ తర్వాత టిడిపి పవన్‌కళ్యాణ్‌ను విస్మరించడంతో 2019 ఎన్నికల్లో జనసేనపార్టీ నేరుగా ప్రత్యక్ష ఎన్నికల్లోకి దిగింది. అప్పటికే జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రమంతటా పాదయాత్ర చేసి ప్రజలసానుభూతిని చూరగొనియున్నాడు. టిడిపి పవన్‌ను ప్రక్కనపెట్టడంతో ఈ ఎన్నికల్లో ఘోరపరాజయాన్ని మూటకట్టుకుంది. జనసేనపార్టీ జీరో బడ్జెట్ పాలిటిక్స్‌ను నమ్ముకోవడంతో ఓటమిని ఎదుర్కొంది. మరోనాయకుడైతే జావగారిపోయేవాడే. కాని ఇక్కడ ఉన్నది పవన్‌కళ్యాణ్.. ఉక్కుమనిషి. మరలా గేమ్ పునఃప్రారంభం. 2024 ఎన్నికల వరకు తనదైన శైలిలో పవన్ అడుగులు వేయడం జరిగింది. ఎన్నో ఆటుపోట్లు, నిట్టూర్పులు, విమర్శలు.. చేతగానివాడిగా చిత్రీకరించడానికి ప్రయత్నాలు. ఇవేమి పట్టించుకోలేదు.. లక్ష్యం ఒక్కటే, అప్పటి ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందే. ఆ లక్ష్యసాధనకు తనదైన మార్గాలు ఎంచుకున్నాడు. ఆ మార్గాలు చాలామందికి రుచించలేదు. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో "కూటమి"ని ఏర్పరచి, సత్ఫలితాలు సాధించి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసాడు. నిజంగా ఒక సినిమాయే చూపించాడు.. పాన్ ఇండియా సినిమా. ఇపుడు డిప్యూటీ సిఎంగా, మంత్రివర్యులుగా ఎవరూ ఊహించని రీతిలో రాణిస్తున్నాడు.. దటీజ్ పవనిజం.

# సేనానికి జన్మదిన శుభాకాంక్షలతో...



-చందక రామదాసు,
మస్కట్, ఒమన్
సెల్: +96899448389

**మన సేనాని పవన్‌కళ్యాణ్‌గారు** సాధించలేనిది లేదు. కఠోరమైన దీక్షతో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, పడినచోటే లేచినిలబడి, "ఔరా! అనిపించేలా ఈ తరానికి ఆదర్శంగా నిలిచారు. నాయకులు వస్తారు, పోతారు, కాని **మా నాయకుడు పవన్ మా పార్టీ జనసేన** అని గర్వంగా చెప్పుకునే అవకాశం ఆయనే ఇచ్చారు.

పదవి వచ్చిన తర్వాత కూడా తన సొంత డబ్బులు పెట్టి పంచాయితీల అభివృద్ధి కోసం కృషి చేయడం ఆయనలోని **సామాజిక బాధ్యతా భావానికి నిదర్శనం.** టంగుటూరు ప్రకాశం పంతులుగారు, దామోదరం సంజీవయ్యగారు లాంటి మహానుభావుల సరసన తెలుగు నేల మరొక గొప్ప నాయకుడిని చూసే అదృష్టం కలిగింది. ఈ తరానికి దొరికన ఆ మహామణి – **ఈ పవన్‌కిరణమే.**



పురాణాల్లో చదివిన కర్ణుడు "ఇవ్వడమే తెలుసు" అన్నట్లే మన సేనాని తనకు లభించిన ప్రతి అవకాశాన్ని ప్రజాసేవలో ఖర్చు చేస్తారు. కోయ గిరిజనుల గుండెల్లో గూడు కట్టుకున్న నాయకుడిగా నిలిచిన ఆయన నిజాయితీ, సేవా తపన చెప్పనసవరం లేదు. ఇటీవల పిఠాపురంలో జరిగిన సామూహిక వరలక్ష్మి వ్రతం సమయంలో విలువైన పూజా సామగ్రి, చీరలు అందించి మహిళలతో మమేకమై "మా అన్న పవన్" అని పిలిపించుకున్నారు. పురుషార్థం ఉన్నచోట ఆయన వెనకడుగు వేయరు.

ప్రజాసేవలోనూ, రాష్ట్ర అభివృద్ధిలోనూ, ఢిల్లీ పర్యటనలలోనూ బిజెపి పెద్దలతో సమన్వయం చేసుకుని రాష్ట్రానికి నిధులు రప్పించడంలో ఆయన కృషి ప్రశంసనీయమైనది.

**అయితే.. సేనాని ఎదుర్కొంటున్న కొన్ని సవాళ్ళు**

ఎంతటి గొప్ప గుణగణాలు ఉన్నా, ఎప్పుడో కొన్నిసార్లు తెలియని పొరపాట్లు కనిపిస్తాయి. ముఖ్యంగా...

1) సుశిక్షితులైన జనసైనికులను గుర్తించి, వారిని కోటరీగా చేయడంలో తడబాటు 2) అంతరంగికుల మాటలపై ఎక్కువగా ఆధారపడటం రాజకీయాల్లో ప్రతిసారి ప్రయోజనకరం కాదు. 3) సినిమా బిజి వదిలి, సినీయర్ నాయకుడు చంద్రబాబుగారు పార్టీ శ్రేణులను ఎలా కలుస్తున్నారో గమనించి ఆ మార్గంలో నడవడం అవసరం. 4) నమ్మిన నిజాయితీ గల సైనికులను చుట్టూ ఉంచుకుని పార్టీ అభివృద్ధికి ఉపయోగించుకోవాలి.

**ప్రస్తుత పరిస్థితి...**

✦ **జన్మదినానికి మూడు రోజుల ముందు సేనాని తీసుకున్న కొన్ని నిర్ణయాలు జనసైనికులకు కొత్త బలం ఇచ్చాయి.**

✦ **కూటమి వచ్చినప్పటికి, శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకూ జనసైనికులలో కొంతనిరాశ ఉన్నది నిజం.**

✦ **కూటమి అన్నాక తగిన గుర్తింపురావాలి అన్న ఆశ కలగడం సహజం. కానీ మూడు పార్టీల మధ్య సమన్వయానికి చైన్ లేకపోవడం వల్ల అపార్థాలు పుడుతున్నాయి.**

సేనాని తన అంతరంగిక సమావేశాల్లో **స్థానిక సంస్థల్లో మరియు నామినేటెడ్ పదవుల్లో 30% జనసేనకు వస్తాయి** అని చెప్పినప్పటికీ, ఆచరణలో పూర్తిగా కనిపించకపోవడం జనసైనికుల్లో ఆవేదన రేకెత్తిస్తోంది.

**ముఖ్యంగా...**

✦ చాలా జిల్లాల్లో ఇప్పటికీ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు లేకపోవడం.

✦ కొత్త నాయకులను తీసుకురావడంలో ఆలస్యం

✦ గెలిచిన ఎమ్మెల్యేల నిరసనల వలన పార్టీ విస్తరణకు ఆటంకం కలగడం, ఇవన్నీ పార్టీ భవిష్యత్తుకు సమస్యలుగా మారే అవకాశం ఉంది.

**ముందుకు దారి :**

✦ గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ పటిష్ట పెరగాలంటే క్రమశిక్షణ, నిజాయితీ ఉన్న సైనికులను ముందుకు తీసుకురావాలి.

✦ పార్టీని వికేంద్రీకరించి క్రిందిస్థాయికి బలపరచాలి.

✦ ఆర్.ఎస్.ఎస్. తరహా కార్యకర్తల నిబద్ధతతో పార్టీ నడిస్తేనే భరోసా కలుగుతుంది.

✦ ఎన్నాళ్లుగానో సేవలు చేస్తున్న సైనికులకు ప్రభుత్వంలో మరిన్ని పదవులు రావడం అవసరం

✦ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవడం సమయస్ఫూర్తి.

**ముగింపుగా...**

సేనాని పవన్‌కళ్యాణ్ గారికి మరొకసారి హృదయపూర్వక **జన్మదిన శుభాకాంక్షలు.** ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి సేవ చేస్తున్న పవన్‌కళ్యాణ్‌గారిని చూసి, తెలుగు ప్రజలు గర్వపడుతున్నారు.

**"సేనాని వెంటే సేన"** ❋❋❋


SEP
2
పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు,
పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
సామినేని ఉదయభాను
మాజీ శాసనసభ్యులు, జగ్గయ్యపేట నియోజకవర్గం,
ఎన్.టి.ఆర్. జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్


నవ్యాంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతూ.. రాష్ట్ర ప్రగతికొరకు అహర్నిశలు శ్రమిస్తున్న
పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,
అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
శ్రీ కొణిదెల పవన్‌కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
సెప్టెంబరు 2
శ్రీమతి అనుగోలు రంగశ్రీరత్నం
తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబరు,
హైదరాబాద్, తెలంగాణ
సెల్ : 9848022612


పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు,
పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి
SEP 2
జన్మదిన శుభాకాంక్షలు
కిలారు వెంకట రోశయ్య
జనసేన పార్టీ నాయకులు,
మాజీ శాసనసభ్యులు, పొన్నూరు శాసనసభ నియోజకవర్గం
గుంటూరు, ఆంధ్రప్రదేశ్, సెల్ : 98667 74445



SEP 2



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు,
రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,
పర్యావరణం, అటవీ మరియు సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు

# గౌ॥ శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి
# జన్మదిన శుభాకాంక్షలు

## ఎవన సాంబశివప్రతాప్

సీనియర్ అడ్వకేట్ – జనసేన పార్టీ లీగల్ సెల్ చైర్మన్

# పవన్ తుఫాన్ మరో ప్రస్థానం సృష్టిస్తుందా...?

-అడపా దుర్గ,
సీనియర్ జర్నలిస్ట్, హైదరాబాద్
9000725566

(సెప్టెంబరు 2 పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా)

★ **సీఎం పీఠం సాధ్యమేనా..**
★ **పవన్‌వ్యూహాలు పదునెంత..?**
★ **మరోమెట్టుకు తప్పదు మరోపోరాటం.**

పవన్‌కళ్యాణ్ సినిమాల్లో "తుఫాన్"
పవన్‌కళ్యాణ్ రాజకీయాలలో "తుఫాన్"
పవన్‌కళ్యాణ్ సేవారంగంలో "తుఫాన్"
పవన్‌కళ్యాన్ వ్యక్తిగతజీవితంలోను "తుఫాన్"

ఒక సామాన్య మనిషి తన జీవితఘట్టంలో ఇన్ని తుఫాన్‌లుగా చెలరేగిన తర్వాత అంతిమలక్ష్యానికి ఏ తుఫాను మాదిరిగా చెలరేగుతున్నారన్నదే కాలం చెప్పబోయే జవాబు కోసం దేశవ్యాప్తంగా ఎదురుచూస్తున్న సందర్భం భవిష్యత్తులో రానుంది. అన్ని రంగాల్లోనూ కఠోరశ్రమ, ఒడిదుడుకులు తట్టుకొని పడిలేస్తున్న ఈ తుఫాన్ కెరటం అక్షరాల 54 సంవత్సరాల్లోకి అడుగు పెట్టిన తరుణమిది. అటువైపు అన్న మెగాస్టార్ ఏడుపదుల ఎవరెస్ట్ శిఖరమై నిలుస్తుంటే.. ఐదుపదులున్నర వయసుకు ఒక యేడాది గడప బయట వేచిచూస్తున్న పొలిటికల్ సునామీది నడివయస్సు దాటుతున్న టైం ఇది. తన కుటుంబానికి ఆక్సిజన్ అయిన కళా సినీరంగంలో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న పవన్ గత 17 సంవత్సరాల కాలం నుండి తెలుగు రాజకీయాల్లో పడిలేస్తూ ఉపముఖ్యమంత్రి వరకు తన ప్రస్థానాన్ని తీసుకెళ్ళిన పరిణామక్రమంలో కొన్ని విమర్శలు ఉన్నా సొంత పార్టీని తెలుగునాట బలమైన రాజకీయపక్షంగా నిలపడంలోనూ, ఇటు ఏపి, అటు కేంద్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలకభూమికే కాదు వెన్నుముక కూడా. జనసేనను తీర్చిదిద్దడం అంత ఆషామాషీ కాదు. ఐదు పదుల వయసు నుండి ఆరుపదుల మధ్యవయస్సునే వారధి మధ్యలో ఉన్న పవన్ మరో సుదూర లక్ష్యాన్ని.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే క్షణాల కోసం యావద్దేశం ఎదురుచూస్తున్న తరుణం కూడా ఇదే.. ఎందుకంటే గత 17 సంవత్సరాల క్రితం ప్రజారాజ్యం పార్టీ స్థాపన నుండి గత ఎన్నికల ముందు వరకు ఓ మాదిరి అంచనా.. ఆ తర్వాత నుండి ఫుల్ స్వింగ్‌లో ఉన్న పవన్‌పై ప్రతి ఒక్కరి అంచనా తారాస్థాయికి చేరింది. కోట్లమంది మెదడులో నిక్షిప్తమైన అతిపెద్ద అంచనాని పవన్ అనే తుఫాన్ ఏ విధంగా సిఎం పీఠానికి తీరం చేరుతుందనే ఉత్కంఠ నెలకొనడం సహజమే కదా! నేను చాలా సందర్భాల్లో పవన్‌కళ్యాణ్‌తో ఆయా అంశాల మీద మాట్లాడినపుడు ఆయన తరచు చెప్పేమాట.. ఆయన మాటల్లో చెప్పాలంటే.. "కాలమే అన్నిటికి సమాధానం చెబుతుంది"

**జననం నుండి పవనం వరకు...**

కొణిదెల కళ్యాణ్ కుమార్ 1971 సెప్టెంబరు2న బాపట్లలో కొణిదెల వెంకటరావు, అంజనాదేవి దంపతులకు జన్మించారు. తండ్రి ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగంలో భాగంగా బదిలీలు కావడంతో నెల్లూరు సెయింట్ జోసెఫ్ హైస్కూల్, తర్వాత మద్రాసులో విద్యాభ్యాసం చేసారు. సాహసాలకు, తెగువకు ముదుండే కళ్యాణ్ 1997 బహిరంగ మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన ద్వారా ఇషిన్-ర్యూ కరాటే అసోసియేషన్ అతనికి "పవన్" బిరుదు ప్రదానం చేయడంతో పవన్ కళ్యాణ్‌గా ఈరోజు మనముందు ఆయన నిలబడ్డారు. కరాటేలో బ్లాక్ బెల్ట్ కలిగిన పవన్.. చిరంజీవి గారి ఆరాధ్యదైవమైన ఆంజనేయ స్వామి పేరే పవన్ రూపంలో బిరుదుగా రావడం యాదృశ్చికం. విద్యార్ధి దశ నుండి సామాజిక, రాజకీయ, సేవా రంగాలపట్ల ఒక నిశ్చలమైన అభిప్రాయంతో తన పయనాన్ని మొదులుపెట్టిన పవన్ అన్న-వదినల ఆశయాలతో పాటు సినీరంగం వైపు అడుగులు వేసి తన సత్తా చాటి ఒక నిశ్చితమైన టార్గెట్‌ను పూర్తిచేస్తూ.. మరోవైపు రాజకీయాల్లో అడుగుపెట్టారు.



**పవర్ స్టార్ నుండి పొలిటికల్ వైపు...**

1996లో గీతాఆర్ట్స్ ద్వారా తెలుగు తెరకు అక్కడ అమ్మాయి-ఇక్కడ అబ్బాయి చిత్రంతో ఆరంగ్రేటం చేసి సుమారు మూడు దశాబ్దాల నుండి సినీరంగంలో తన నటన ద్వారా ప్రేక్షకులను అలరిస్తున్నారు. అప్పట్లో ఆ సినిమా పోస్టర్లు కూడా ఓ సెన్సేషన్ క్రియేట్ చేసాయి. ప్రారంభంలో కళ్యాణ్ ఉన్న పోస్టర్లు ఈ వ్యక్తి ఎవరూ..? అంటూ ఆసక్తిని పెంచాయి. తొలి సినిమాలోనే మార్షల్ ఆర్ట్ ప్రతిభ కనబరిచి అలరించారు. ఆ తర్వాత గోకులంలో సీత, సుస్వాగతం లాంటి సినిమాలతో ఫ్యామిలీ ప్రేక్షకులకు దగ్గరై 1998లో విడుదలైన తొలిప్రేమతో సినీ సునామీ సృష్టించారు. చెన్నైలో తెలుగు సినిమా మ్యాగజైన్ పై పవన్ ఫోటో చూసిన ఆ చిత్ర దర్శకుడు కరుణాకరన్ అతనే తన సినిమాకు సరైన హీరో అని నిర్ణయించుకొని మెగా హిట్‌కొట్టాడు. 1998 నుండి 2001 వరకు తమ్ముడు, బద్రి, ఖుషిలాంటి సినిమాలతో తెలుగు రంగంలో కలెక్షన్ల తుఫాన్ సృష్టించిన

పవన్‌కళ్యాణ్ వరసగా అవార్డులను గెలుచుకున్నారు. గోకులంలో సీత ఆరు రాష్ట్ర నంది అవార్డులతో పాటు తెలుగులో ఉత్తమ చలనచిత్రంగా జాతీయ చలనచిత్ర అవార్డును గెలుచుకుంది. 30వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఈ సినిమా ప్రదర్శించారు. 2001లో ఖుషి సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి అధ్యధిక వసూళ్లు చేసిన తెలుగు సినిమాగా రికార్డ్ సృష్టించింది. పవన్ ఆరు విజయాల పరంపరలో ఖుషి విజయం ఓ సంచలనం. తెలుగు రాష్ట్రంలో ఈ ఒక్క సినిమా ప్రభావంతో యువత ఊర్రూతలుగారు. తమ స్టైల్‌ను మార్చుకుంటూ ఖుషి మత్తులో కొన్ని సంవత్సరాలు ఊగిపోయారు. 2001లో పెప్సి పానీయానికి మొదట దక్షిణ భారత బ్రాండ్ అంబాసిడర్‌గా యాడ్స్‌లో మెరిసారు.

2002 నుండి 2007 మధ్య కెరీర్లో జానీ సినిమాతో దర్శకత్వం నుండి పలు సినిమాలతో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. జానీ సినిమా పెద్ద దెబ్బ కొట్టినా, యాక్షన్, కొరియోగ్రఫీ, స్టైల్ అలంరించాయి. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో ఈ సినిమా ప్రదర్శించారు. ఆ తర్వాత గుడుంబా శంకర్, బాలు, బంగారం, అన్నవరం, కొమరం పులి లాంటి సినిమాలు పవన్‌కు పెద్దకిక్ ఇవ్వలేదు. 2008లో జల్సా సినిమాతో ఓ ధూమ్ లేపిన కళ్యాణ్ ఒకవైపు కొమరంపులి ప్రాజెక్ట్‌లో ఉంటూనే తన అన్న స్థాపించిన ప్రజారాజ్యంవైపు అడుగులేసారు. తీన్‌మార్, పంజాలాంటి సినిమాలు స్టైల్‌ను క్రియేట్ చేసినా ఆశించిన ఫలితాలను అందజేయలేదు. 2012-13లో గబ్బర్‌సింగ్ నుండి అత్తారింటికిదారేది వరకు దుమ్ముదులిపేసిన పవన్ మధ్యలో కెమెరామెన్ గంగతో రాంబాబు, సర్దార్ గబ్బర్‌సింగ్, కాటమరాయుడు, అజ్ఞాతవాసి, గోపాల గోపాల, వకీల్‌సాబ్, భీమ్లానాయక్, బ్రో లాంటి సినిమాల్లో మెరుపు మెరిపించారు. ఒకవైపు రాజకీయాలలో ఉంటూనే సినీ రంగంలో రాణిస్తూ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఉస్తాద్ భగత్‌సింగ్, ఓజిలాంటి సినిమాలు ఇంకా సెట్స్ మీద ఉన్నాయి. సత్యాగ్రహీ, ఏసుక్రీస్తుపైన ఓ సినిమా అనుకున్న తర్వాత ఆ ప్రాజెక్టులు ఆగిపోయాయి. రాజకీయాల్లోకి వచ్చినా సినిమాలు చేయకపోతే తనకు ఆదాయం లేదని వాటి ద్వారా మాత్రమే తమకు సంపాదన అని స్వయంగా పవన్ ప్రకటించి సినిమాలు చేస్తున్నారు.

**ప్రజారాజ్యం టూ జనసేన**

రాజకీయం పట్ల ఆసక్తి ఉన్న తన సోదరుడు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. యువతలో పవన్‌కున్న ఫాలోయింగ్ కారణంగా యువరాజ్యం రాష్ట్ర అధ్యక్షుడిగా పవన్‌ను నియమించిన చిరంజీవి కీలకబాధ్యతలు అప్పగించారు. అప్పటిలో పవన్ ప్రసంగాలకు, మీటింగ్‌లకు ఇటు తెలంగాణ, అటు ఆంధ్రాలో విశేష స్పందన లభించింది. ఆ టైంలో కరీంనగర్ సమీపంలో మీటింగ్‌లో పవన్ ప్రచారవాహనంపైకి ఎక్కి మాట్లాడుతుండగా విద్యుత్ తీగ తలకు తగిలే టైంలో తృటిలో పెనుప్రమాదం నుండి తప్పించుకోవడం ఆ సమయంలో నేను స్వయంగా ఆయన సమక్షంలో ఉండటం జరిగింది. కొద్దిసేపట్లో తిరిగి మీటింగ్‌ను కొనసాగించడం పవన్ పట్టుదలకు నిదర్శనంగా కనిపించింది. పిఆర్పిని కాంగ్రెస్‌లో విలీనం చేయడంతో ఏకీభవించని పవన్ వేచి చూచి కెరక్ట్‌గా 2014లో జనసేనపార్టీ స్థాపించారు. దీనివెనుక, ముందు జరిగిన పొలిటికల్ కసరత్తులో నేను చాలా అంశాలకు ప్రత్యక్ష సాక్షిని. అనేకపార్టీ పరమైన అంశాలపై వారితో మమేకమైన సందర్భాలున్నాయి. చాలా విషయాలు ఆయన ఆచరణలో పెట్టడం కూడా జరిగింది. అయితే జనసేన తొలి అడుగులు సరిగ్గా పడుతున్న సమయంలో కొన్ని నిర్ణయాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. 2014లో బిజెపికి మద్దతు పలికి పోటీ చేయకుండా ఇటు ఏపిలో టిడిపి కూటమి రావడానికి దోహదపడిన పవన్.. తాను దోస్తీ కట్టిన పార్టీలు గేమ్‌ప్లాన్‌లో సరైన నిర్ణయం తీసుకోలేక విఫలమై 2019 ఎన్నికల్లో ఒంటరిగా 140 నియోజకవర్గాల్లో పోటీచేసి ఒక్క రాజోలుస్థానం తప్ప అన్ని చోట్ల ఓడిపోవడం నిరాశను కేడర్‌లో మిగిల్చింది. బిఎస్పి, సిపిఐ, సిపిఎం లాంటి పార్టీలు కలిసి పోటీ చేయడం భిన్న వైరుధ్యాలను చూపడంతో జనంలో అంతగా జనసేన నాటుకోలేకపోయింది. ఐతే ఇక్కడ ప్రధానంగా పవన్ ఆలోచన విధానం ఆ టైంలో ఫెయిల్ కావడానికి అటు టిడిపి, ఇటు బలమైన వైసిపి మధ్య పవన్‌కు ఆ టైంలో ఉన్న వనరులు, లీడర్‌షిప్ కొరత, గతంలో భాగస్వామ్యం పార్టీ చేసిన తప్పిదాలను మోయాల్సిరావడం, ఆర్థిక వనరులు, మీడియా సపోర్ట్‌లేకపోవడం రకరకాల కారణాలు 2019 ఎన్నికల్లో పవన్‌పార్టీకి శాపంగా మారాయి. ఆ ఎన్నికల ఎదురుదెబ్బలను అనుకూలంగా మల్చుకోవడంలోనూ, అనుభవాల పాఠాలను సక్రమంగా మల్చుకోవడంలో సఫలమైన పవన్ ఒక్కొక్క పొలిటికల్ స్టెప్‌ను జనసేనవైపు మరల్చుకోవడంలో సఫలమై 2024 ఎన్నికల్లో పోటీచేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో 2 ఎంపి స్థానాల్లో సక్సెస్ అయి హండ్రెడ్ పర్సంట్ స్ట్రైక్‌రేట్ సాధించి దేశంలోనే సంచలనం సృష్టించి ప్రధానిమోదిచేత పవన్ తుఫాన్ అనిపించుకున్నారు. ఏపిలో కూటమి ఏర్పడడానికి పవన్ వేసిన బాట ఏపిలోనూ, కేంద్రంలోనూ పీఠానికి చేరువచేసిందంటే పొలిటికల్ వ్యూహాలు సరైనటైంలో అందిపుచ్చుకుంటే ఎటువంటి ఫలితాలు ఇస్తాయో ఈ ఎన్నికలు రుజువు చేసాయి. ఉపముఖ్యమంత్రిగా మెరుగైన పనితీరుతో పాటు అవినీతిరహితంగా పాలన చేయడంతోపాటు సమర్ధవంతంగా తన శాఖలకు వన్నెతీసుకురావడంలో కళ్యాణ్ సఫలమవుతున్నారు.

**మరో మెట్టుకు మహాప్రస్థానం**

రాజకీయంగా పవన్‌తాను అనుకున్న లక్ష్యానికి మరోమెట్టు దూరంలో ఉన్నట్లు కనబడుతున్న ఆ మెట్టు.. అంత ఆషామాషి కాదనేది అందరికీ తెలిసిన విషయమే. భవిష్యత్తులో పవన్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కగలుగుతారా లేదా అనేది ప్రస్తుతం తెలుగు నాటే కాదు.. దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సందర్భం. ఏపి రాజకీయాల్లో బలమైన నేతలుగా ఎదిగిన చంద్రబాబు, జగన్, పవన్ పొలిటికల్ గేమ్ నేపథ్యాన్ని, ఈ మూడు సెంటర్లను రిమోట్‌తో గేమ్ ఆడించగల బిజెపి వ్యూహాన్ని దేశంలో పలువురు రాజకీయ విశ్లేషకులు ఎన్నడూ లేనివిధంగా వాచ్ చేస్తున్నారు. కూటమిలో లోకేష్ తన తండ్రి తర్వాత పీఠంపై కన్నేసి ఉంచకుండా ఉండరు. వచ్చే ఎన్నికల

ముందుగానీ తర్వాత గానీ జరిగే పరిణామాలు ఆసక్తికరంగానే ఉంటాయి. తమ కూటమిపది సంవత్సరాలు పాటు కలిసే ఉంటుందని పవన్ ప్రకటిస్తున్నా.. రాజకీయాల్లో ఏ క్షణాన ఏం జరుగుతుందో ఏమి చెప్పలేము. గత పాఠాలే దీనికి నిదర్శనం. ఎవరు ఎన్ని చెప్పినా.. ముఖ్యమంత్రి కావాలనే అభిలాష పవన్‌కు ఖచ్చితంగా ఉంటుంది. ప్రజలు ఆశీర్వదిస్తే కావాలనే కోరిక ఉండటం సహజం. పవన్‌కంటే బలంగా తమ నాయకుడు సిఎం కావాలని కేడర్ బలంగా కోరుకుం టుంది. అయితే జనసేన ఇపుడు ఉన్న పరిస్థితుల్లో పవన్‌కు వచ్చే ఎన్నికల నాటికి ఎటువంటి వ్యూహరచన చేయాలనేది ఆయనమైండ్‌లో ఉండవచ్చు. ఇదే సమయంలో కేంద్ర బిజెపి పవ్‌ను ట్యూన్ చేయడంలో కొన్ని ఆలోచనలు ఇప్పటికే రెడీ చేస్తున్నట్లు తెలుస్తుంది. రాజకీయాల్లో ఎంత స్నేహితులైన కూటమిలో కలిసి ఉన్న భాగస్వామ్య పక్షాల మధ్య అంతర్గత ఆధిపత్యపోరు, అధికార పాకులాట ఖచ్చితంగా ఏదో ఒక దశలో బయటపడుతుంది. కీలక నాయకుల మధ్య అభద్రత కూడా పెంచుతుంది. ఈ అంచనాలు సరిచేసుకుంటూ పవన్ గోల్ రీచ్ కావడానికి ఇప్పటివరకు వేసిన అడుగులు లెక్క ఒకవైపు, భవిష్యత్‌లో వేసే అడుగులు లెక్క మరోవైపు, ఓటర్లు నచ్చిన పార్టీని నెత్తిన ఎక్కించుకోవాలన్నా.. నచ్చిన నాయకుడిని పీఠంపై కూర్చొబెట్టాలన్నా ఫింగర్స్ మీద ఆడుకుంటారు. అదే పార్టీ మీద, నాయకుడి మీద అంచనా తప్పిందో పాతాళానికి తొక్కిస్తారు. 1983లో ఎన్టీఆర్‌ను జైకొట్టిన జనం 1983-1989 మధ్య రెండుసార్లు ఎన్నికలు జరిగిన సమయంలో సునామీలా టిడిపికి ఓట్ల వర్షం కురిపించిన ఓటర్లు 5 సంవత్సరాల తిరగకుండా ఎన్టీఆర్‌ను నేలమీదకుదించారు. అప్పటి వరకు ఇందిరాకు జై అన్న జనం.. ఎమర్జెన్సీ ప్రభావంతో ఐరన్ లేడి ఇందిరాను చావు దెబ్బకొట్టి జనతా పార్టీకి జై కొట్టారు. తిరిగి అనతికాంలోనే జనతా పార్టీని శంకరగిరి మాన్యాలు పట్టించారు. అందుకే ఓటర్లనాడి పట్టుకోవడంలో రాజకీయ పార్టీలు అత్యంత జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా వ్యవహరించకపోతే భారీ మూల్యం చెల్లుంచుకుంటాయి. ఇప్పటికే పవన్‌కు వచ్చిన రాజకీయ పరిణతి, పాలనాపరమైన అనుభవాలు, వ్యూహాలు చాలా వరకు ఒంటబట్టేఉంటాయి. రాజకీయాల్లో బయట శత్రువులను ఎదుర్కోవడం గొప్ప విషయం కాదు.. అంతర్గతంగా ఎదురయ్యే శత్రువులను దోస్తీపేరుతో నడిచే యంత్రాంగాన్ని కూడా ఎదుర్కొవాలి. జనసేన మరింతగా బలోపేతం చేయడం, సీనియర్ నేతలకు అందుబాటులో ఉంటూ వ్యూహరచన చేసుకోవడం, అన్ని స్థానాల్లో పోటీ చేయగలిగే కెపాసిటిని పెంచుకోవడం, వనరులను సమకూర్చుకోవడంతో పాటు ఇంకా బలమైన లీడర్‌షిప్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం జనసేనకు ఉంది. ఆ దిశగా పవన్ అడుగులు పడటం తక్షణ కర్తవ్యం. అందులో భాగంగానే ఇటీవల వైజాగ్‌లో మూడురోజుల పాటు సమావేశాలు నిర్వహించారు. తెలుగు నాట రాజకీయాల్లో ఓ సునామిలా ఎగసిన పవన్‌కళ్యాణ్ తన లక్ష్యసాధనలో ఇంకా ఏ మేరకు రాణిస్తారనేది ఆసక్తిదాయకం. పవన్‌తో పలుమార్లు కొన్ని విషయాలపై చర్చించిన నాకు ఆయన మైండ్‌లో ఉండే కొన్ని అంచనాలను అంచనా వేయడం అంత అషామాషీ కాదు. మనిషిపైకి సున్నితంగా, భావోద్వేగంగా కనిపించే పవన్ తన లోపల తానే రచించుకొనే లావా అగ్నిపర్వతం లాంటి వ్యూహాలు అంతతేలిగ్గా అంచనా వేయలేం. ప్రస్తుతం సమకాలీన రాజకీయ పరిణామాల్లో పవన్ కూడా తొలినుండి మార్పులు చేర్పులకు లోను అవుతూ వస్తున్నారు, అది అవసరం కూడా. మారుతున్న పరిణామాలు అంచనా వేసుకుంటూ పార్టీని నడపకపోతే సుదీర్ఘ కాలం రాజకీయ యవనికలో జనసేన మనగలేదు. ఈ విషయాలు బేరీజు చేసుకొని పవన్ అడుగులు పడుతున్నాయి. ఒడిదుడుకుల జీవితాన్ని ఓ ఒడ్డుకు చేర్చుకుని సక్సెస్ అయిన పవన్ మిగిలిన లక్ష్యాన్ని చేధించాలని, మెరుగైన పాలన ద్వారా ప్రజలకు మరింతగా చేరువకావాలని ఆశిద్దాం... ✻ ✻✻

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదినవేడుకలు

మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు ఆగస్టు 21 రాత్రి హైదరాబాద్ శిల్పాకళావేదికలో అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అభిమానుల హర్షధ్వానాలతో వేదిక నిండిపోగా, విశ్వంభర మూవీ గ్లిమ్స్ విడుదలతో ఆనందం మరింత రెట్టింపైంది.



ఈ వేడుకలకు చిరంజీవి సోదరి, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ఇంఛార్జి డా॥ మాధవి, చిరంజీవి పెద్దకుమార్తె సుస్మిత కొణిదెల, నిర్మాత సాహు గారపాటి, దర్శకుడు అనిల్ రావిపూడి, జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు, జబర్దస్త్ ఆర్టిస్టులు, గాయని గీతామాధురి తదితరులు హాజరయ్యారు. వేలాదిమంది మెగాభిమానులు హాజరై ప్రాంగణాన్ని పండుగ వాతావరణంగా మార్చేశారు. రక్తదానం, సేవా కార్యక్రమాల్లో భాగమైన అభిమానులకు అతిధుల చేత మెమెంటోలు అందించడంతో ఆ వేదిక మరింత అర్థవంతమైంది. అనంతరం అందరూ కలిసి మెగా కేక్ కట్‌చేసి చిరంజీవి పుట్టినరోజును కుటుంబసభ్యుల్లా జరుపుకున్నారు. అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షుడు రవణం స్వామినాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఎన్నోఏళ్ళగా విరామం లేకుండా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయన్నది చిరంజీవి యువత అంకితభావానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. చిరంజీవి తన కుటుంబ సభ్యులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న విషయం అందరికీ విదితమే. - మాప్రతినిధి, హైదరాబాద్





గోవాలో డా॥ చిరంజీవిగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రమోద్‌సావంత్

# మన సైనికాధికారులు

చట్టాలు, న్యాయస్థానాలు లేని అనాదికాలంగా ప్రజలే ఎవరికివారే రక్షణ చేసుకునే కాలం నుంచి రక్షణే వృత్తిగా పంటకి, ప్రజలకి, ఊరికి, కోటకి, రాజుకి, రాజ్యానికి కాపు కాసిన జాతి కాలంతో ఎంతో ప్రభావాన్ని చూసింది. బ్రిటిష్ ఏలుబడిలో సైనికులుగా క్షాత్రానికి, నమ్మకానికి చరిత్రలో నిలువటద్దముగా నిలిచిన సైనిక వీరులని వెలికి తీసేదే.. మా ఈ చిన్న ప్రయత్నము.

మన సామాజికవర్గంలో ఎన్నో తరాలుగా సైనిక, యుద్ధ నామాలు ఉదాహరణికి కత్తుల, బల్లెం, దుర్గం, యుద్ధం, కటారు, బాకుల, శూలం, దళం, దాళ్వాయి, వీరం, వీరిశెట్టి, కటకం, కోట, ఏనుగుల, గుర్రాల, తుపాకుల, పులి, సింగం, దండే, దాడి, రౌతు, కరౌతు, సోమరౌతు, అప్పలరౌతు, రెడ్రౌతు ఇతాద్యది ఇళ్లపేరులుగా ఉండటం పరిపాటి.

ఈస్ట్ ఇండియా కంపెనీ 1732 సంవత్సరంలో ప్రారంభించిన 'మద్రాస్ ఆర్మీ'లో కాపు సైనిక అధికారుల గురించి The Ruling Chiefs Nobels & Zamindars of India' పుస్తకంలో ఈ విధంగా రాయబడింది.

ఈ తెలగ రెజిమెంట్ సైనిక విభాగంలో నమ్మకంగా మరియు విధేయతతో సేవలందించి, దేశంలో బ్రిటీష్ సార్వభౌమత్వాన్ని స్థాపించడానికి దోహదపడిన కాపు సామాజికవర్గానికి చెందినదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

తెలగా రెజిమెంట్ బెంగాల్ యుద్ధంలో కూడా పాల్గొన్న దాఖలాలు వున్నాయి. ఈస్ట్ ఇండియా మరియు బ్రిటిష్ ప్రభుత్వం ఆధీనంలో మద్రాస్ ఆర్మీలో రకరకాల హోదాల్లో వుండి వేరు వేరు యుద్ధాల్లో క్షాత్రంతో నడిపించిన మన జాతిరత్నాలు.

1) మద్రాస్ రెజిమెంట్‌కు చెందిన సుబేదార్-మేజర్ అయిన శ్రీ ముత్తంగి అయ్యన్న నాయుడు, 1823-24లో బర్మాలో జరిగిన ప్రోమ్ యుద్ధంలో విరోచితంగా పోరాడి, యుద్ధంలో చూపిన ధైర్యానికి గాను బ్రిటీష్ వారు ఆయనకు 'స్వోర్డ్ ఆఫ్ అనర్' అవార్డును ప్రదానం చేశారు.

2) 1855లో "ఆర్డర్ బ్రిటిష్ ఇండియా" అనే శాసనం కలిగిన బంగారు పతకాన్ని గెలుచుకున్న 11వ మద్రాస్ నేటివ్ ఇన్ఫాంట్రీకి చెందిన శ్రీ కందుల అప్పయ్య నాయుడుగారు సుబాదార్ మేజర్ మరియు సర్దార్ బహదూర్.

3) శ్రీ కందుల భద్రస్వామినాయుడు సుబాదార్ మేజర్‌గా విశిష్టమైన సేవలు అందించినారు.

4) శ్రీ బయ్యపునీడి వెంకన్ననాయుడు బ్రిటీష్ రాజ్‌కు విశేష సేవలందించిన సుబేదార్.

5) శ్రీ వెంకన్నగారి తండ్రి శ్రీ బయ్యపునీడి జోగయ్యానాయుడు 1799లో శ్రీరంగపట్నం ముట్టడిలో పతకం అందుకున్నారు.

6) శ్రీ కంచుమర్తి రామచంద్రరావు బంధువులలో సైన్యంలో పనిచేసిన మరియు పతకాలు మరియు కత్తులతో బహుమతులను పొందిన ఇతర అధికారులు ఉన్నారు.

7) శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడు తండ్రి శ్రీ రఘుపతి అప్పయ్యనాయుడు, చంద్రపూర్‌లో ఉండే సైన్యంలో సుబేదార్‌గా పనిచేశారు. ఇది అతనికి ఉర్దూ, అరబిక్ పర్షియన్ భాషల పరిజ్ఞానం పొందడానికి సహాయపడింది.



అడ్మిరల్ కటారి రామదాసుగారు

8) హైదరాబాద్ రెగ్యులర్ ఫోర్సెస్‌లో సర్జన్ మరియు ప్రిన్సిపల్ మెడికల్ ఆఫీసర్ అయిన శ్రీ ముత్యాల గోవిందరాజులు నాయుడు, ఎం.బి. మరియు సి.ఎం. ఇంగ్లాండ్‌కు వెళ్ళి ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో చేరి డిగ్రీలు పొందారు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చి 1892లో ఇంపీరియల్ సర్వీస్ ట్రూప్స్‌లో స్టేట్ సర్వీస్ మెడికల్ ఆఫీసర్‌గా చేరారు. నిజాం రెగ్యులర్ ఫోర్సెస్‌లోని అన్నింటికి పి.ఎం.ఓ. అయ్యారు.

9) అడ్మిరల్ శ్రీ కటారి రామ్‌దాస్ (8 అక్టోబర్ 1911-21 జనవరి 1983) భారతీయ నావికాదళ అడ్మిరల్, 1958 ఏప్రిల్ 22 నుండి 1962 జూన్ 4 వరకు 3వ నావల్ స్టాఫ్ (సిఎన్ఎస్) చీఫ్‌గా పనిచేశాడు. ఆయన ఈ పదవిని నిర్వహించిన మొదటి భారతీయుడు మరియు ఆ పదవిని చేపట్టిన చివరి బ్రిటీష్ అధికారి తర్వాత ఆ పదవిని చేపట్టారు.

10) శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు 1893 నవంబర్ 8న దీపావళి సందర్భంగా బెంగుళూరులో సైన్యంలో కమిషన్డ్ ఆఫీసర్ అయిన శ్రీ వెంకట రాయుడుకు జన్మించారు. ఆయన కుటుంబానికి సైనిక నేపథ్యం ఉంది. తాత మరియు తండ్రి ఇద్దరూ వయోలిన్ వాయించడం ఒక అభిరుచిగా భావించేవారు. ఆయన తండ్రి పదవీ విరమణ తర్వాత, కుటుంబం అనకాపల్లి సమీపంలోని వారి స్వగ్రామమైన కశింకోటలో స్థిరపడింది. కల్నల్ శ్రీ విజయ్‌బలరాం గారి సహకారంతో స్వతంత్ర అనంతరం కాలంలో సైనికాధికారులుగా సేవలు అందిస్తున్న వివరాలు అందుబాటులో వున్న సమాచారం మేరకు సేకరించి కింద పేర్కొనటం జరిగింది.

1) లెఫ్టినెంట్ జనరల్ శ్రీ కమ్ముల రామచంద్రరావు- ఆర్టెరీ డైరెక్ట్ జనరల్ 2) ఎయిర్ వైస్ మార్షల్ శ్రీ బావిశెట్ట చంద్రశేఖర్ 3) మేజర్ జనరల్ శ్రీమోహన్ 4) కల్నల్ శ్రీ ముమ్మడి జయరామ్ 5) కల్నల్ శ్రీ బొండా విజయ్ బలరాం 6) కల్నల్ శ్రీ సెట్లం రంగయ్య 7) బ్రిగేడియర్ శ్రీ పుప్పాల రాజ్‌కుమార్ 8) బ్రిగేడియర్ శ్రీ ఎన్.ఆర్.కె. ప్రసాద్ 9) ఫ్లైట్‌లూటినెంట్ శ్రీమతి అప్పాల పద్మావతి 10) కెప్టెన్ శ్రీ బావిశెట్టి వాసుధీరజ్ 11) శ్రీమతి మెండు అవంతి 12) బ్రిగేడియర్ శ్రీ పిఎస్‌కె. ప్రసాద్ 13) ఫ్లైట్ లూటినెంట్ శ్రీ ఎం. బాలాజీ 14) కెప్టెన్ శ్రీ అట్టాడ సత్యగణేష్ 15) కల్నల్ శ్రీ పల్లెల వెంకటశివనాగేశ్వరరావు 16) కల్నల్ శ్రీ గంధం శ్రీరామారావు 17) కల్నల్ శ్రీ ముత్తంగి వంశీ ప్రశాంత 18) కెప్టెన్ శ్రీ ముత్తంగి శ్రీరామ్ కుమార్ 19) కల్నల్ శ్రీ ముచ్చిని అజయ్ 20) లెఫ్టినెంట్ కల్నల్ శ్రీశ్రీనివాస్ రాజేష్ 21) మేజర్ శ్రీ నాగిరెడ్డి భాస్కర్ సునీల్.

మనజాతి గౌరవాన్ని పెంచుతూ దేశం కోసం ముందువుండి సైన్యములో వివిధ హోదాల్లో పనిచేసిన అందరికీ వినమ్రంగా నమస్కరించుకుంటున్నాం.

satyagopalam9@gmail.ocm, USA


పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు,
పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
SEP
2
తుమ్మల రామస్వామి (బాబు)
డి.సి.సి.బి. ప్రెసిడెంట్, ఉమ్మడి తూ.గో.జిల్లా,
కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,
ఛైర్మన్ - కాకినాడ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ
జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ పెద్దాపురం నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్

పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు,
పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు



# శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి

## జన్మదిన శుభాకాంక్షలు



SEP 2

## రెడ్డి అప్పలనాయుడు

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. విజయవాడ జోనల్ ఛైర్మన్ & బోర్డు డైరెక్టర్,
ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి,
ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ , ఆంధ్రప్రదేశ్

పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు,
పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు



# శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి

## జన్మదిన శుభాకాంక్షలు



SEP
2

# టి.సి. వరుణ్

అహుడ ఛైర్మన్ మరియు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అనంతపురం, ఆంధ్రప్రదేశ్
సెల్: 9849733666

SEP 2





జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు,
రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ మరియు సైన్స్& టెక్నాలజీ శాఖామాత్యులు

గౌ॥ శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు

బండి రామకృష్ణ

కృష్ణా జిల్లా D.C.M.S. ఛైర్మన్
మచిలీపట్టణం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్
ఆంధ్రప్రదేశ్, సెల్ : 9118512345

# ఒక్కడే...!!

(13వ భాగం)



–తోట నాగశేషు
అడ్వకేట్ & కాలమిస్ట్, విజయవాడ
సెల్: 9440329567

..జనమంతా నా కుటుంబమే, వారి బాగోగులు చూడవలసింది నేనే అనుకుంటూ తన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి ఆ బాధ్యతను తన భుజాన వేసుకుని తన ఆదాయాన్ని, సౌఖ్యాన్ని త్యాగం చేసిన జనసేనాని మన నాయకుడా? లేక సేవకుడా? అనే ప్రశ్నకు సమాధానం కోసం ప్రతి ఒక్క జనసేన నాయకుడు కార్యకర్త తమలో తామే విశ్లేషణ చేసుకోవలసి ఉంది. ఎందుకంటే ఆయన సినీ జీవితం, రాజకీయ జీవితం మొత్తం మూడు దశాబ్దాలు కూడా ఎక్కడ నాయకుడిగా వ్యవహరించిన తీరు కనబడదు. కష్టార్జితాన్ని బాధిత పీడిత పేద ప్రజానీకాన్ని ఆదుకునేందుకు వెచ్చించడం తప్ప ఎక్కడా చేయి చాచటం జరగలేదు. ఆయన అభిమానులుగా ఉన్నవారు, చేరినవారు, రాజకీయ పార్టీ పెట్టిన తర్వాత పార్టీలో చేరినవారు ఆయన ఆశయాలు కనుగుణంగా చేదోడు వాదోడుగా ఉంటూ ఆర్థికంగా సాంఘికంగా రాజకీయంగా అట్టడుగుకు తొక్కబడిన వారి అభ్యున్నతికి కృషి చేసేందుకు సిద్ధపడిన వారని గుర్తుంచుకోవలసి ఉంది. ప్రతి అభిమాని కార్యకర్త ఈ అంశాన్ని పెద్ద మనసుతో గ్రహించి, ఆయనసేవలను మరిపించే స్థాయిలో ఎదిగేందుకు ప్రయత్నంచాలి, ప్రస్తుతం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తాము ఎలా ఉన్నామో, ఏమి చేస్తున్నామో, వారి వారి అంతరంగాన్ని ప్రశ్నించుకోవాలి. ప్రతీరోజు, వారానికి, నెలకి లేక



ఏడాదికి ఒకసారి గుడికి వెళ్ళి గడిచిన ఈ కాలంలో నేను చేసిన తప్పులను క్షమించమని వేడుకుని, ఆ తర్వాత నుంచి మరల కొత్త ఖాతా తెరుస్తూ తప్పులు చేసుకుంటూ పోవడం.. ఇలా ఉండకూడదు. నాయకుడు చేస్తున్న నిస్వార్థ సేవలను ఆదర్శంగా తీసుకొని వారి వారి వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలను న్యాయబద్దంగా చేసుకుంటూ పవన్‌కళ్యాణ్‌కు అండగా ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని గ్రహించాలి. ఎవరు ఎన్ని జిత్తులమారి వేషాలు వేస్తూ కుట్రలు చేసిన ప్రజల నిస్సందేహంగా తిప్పికొడతారు. అధికార పదవుల కోసం ప్రజలకు చిన్నచిన్న దానధర్మాలు వంటి ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తూ, పతాకస్థాయిలో ప్రసార మాధ్యమాలలో ప్రచారం చేయించుకుని, ప్రజల సహాయంతో అధికార పదవిపొందిన తర్వాత ప్రజాసేవ కార్యక్రమాలు పక్కనపెట్టి వ్యాపారం చేసుకునే కుహనా రాజకీయ నాయకులకు కాలం చెల్లిందనిపించే విధంగా పవన్ వ్యవహార శైలి నిరూపితమైంది. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా కోట్లాది రూపాయలు బాధిత పేద ప్రజానీకానికి, వివిధ రకాల సేవలు నిమిత్తం స్వార్జితాన్ని వెచ్చించిన ఆయన ప్రపంచ చరిత్రలో నిలిచిపోతాడనే విషయం గుర్తుంచుకోవాలి.

గత కొంతకాలంగా సోషల్ మీడియాలో పవన్ అనుచరులు, అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కొంతమంది ఆవేశపూరితమైన వ్యాఖ్యలు, ప్రకటనలు, విశ్లేషణలు చేస్తున్నంత తక్కువ స్థాయిలో మాత్రం మన పవన్‌వ్యూహం లేదని, ఆయన అంతరంగంలో అంతు చిక్కని భావిప్రణాళిక ఉన్నదనే వాస్తవాన్ని గ్రహించడంలో తలపండిన రాజకీయవేత్తలకి బోధపడటం లేదు. మిడిమిడి జ్ఞానంతో నడిపే పిడిఎఫ్ పత్రికలు, యూట్యూబ్ చానళ్ళ నిర్వాహకులకు, జీవితంలో పదవులు పొందడం, అధికారం చేపట్టడం, ఏదో ఒకరకమైన సంపాదనకు పాల్పడి కోట్లకు పడగలెత్తడమే రాజకీయ పాండిత్యం గల వారీగా, మేధావులుగా భావించే సాధారణ వ్యక్తులకు ఇదే జీవిత పరమార్థం అని గర్వంతో అహంకారంతో విర్రవీగుతున్నారు తప్ప అంతకుమించిన అవగాహన వారికి లేదని తెలుస్తుంది. సనాతన ధర్మం బోధించే జీవిత పరామర్థం, భక్తి జ్ఞాన వైరాగ్యాల ద్వారానే సాధ్యపడుతుందనే ప్రగాఢ విశ్వాసంతో సనాతన ధర్మాన్ని జీర్ణించుకుని పాటిస్తున్న పవన్‌అంతరంగం ఎంతమందికి బోధపడుతుంది? పవన్‌కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా నొక్కి వక్కాణిస్తున్న ప్రతిమాట, ప్రకటన రాష్ట్ర, దేశ, ప్రజల, సంక్షేమం, పటిష్టమైన నిలకడతో కూడిన అభివృద్ధి, ఆరోగ్యవంతమైన, నీతివంతమైన సమసమజాస్థాపనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారనే వ్యూహాన్ని కూడా గ్రహించే స్థాయిలో వారి ఆలోచనా ధోరణి చాలామందిలో నేటి నాయకత్వానికి లేకపోవడమే అతిపెద్ద లోపమని చెప్పవచ్చు. క్షణం ఆలస్యం కూడ తట్టుకోలేని ఆకలితో భోజనానికి ఉపక్రమించే వ్యక్తి ముందుకి ఆకలితో అలమటిస్తున్న ఒక దీనుడు వచ్చి ఆకలి "అన్నా" అని చేయి చాస్తే తన ఆకలి తీర్చుకోవడాన్ని పక్కనబెట్టి ఆ అన్నార్తుడికి తన ఆహార పళ్ళాన్ని, ఇచ్చి ఆకలి తీర్చిన ఆనందంతో తృప్తి చెందే గొప్ప వ్యక్తిత్వం, తనకు మించినధర్మం కలిగిన ఔన్నత్యం కలిగిన వ్యక్తి పవన్‌కళ్యాణ్ అనే విషయం ఎంతమందికి తెలుసు. కొంతమంది మౌనంగా బయటికి వెళ్తే, మరికొంతమంది పార్టీపై బురద చల్లే ప్రయత్నం కూడా చేశారు. ఈ ప్రయత్నాలన్నీ పారకపోయినప్పటికీ తిప్పికొట్టే యంత్రాంగం

పటిష్టంగా ఉండవలసి ఉంది.

పార్టీ నిర్వహణతో పాటు ఉపముఖ్యమంత్రి పదవిచేపట్టి పరిపాలనలో ఎటువంటి అనుభవం లేకపోయినా, 5 శాఖలకు మంత్రిగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ, పాలనలోనూ 6 నెలల్లో ప్రపంచరికార్డు నెలకొల్పారు. పార్టీ, మంత్రి పదవుల బాధ్యతలు నిర్వహిస్తూ, తనకు వచ్చే జీతాన్ని సైతం దానం చేస్తూ, మరో పక్క కుటుంబ బాధ్యతలు, పార్టీ నిర్వహణ వ్యయం భరిస్తూ, సొంతంగా ధార్మిక కార్యక్రమాలు కొనసాగించేందుకు ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా రాత్రనక, పగలనక, నిద్రాహారాలను మరచి, తన వృత్తిలో భాగంగా సినిమాలను కొనసాగిస్తూ, నమ్ముకున్న సినీ కార్మికులను ఆదుకుంటూ, తన సినిమాలు వినోదం కోసం ఎదురుచూస్తున్న అభిమానుల కోరికను తీరుస్తూ, వచ్చిన పారితోషికంతో పై కార్యక్రమాలన్నీ నిర్వహిస్తూ, ఒక శక్తివంతమైన యంత్రం కన్నా మిన్నగా పనిచేస్తూ, మరోపక్క ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దీక్షలు, సనాతన ధర్మ పరిరక్షణ బాధ్యతలను కొనసాగిస్తూ, నిత్యం దైవంతో మమేకమయ్యే ఆధ్యాత్మికవేత్తల, ప్రవచనకర్తల, దేశభక్తుల, నిజాయితీ గల ప్రజా సేవకుల, ప్రజా నాయకుల ప్రశంసలు, మన్ననలు పొందుతున్న పవన్‌కళ్యాణ్‌ను ఏమని కీర్తిస్తే సరిపోపడుతుంతో చెప్పనలవికాని పరిస్థితి. ఇన్ని కార్యక్రమాలలో అంకితభావంతో కృషిచేస్తున్న ఈ దేవుడిని కొలవమని, అడగటం లేదు కాని వ్యక్తిగత, కక్షపూరిత ధోరణి, స్వార్ధంతో విమర్శించే ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి. రాష్ట్ర, దేశప్రజల అభివృద్ధికి, శాంతియుత జీవనానికి నిరంతరం పాటుపడుతున్న ఆయనను ఆయన కార్యక్రమాలను సాదరంగా ప్రతి ఒక్కరూ స్వాగతిస్తారని ఆశిద్దాం.

సుఖ సౌఖ్య వినోద విలాసాలు, త్యజించి, తన జీవితాన్నే ఫణంగా పెట్టి ప్రజల కోసం దేశం కోసం పాటుపడుతున్న పవన్‌కళ్యాణ్‌కు రక్త సంబంధీకులు అయిన కుటుంబ సభ్యులు ప్రతిఒక్కరూ ఆయన బాటలోనే ధార్మిక కార్యక్రమాలు కొనసాగిస్తూ అండగా నిలవడం విశేషం. నాలుగున్నర దశాబ్దాల నుంచి అన్న మెగాస్టార్ చిరంజీవి ప్రజాసేవ కార్యక్రమాలు చేపట్టిన.. అన్నకు మించిన తమ్ముడిగా నిలిచిన ధార్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలలో భాగంగా ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఆయనకు స్వయంగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన వారి కిందే లెక్క.. జన్మదిన శుభాకాంక్షలతో... (సశేషం)

# దాసరి రాము కుమార్తె ప్రియాంక సంతాపసభకు పెద్దఎత్తున తరలివచ్చిన ఆత్మీయులు

**ద**శాబ్దాలుగా కాపు, ఒంటరి, బలిజ, నాయుడు కులాల మధ్య ఐక్యతకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, దుబాయ్, సింగపూర్, మలేషియా, యూరప్ దేశాలలో కూడా పర్యటించి విశేషంగా కృషి చేస్తున్న దాసరి రాము కుటుంబంలో ఏకైక కుమార్తె శేషసాయి ప్రియాంక అకాల మరణం తీవ్రవిషాదాన్ని పంచిందని, చదువుకుంటూ తండ్రితోపాటు తనుగా రాజకీయ, సేవా కార్యక్రమాలలో పాలుపంచుకున్న ప్రియాంకకు సద్గతులు ప్రాప్తించాలని తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు దాసరి రాము గీత దంపతులకు, కుమారుడు పవన్‌కు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రముఖ కాపు నాయకుడు దాసరి రాము ఏకైక కుమార్తె శేషసాయి ప్రియాంక అనారోగ్యంతో అకాల మరణం చెందిన సందర్భంగా గుంటూరుయందు స్థానిక రింగ్‌రోడ్డు సిద్దార్థ కన్వెన్షన్ సమావేశ మందిరంలో సంస్మరణసభ నిర్వహించారు. మూగజీవాల పట్ల అమితమైన ప్రేమ చూపించే ప్రియాంక బ్లూక్రాస్ జీవరక్ష సంఘాలు ద్వారా గాయపడ్డ మూగజీవాలకు కట్టుకట్టి అవి కోలుకునే వరకు సపర్యలు చేసేదన్నారు వక్తలు.



రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, కాపు ఉద్యమ నేతలు ఆకుల రామకృష్ణ, నల్లా విష్ణుమూర్తి, ఆరేటి ప్రకాష్, వాసిరెడ్డి ఏసుదాస్, సామాజికవేత్త జెడి లక్ష్మీనారాయణ, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగల వేణుగోపాలరెడ్డి, మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య, MSME కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిశెట్టి శివశంకర్, పంచాయితీరాజ్ సోషల్ ఆడిట్ డైరెక్టర్ శ్రీకాంత్, డిసిఎంఎస్ అధ్యక్షులు చాగంటి మురళీకృష్ణ, మాజీ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్‌మస్తాన్‌వలి, ఏపిఐఐసి ఛైర్మన్ దేగల ప్రభాకరరావు, తులసి ధర్మచరణ్, తులసీ యోగేష్ చంద్ర, రిటైర్డ్ ఎస్పి సిహెచ్ చక్రపాణి, వంశీ, ద్రాక్షారం రవికుమార్, ప్రియాంక స్నేహితులు వందలాదిమంది కాపు నాయకులు, బంధుమిత్రులు రాము దంపతులను పరామర్శించారు.

-మా ప్రతినిధి, గుంటూరు

**సంతాపాన్ని తెలియజేసిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్**



# కాలప్రవాహంలో కాపుల ప్రస్థానం

## (నాల్గొవ భాగం)



-దూపం అభిమన్యుడు,
చరిత్ర పరిశోధకులు, నంద్యాల
సెల్: 96033 16211

.. ఇలా ఆనాటి సమాజం నుండి కుడి, ఎడమ వర్గాలుగా విడిపోయింది. బలమైన వర్గం ఎప్పుడూ ప్రత్యర్థి వర్గాన్ని ఒక కంటితో గమనిస్తూనే వుంటుంది. వారుబలోపేతం అయితే తమ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది కనుక, తిరుగులేని ఆధిపత్యం చెలాయించాలి అంటే తమ వర్గాన్ని బలోపేతం చేసుకోవాలి. బలోపేతం చేసుకోవాల ంటే ఏం చెయ్యాలి? ఒక క్రమశిక్షణాయుతమైన జీవనం ఏర్పడాలి.

కులాలు కట్టుబాట్లను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని నాయకులు గుర్తించారు. బహుశా ఈ నాగరిక సమాజం ఆనాడు ఏర్పాటు చేసిన కట్టుబాట్లే భూమిపై ఏర్పడిన తొలి రాజ్యాంగం అయి వుండవచ్చు. దీనిని "ధర్మం" అనే పేరుతో అమలు చేశారు.



చోళ 'అయ్యనార్' విగ్రహం

ధర్మం అంటే ఆచరించాల్సినదని ఆనాటి అర్థం. ప్రాచీన శాసనాలలో ఆచరించాల్సిన వాటిని ప్రస్తావించిన ప్రతి సందర్భంలోనూ ధర్మం అనే పదాలు మనకు కనిపిస్తాయి. వర్ణాశ్రమ ధర్మం ఇది ప్రజలందరికి వర్తించే సూచన. రాజధర్మం రాజు మాత్రమే ఆచరించాల్సిన విధానాలు. వణిజ ధర్మం వాణిజ్యం చేసే వ్యాపారులు అనుసరించాల్సిన సూత్రాలు. వీటితోపాటు కులధర్మాలు అంటే ఆయా కులాలకు నిర్దేశించిన కట్టుబాట్లు.

దాన ధర్మాలు ఈ రెండూ వేరు కాదు ఎవరికి దానం చేయాలి ఎవరికి దానం చేయకూడదు ఎలా దానం చేస్తే ధర్మం ఎవరికి దానం చేస్తే అధర్మం అన్న సూత్రాలను నిర్దేశించిన ఆనాటి సమాజం ఖచ్చితంగా పాటించింది.

సామాన్య శకం పూర్వమే ఈ కట్టుబాట్ల నియంత్రణ జరిగినట్లు తెలుస్తోంది. ఖచ్చితంగా ఫలానా కాలంలో జరిగిందని చెప్పడానికి చారిత్రక ఆధారాలు లభ్యం కావడం లేదు. కానీ ఇవి జరిగాయి నాకు అర్థమైనంత వరకు సామాన్య శకానికి వేల సంవత్సరాల పూర్వమే ఇవి జరిగి ఉండవచ్చు.

**నాటి సమాజంలో మతం :**

ప్రతి సమాజంలో దేవుడు అనే భావన చాలా సహజమైనది. ఇది మనకు ప్రపంచమంతా కనిపిస్తూనే ఉంటుంది. కానీ దక్షిణ భారతదేశంలో కొంత ఆశ్చర్యం కలిగించే సంఘటనలు మనకు కనిపిస్తాయి. అతి ప్రాచీన సమాజం ఖచ్చితంగా ఎలా జీవించింది అన్న విషయాన్ని అయితే నేను చెప్పలేను కానీ మనకు దొరుకుతున్న ఆధారాల గురించి మాత్రమే నేను చెప్పగలను.

దక్షిణభారతదేశంలో ఇంకా మనకు లభిస్తున్న అతిప్రాచీన సాహిత్యం తమిళ సంఘం సాహిత్యం. ఇదికూడా అతి ప్రాచీనమైనది అని చెప్పడానికి మన వద్ద సహేతుకమైన ఆధారాలు లేవు. ఈ ఆధారాలు కూడా కేవలం నేటికి 3000 నుండి 4000 సంవత్సరాల పూర్వం నాటివి అయి వుండవచ్చు. అందువల్ల వీటిలో వుండే అంశాలను సైతం మనం అతి ప్రాచీనమైన విషయాలుగా అంగీకరించలేము.

**ఇక మన కథలోకి వస్తే...**

దక్షిణ భారతదేశంలో నివశించిన ప్రజలు తమ పూర్వీకులను వారి మరణానంతరం కూడా స్మరించుకోవడం కొరకు వారిని పూజించినట్లుగా తెలుస్తోంది. నిజానికి వీరు ప్రకృతి ఆరాధకులైనప్పటికి తమ పెద్దలను వారు హీరోలుగా భావించారు. వారి మరణానంతరం కూడా వారు తమను రక్షిస్తారు అని భావించినట్లుగా తెలుస్తోంది.

తొలినాళ్ళలో సప్త మాతృకలను పూజించడం, వీరిని వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో ప్రస్తావించడాన్ని మనం గమనించవచ్చు. ఎన్ని పేర్లతో పిలిచినా వీరి సంఖ్య మాత్రం ఏడుమందే. వీరితో పాటు లింగమయ్య అనే లింగ స్వరూపాన్ని కూడా వీరు ఆరాధించారు. ఈ సప్తమాతృకలను ఏడుమంది అక్కాచెల్లెళ్లు అని లింగమయ్య వారి సోదరుడు అనే భావన కనిపిస్తుంది.

మహిషాసురమర్దినిని నేడు మనం దుర్గాదేవిగా కొలుచుకుంటూ వున్నాము. ఆమె కూడా ఈ సప్తమాతృకలలో ఒకరు. బహుశా నాడు మాతృస్వామ్య వ్యవస్థ వుండి వుండేదేమో తొలికాలం నాటి మానవులందరూ వీరి సంతతి అయి ఉండవచ్చేమో. మరణించిన తమ పెద్దలకు వారికి ఇష్టమైన ఆహార పదార్థాలను నివేదిన చేయడం, ఇప్పటికీ మహాలయఅమావాస్య దినాలలో మనం ఆచరిస్తున్న విధానమే, దీనిని నాడు విస్తారంగా అనుసరించి వుండవచ్చు.

అలా మాతృ ఆరాధనను తొలినాళ్ళలో జీవించిన మానవులు అనుసరించివుండాలి. అదే విధంగా తమ గ్రామాలను రక్షించిన నాయకులు యుద్ధంలో మరణిస్తే వారు దేవుళ్ళుగా మారి తమను రక్షిస్తూ వుంటారు అన్న నమ్మకం ఆ నాటి ప్రజలది. నాటి నుండి నేటి వరకు కూడా ఈ భావన ప్రజల ఆచారాలలో వుండడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

తమిళసంఘం సాహిత్యంలో శివుడు, ఆయన కుమారుడు మురుగన్ (కుమారస్వామి), ఆగస్త్యుడు వీరందరూ తొలి సంఘం సమావేశంలో పాల్గొన్నట్లు ప్రస్తావనలు వున్నాయి. అంటే ఆనాటి

సమాజానికి శివుడు రాజుగా వున్నాడా..? మనం అవుననే ఒప్పు కోవాల్సి ఉంటుంది.

ఇప్పటికీ దక్షిణభారత దేశమంతటా సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన కనిపిస్తూ వుంటుంది. సుబ్బయ్య, సుబ్బరాయుడు, నాగన్న, నాగేంద్రుడు, నాగరాజు వంటి పేర్లను ఖచ్చితంగా తమ పిల్లలకు పెట్టుకోవాలి అనే నిబంధనలను చాలా కుటుంబాలు పాటిస్తాయి. తొలినాళ్ళలోని సప్తమాతృకలు దుర్గా, పార్వతి స్వరూపాలుగా మారిపోగా లింగమయ్య శివస్వరూపంగా మారిపోయాడా.. ఈ విషయాలను పరిశీలించిన చాలామంది చరిత్ర పరిశోధకులు అవుననే అంటారు.

ఇక అయ్యనార్ అనే దేవుడు ప్రాచీన తెలుగువారికి పరిచేయమే కాని నేటి ఆధునిక తెలుగు ప్రజలకు పరిచేయమేలేని పేరు. ఈ అయ్యనార్ అనే వ్యక్తి ఒకరాజు. ఈయన నేటి కర్ణాటక, తమిళనాడు, కేరళ మధ్యలో వున్న భూభాగాన్ని పరిపాలించాడన్న ఆధారాలు లభించాయి. ఈ అయ్యనార్ శివుడికి, విష్ణువుకి జన్మించిన హరిహర పుత్రుడు అంటారు. ఈ భావన ఆ తరువాత కాలంలో ఆపాదించినది అయి ఉండవచ్చు.

ఈ అయ్యనార్ ఆరాధన నేటికి తమిళనాడులోని గ్రామాలలో కనిపిస్తుంటుంది. పెద్ద పెద్ద మీసాలతో ఉండే ఒక వ్యక్తి పెద్ద కత్తి పట్టుకుని వుంటాడు ఆయన ప్రక్కన ఒక గుర్రం, ఒక తెల్ల ఏనుగు వుంటాయి. ఈయన రాత్రిపూట గ్రామాలను రక్షిస్తాడనే నమ్మకం ఈ నాటికి వుండడం ఆశ్చర్యం కలిగించే అంశం. చివరికి ఈయనను కూడా తరువాత కాలంలో ఈ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామిగా పూజించడం మొదలుపెట్టారు. ధర్మశాస్త్ర అనే పేరు బహుశా జైన, బౌద్ధ కాలానికి సంబంధించినదై వుండవచ్చు. అయ్యప్పగా మారిన కాలం తొమ్మిది నుండి 13 శతాబ్దాల మధ్యలో అయివుండవచ్చు.

సామాన్య శకం 5,000 సంవత్సరాలకు పూర్వమే దేవుడు అన్న భావనపై రకరకాల భిన్నాభిప్రాయాలు ఆనాటి సమాజాన్ని ప్రభావితం చేశాయని అని భావించవచ్చు.

శ్రీకృష్ణభగవానుడు స్వయంగా చెప్పాడు అని నేడు మనం భావిస్తున్న భగవద్గీత నిజంగానే 5,000 సంవత్సరాలకు పూర్వం రచించినది అయివుంటే అప్పటికే జైనమతం ఈ సమాజంలో వుంది అని మనం భావించాల్సి వుంటుంది. భగవద్గీతలో ప్రభోదించిన కర్మయోగం మూల సూత్రాలు జైనమతంలోని మూల సూత్రాలతో సంబంధం కలిగి వున్నాయి.

ఇవన్నీ పరిగణలోకి తీసుకుంటే మనిషి ఆత్మస్వరూపాన్ని ఆ కాలం నాటికే అర్థం చేసుకున్నాడు అని భావించాల్సి వస్తుంది. ధ్యానం ద్వారా మోక్షాన్ని పొందవచ్చు అనే భావన శివుడి కాలం నాటికే వుండేదని మనం భావించవచ్చు. ఎందుకంటే మనకు పైన చెప్పుకున్న ప్రతి దేవతా విగ్రహం ధ్యానముద్రలో వున్నట్లుగానే లభించడం ఇక్కడ విశేషం, శివుడు, అయ్యనార్, ధర్మశాస్త్ర విగ్రహాలు మనకు ధ్యాన ముద్రలోనే లభించాయి.

ఈ మతాన్ని ఆనాడు జైనమతం అని పిలిచి వుండకపోవచ్చు. కానీ జినత్వం (జరా మరణాలను జయించడం) పొందడం అంటే మోక్షం పొందడం అనే భావన ఆ కాలానికే వుండి వుండవచ్చు. ఈ స్థితిని పొందాలంటే యోగసాధన ఒక్కటే మార్గం అని నాటి సమాజం భావించ వుండవచ్చు. నేడు మనం అనుసరిస్తున్న సనాతన ధర్మం దీనికి భిన్నమైనది కాదు. జినత్వం కూడా ఆనాటి సనాతన ధర్మంలోని అంతర్భాగమే కానీ మరొకటి కాదు.

జైన సాంప్రదాయాన్ని అనుసరించిన వారు దానిని ప్రచారం చేసిన వారు కుడిచేతి కులాలకు చెందిన పాలకులే కావడం ఇక్కడ మనం గమనించాల్సిన విషయం. జైన సాంప్రదాయంలో మొత్తం 24 మంది తీర్థంకరులున్నారు. వీరందరూ కూడా రాజవంశాలకు చెందిన వారే కావడం ఇక్కడ గుర్తించాల్సిన అంశం. అంటే ఆనాటి ప్రజలు రాజు అనుసరించే మతాచారాలనే అనుసరించేవారు అనడానికి ఎలాంటి సందేహాలు అవసరం లేదు.

ఈ తీర్థంకరులలో 23 మంది తీర్థంకరులు ఉత్తరాదిలోని అహిచ్ఛత్రపురంలో జ్ఞానోదయం పొందినట్లు జైన గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఈ అహిచ్ఛత్రపురం నేడు ఉత్తరాఖండ్‌లోని రంపూర్ గ్రామంగా పిలువబడుతోంది. దక్షిణభారత దేశచరిత్ర చెబుతానంటూ మళ్ళీ ఉత్తర భారతదేశానికి వెళ్ళాడేమిటి ఇతడు అని అనుకుంటున్నారా? ఇది కూడా మనకు సంబంధించినదే.. దీని వివరాలు ముందు మీకు తెలుస్తాయి. 24వ తీర్థంకరుడైన బాహుబలి (మహావీరుడు) దక్షిణాదిలో జ్ఞానోదయం పొందినట్లు తెలుస్తోంది. అంటే ఆయన దక్షిణ భారతదేశంలో జినత్వాన్ని పొందినట్లు తెలుస్తోంది. (సశేషం)

# ఘనంగా కాపురత్న స్వర్గీయ నల్లా సూర్యచంద్రరావు 13వ వర్ధంతి కార్యక్రమం.

**ఆ**గస్టు 30న కోనసీమ జిల్లా వ్యాప్తంగా స్వర్గీయ నల్లా సూర్యచంద్రరావు వర్ధంతి వేడుకలు ఆయన అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ముందుగా అమలాపురం పట్టణంయందలి నల్లవంతెన వద్దగల చంద్రరావు ఘాట్‌లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నివాళులర్పించారు. జిల్లా వ్యాప్తంగా చంద్రరావు అభిమానులు పెద్దఎత్తున వితరణ కార్యక్రమాలు చేపట్టారు. గండువీధిలో ఆయన విగ్రహం వద్ద అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి, చంద్రరావు తనయులు అజయ్,



సంజయ్‌లు మరియు కాపు నాయకులు కల్వకొలను తాతాజీ, నల్లా పవన్, రంకిరెడ్డి రామలింగేశ్వరరావు, ఏడిద శ్రీను, అబ్బిరెడ్డి సురేష్, మండేల బాబి, దూడల ఫణి, ఆర్డీఎస్ ప్రసాద్, అబ్బిరెడ్డి మూర్తి తదితరులు నివాళులర్పించారు. -మా ప్రతినిధి, కోనసీమ





SEP 2

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు,
రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,
పర్యావరణం, అటవీ మరియు సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు

# గౌ॥ శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు

## బండారు శ్రీనివాస్

జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్, కొత్తపేట నియోజకవర్గం,
కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్. సెల్ : 98497 43777





SEP 2

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు,
రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,
పర్యావరణం, అటవీ మరియు సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు

# గౌ|| శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి

# జన్మదిన శుభాకాంక్షలు



## ముమ్మారెడ్డి ప్రేమకుమార్

జనసేన పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్, కూకట్‌పల్లి నియోజకవర్గం.
జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్, కూకట్‌పల్లి నియోజకవర్గం.
హైదరాబాద్ - తెలంగాణ, సెల్ : 98480 27961


JANASENA
PARTY
పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,
అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
శ్రీ కొణిదెల పవన్‌కళ్యాణ్ గారికి
సెప్టెంబరు 2
జన్మదిన శుభాకాంక్షలు
అతికారి కృష్ణ
రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త
అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్ : 96039 09999


జనసేన
SEP
2
జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు,
రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,
పర్యావరణం, అటవీ మరియు సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
గౌ॥ శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గార్కి
జన్మదిన శుభాకాంక్షలు
తుమ్మలపల్లి రమేష్
జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్
కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్ : 9849836999

# డిజిటల్‌యుగపు శక్తిమాన్ "దూది సుమన్"



-మారిశెట్టి మురళీకుమార్
'ప్రస్థానం' మాసపత్రిక సంపాదకులు,
హైదరాబాద్, సెల్:9848353503

ఎంచుకున్న రంగంలో వ్యక్తిగా మొదలై.. ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొంటూ. వ్యవస్థగా వేళ్లూనుకుని.. ఆ రంగాన్ని శాసించే 'శక్తి'గా ఎదగడమంటే ఆషామాషీ కాదు. అందుకు స్వయంకృషి , పట్టుదల రెండు ఉండాలి.. నిజాయితీ, నిబద్ధత తోడుగా నిలవాలి.. సహనం, సమయస్ఫూర్తి నీడలా వచ్చి మార్గదర్శకత్వం చేయాలి. వీటికి దార్శనికత కూడా అండగా వుంటే తప్ప అనన్య సామాన్యమైన విజయం సాధ్యపడదు.

అంతటి శక్తియుక్తులు ప్రదర్శించి విజయం సాధించిన వారిని 'శక్తిమాన్' అని గొప్పగా కీర్తించాల్సిందే! తర్వాతి తరాలు వారిని స్ఫూర్తిగా స్వీకరించాల్సిందే.. అనుసరించాల్సిందే.. కాదంటే అనుకరించాల్సిందే! ఎందుకంటే, వారు శక్తిమాన్‌లు కాబట్టి.. వారు వేసిన బాటలు విజయతీరాలను చేరుస్తాయి కాబట్టి.. సరిగ్గా ఈ కోవలోని వ్యక్తే మన దూది సుమన్.



సాదాసీదా కుటుంబంలో జన్మించినా.. నేడు కొత్తపుంతలు తొక్కుతున్న డిజిటల్ యుగాన్ని దశాబ్దం క్రితమే ఊహించి.. ఆ రంగంలోకి ప్రవేశించి.. పదేళ్లుగా ఆ రంగాన్నే శ్వాసిస్తూ. నేడు ఆ రంగాన్నే శాసిస్తున్న డిజిటల్ యుగపు శక్తిమాన్ మన దూది సుమన్.

నెల్లూరు జిల్లాలోని నాయుడుపేట గ్రామంలో జన్మించిన దూది సుమన్ నెట్‌వర్క్‌లో వీడియో ఎడిటర్‌గా జీవితాన్ని ప్రారంభించి నేడు దేశంలోనే అతిపెద్ద లీడింగ్ బిజినెస్ బ్రాండ్ బిల్డింగ్ నెట్‌వర్క్ స్థాపించారు. ఒక దశాబ్దకాలపు యజ్ఞంతో కోట్లాది మందికి మార్గనిర్దేశనం చేస్తూన్నారు.

2015 జూలై 2వ తేదీన ఇద్దరు ఉద్యోగులతో ప్రారంభమైన సుమన్ టివి నేడు 300లకు పైగా చానళ్లు, ఎనిమిది కోట్ల సబ్‌స్క్రైబర్లతో.. రోజుకు ఎనిమిది కోట్ల వీక్షణలు, 100కుపైగా యూట్యూబ్ అవార్డులు, రివార్డులు, దేశ విదేశాల్లో కలిపి 150కిపైగా బ్రాంచ్‌లు, వెయ్యి మందికిపైగా ఉద్యోగులకు చేరింది. ఈ నెంబర్లే చెబుతాయి సుమన్‌గారి అసాధారణ విజయాన్ని. సుమన్ టివి అంటే లార్జెస్ట్ డిజిటల్ మీడియా నెట్‌వర్క్ మాత్రమే కాదు అనేక సంస్థల జాతకాల్ని మార్చేసిన లీడింగ్ బిజినెస్ బ్రాండ్ బిల్డింగ్ నెట్‌వర్క్.

సుమన్ టివి రాకముందు ఒక లెక్క వచ్చాక మరొక లెక్క అన్నట్టు వ్యవస్థను సమూలంగా మార్చేశారు సుమన్. ఊహించని లాభాలను సాధించి అప్పటివరకు చూడని జీతాలను ప్రతి ఉద్యోగికి పంచారు. ఆయన సంపాదించిన ప్రతి రూపాయి నిజాయితీగా సంపాదించినదే. మీడియా అంటే రాజకీయ పార్టీలకు కొమ్ముకాయడం, సెటిల్మెంట్లు చేయడం, బ్లాక్‌మెయిల్ చేయడం అనేది రూపుమాపి, మీడియా ద్వారా నోరెళ్ళపెట్టేలా ఉద్యోగులకు శాలరీలు, బోనస్లు రెవిన్యూ షేరింగ్‌లు ఇస్తున్నారు. జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్న అనేక మీడియా సంస్థలను చూస్తున్న ఈ కాలంలో ఆన్‌టైం జీతాలు ఇస్తూ, వందల మంది ఉద్యోగులకు కార్యాలయంలోనే భోజన సదుపాయం కల్పిస్తూ కొత్త చరిత్రకు నాంది పలికారు.

జనం మనసులో ఏముందో.. జనానికి ఏం కావాలో.. ఆరోగ్యం, వ్యాపార విజయం, ఆర్థిక క్రమశిక్షణ, లాభదాయకమైన వ్యవసాయం, వినోదం, వ్యక్తిత్వవికాసం, నలభీమపాక ప్రావీణ్యం, సామాజిక ప్రగతి పథానికి వెన్నుదన్నుగా నిలిచే రాజకీయాల లాంటి రంగాలకు సంబంధించిన విశేషాలను తేలికైన భాషలో సామాన్యుడికి అర్థమయ్యే రీతిలో చెప్పగలగడమే సుమన్ టివి లక్ష్యం. ఈ లక్షసాధన దిశగా సాగుతూ.. దశాబ్ద కాలం పూర్తిచేసుకున్న సుమన్ టివి ప్రస్థానం మున్ముందు మరింత దేదీప్యమానంగా సాగుతుందనడంలో సందేహం లేదు.

ఒకేరోజు 500 మంది వైద్యులకు "సుమన్ టివి డాక్టర్" అవార్డుల ప్రధానోత్సవం!

భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన మహోత్సవం!

తెలంగాణ హెల్త్‌కేర్ హీరోలను సత్కరిస్తూ సుమన్ టీవీ "ఇండియన్ బిగ్గెస్ట్ డాక్టర్ అవార్డ్స్ -500" అద్భుతమైన విజయాన్ని సాధించింది. 8 కోట్లకుపైగా ఫాలోవర్లతో డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న సుమన్ టివి, జూన్ 15, 2025 తేదీన హైదరాబాద్‌ల్లోని ప్రతిష్ఠాత్మక నోవోటెల్ హెచ్ఐసిసిలో "ఇండియాస్ బిగ్గెస్ట్ డాక్టర్ అవార్డ్స్-500"ను విజయవంతంగా నిర్వహించింది. రోగి సంరక్షణ, వైద్య పరిశోధన మరియు ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలపై వారి కృషిని గుర్తించి, తెలంగాణ అంతటా 500 మంది ప్రముఖ ఆరోగ్య సంరక్షణ నిపుణులకు అవార్డుల ప్రధానోత్సవంతో ఈ గ్రాండ్ ఈవెంట్ జరుపుకుంది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు సుమన్ టివి నిబద్ధతపై ప్రశంసలను కురిపించారు.

హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ "సుమన్ టివి చూపిన ఈ చొరవ ప్రశంసనీయం, మన వైద్యుల నిస్వార్థ సేవలను గుర్తించడం చాలా ముఖ్యం, సుమన్ టివి అద్భుతమైన పని చేసింది" అన్నారు.

ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ మాజీ ఆరోగ్యమంత్రి కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ "మన సమాజంలోని నిజమైన హీరోలను గౌరవించడానికి 'బిగ్గెస్ట్ డాక్టర్ అవార్డులు' ఒక అద్భుతమైన వేదిక అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తే పూర్తి సహకారం అందిస్తామన్నారు.

హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ మాట్లాడుతూ "సుమన్ టివి

మరోసారి సామాజిక శ్రేయస్సు పట్ల తన నిబద్ధతను ప్రదర్శించింది. వైద్యులను గుర్తించి గౌరవించటం వల్ల వారు మరింత ఉన్నతంగా కృషిచేసి మరింత మందికి స్ఫూర్తిని చేస్తుంది" అని అన్నారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఈ ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, "మన ఆరోగ్య సంరక్షణ నిపుణులను అభినందించటంలో సుమన్ టీవీ ముందడుగు వేయడం స్ఫూర్తిదాయకం, సమాజం పట్ల సుమన్‌గారికున్న అంకితభావం, నిబద్ధతకు ప్రత్యేక అభినందనలు" అని అన్నారు.

ఎమ్మెల్యే తెలంగాణ మాజీ ఆరోగ్య, ఆర్థికమంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ, ఇటువంటి అవార్డులు ప్రాముఖ్యతను నొక్కి వక్కాణించారు. "వైద్యులు మన సమాజానికి వెన్నముక. వారి అమూల్యమైన సహకారాన్ని గుర్తించేలా ముఖ్యమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సుమన్ టీవీ మరియు దూది సుమన్‌లను నేను అభినందిస్తున్నాను" అన్నారు.

ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ "ఇది మన వైద్య సోదర భావాన్ని ప్రోత్సహించే అద్భుతంగా చూపిన చొరవ. సుమన్ టివి నిజంగా తనను తాను అధిగమించింది" అని అన్నారు.

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ "వైద్య సమాజాన్ని గుర్తించడానికి సుమన్ టివి ప్రదర్శించిన అంకితభావం నిజంగా స్ఫూర్తిదాయకం, ఈ కార్యక్రమం ప్రశంసలకు కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది" అని అన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్ మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్ ఈ చొరవను ప్రశంసిస్తూ "డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేయడానికి సుమన్ టివి ఒక శక్తివంతమైన వేదికను సృష్టించింది. డిజిటల్ మీడియాలో వారి నాయకత్వానికి ఇది నిదర్శనం" అని అన్నారు.

బిజెపి అధికారిక ప్రతినిధి సిహెచ్. విఠల్ మాట్లాడుతూ "ఇటువంటి కార్యక్రమాలు వైద్యులను అభినందించడమే కాకుండా ఔత్సాహిక ఆరోగ్య సంరక్షణ నిపుణులను కూడా ప్రేరేపిస్తాయి. సుమన్ టివి అపారమైన ఘనతకు అర్హతమైనది" అని అన్నారు.

సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "మన ఆరోగ్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేసేవారిని గౌరవించడంలో సుమన్‌టివి నిబద్ధతను చూపడం ఆనందంగా ఉంది. ఇది నిజంగా అభినందింపదగిన విషయం" అని అన్నారు.

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ "ఇది సుమన్ టివి చూపిన అద్భుతమైన చొరవ. మన వైద్యుల అవిశ్రాంత కృషిని గుర్తించడం చాలా ముఖ్యం" అని అన్నారు.

ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ "ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో సుమన్ టివి గొప్ప నాయకత్వాన్ని చూపించింది మన వైద్యుల త్యాగాలు మరియు కృషిని గుర్తించడానికి ఒక అద్భుతమైన మార్గం" అని అన్నారు.

సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ "సుమన్ టివి చూపిన చొరవ మన ఆరోగ్య సంరక్షణ ప్రధాతలకు గుర్తింపును ఇస్తుంది. ఇది నిజంగా గొప్పప్రయత్నం" అని అన్నారు.

మాక్స్‌విజన్ ఛైర్మన్ డాక్టర్ కాసు ప్రసాద్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని వృత్తిపరమైన దృక్కోణం నుండి ప్రశంసించారు. "వైద్య రంగంలో ఒక వ్యక్తిగా, వైద్యులు చేసిన ముఖ్యమైన పనిని హైలైట్ చేయడానికి సుమన్ టివి చేసిన అంకితభావాన్ని నేను ఎంతో అభినందిస్తున్నాను. ఈ కార్యక్రమం మొత్తం సమాజానికి గొప్ప మనోస్థైర్యాన్ని పెంచుతుంది" అని అన్నారు.

తెలంగాణ వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ "వైద్య రంగంలో అర్హత కలిగిన వారిని గుర్తించి, గౌరవించడంలో సుమన్ టివి అద్భుతమైన అడుగు వేసింది. వైద్యులందరూ ఈ గౌరవానికి అర్హులు" అని అన్నారు.

ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి కూడా ఈ కార్యక్రమానికి హాజరై, వైద్యులు మరియు సుమన్ టివి చూపిన చొరవ పట్ల తన ప్రశంసలను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి "లైఫ్‌స్పాన్" సంస్థ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించగా, కో-స్పాన్సర్స్‌గా డాక్టర్ చెక్, వేదసీడ్స్, దియా గ్రాండ్, జెర్మెంటన్ హాస్పిటల్, సీడ్స్‌ఫార్మ్ స్కందన్నిగ్రూప్, ఇందుకూరి లైఫ్ స్పేసెస్, శ్రీ నైపుణ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్, కేహస్కిన్ & హెయిర్ క్లినిక్స్, కంట్రీ డిలైట్ అలకనంద రివర్ ఫ్రంట్, ఈ షీల్డ్, ట్రీట్మెంట్ రేంజ్ హాస్పిటల్స్, కోటేశ్వరరావు నేచురల్ ట్రీట్‌మెంట్, ఐస్‌బర్గ్ ఐకానిక్ ఐస్‌క్రీమ్స్, నీట్‌వాలాస్, అలీవ్ మిఠాయి, ఆకాష్ మెడికల్ మరియు జెఇఇ ఫౌండేషన్స్, ఏకదారి సిల్వర్, అన్విత సంస్థలు వ్యవహరించాయి. ❖❖❖

# విభిన్న ప్రతిభావంతుల సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తాం

**విశాఖలో దివ్యాంగుల సమస్యలపై వినతిపత్రం స్వీకరించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్‌కళ్యాణ్‌గారు**



**వి**భిన్న ప్రతిభావంతుల వినతులను, వారు తెలియజేసిన సమస్యలను మంత్రివర్గం ముందుకు తీసుకువెళ్తానని ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్‌కళ్యాణ్ గారు భరోసా ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారంపై చర్చిస్తామన్నారు. విశాఖపట్నంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్‌కళ్యాణ్‌గారికి విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 2ను సవరించి రోస్టర్ పాయింట్ 6ని జనరల్ చేయాలని, దీని వల్ల అర్హులైన అంధపురుష అభ్యర్థులకు కూడా మేలు జరుగుతుందనీ, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విభిన్న ప్రతిభావంతులకు వ్యక్తిగత రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని విన్నవించారు. ఈ సందర్భంగా తమకు ఇస్తున్న సామాజిక ఫించన్ల పంపిణీలో తలెత్తుతున్న ఇబ్బందులను తెలిపారు. దివ్యాంగుల సమస్యలు ఓపికగా విన్న శ్రీ పవన్‌కళ్యాణ్‌గారు కేబినెట్‌లో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

-మా ప్రతినిధి, వైజాగ్

# పడిలేచిన కెరటం "పవన్‌కళ్యాణ్"



-ఆచార్య ఆర్.యు. నరసింహం
ఆంగ్లవిద్యాబోధకులు,
టొరంటో, కెనడా, సెల్: 9440744366

(సెప్టెంబరు 2న జన్మదినోత్సవం సందర్భంగా)

చలనచిత్రసీమలో రారాజుగా వెలుగుతున్న తరుణంలోనే సామాజిక స్పృహతో సమాజసేవకుపక్రమించిన పవన్‌కళ్యాణ్ జీవితంలో స్ఫూర్తిదాయకమైన సంఘటనలు అనేకమున్నాయి.

**చలనచిత్రరంగం :**

అన్న మెగాస్టార్ చిరంజీవి అడుగుజాడలలో చలనచిత్ర రంగంలో ప్రవేశించి పవన్‌కళ్యాణ్ 1996లో అక్కడ అమ్మాయి-ఇక్కడ అబ్బాయి సినిమాతో తొలిసారి నటించాడు. తదుపరి గోకులంలోసీత (1997), సుస్వాగతం (1998), తొలిప్రేమ (1998), తమ్ముడు (1999), బద్రి (2000), ఖుషి (2001) ఆరు చిత్రాలతో ఘన విజయాలను అందుకొని తన యాక్టింగ్‌పవర్‌ను ప్రూవ్‌చేసుకున్న పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్.

తదుపరి కొన్ని ఫెయిల్యూర్స్‌ను ఎదుర్కొన్న పవన్‌కళ్యాణ్ 2008లో జల్సా చిత్రం ద్వారా హిట్‌కొట్టాడు. 2012లో విడుదలైన గబ్బర్‌సింగ్ బ్లాక్‌బస్టర్‌గా నిలచింది. 2013లో నటించిన అత్తారింటికి దారేది చిత్రం ఇండస్ట్రీ హిట్‌గా నిలిచి సరికొత్త రికార్డులు సృష్టించింది. తదుపరి వెంకటేష్‌తో కలసినటించిన గోపాల-గోపాల (2015) చిత్రం విజయవంతమైంది. తదుపరి వకీల్‌సాబ్ (2021), భీమానాయక్ (2022) చిత్రాలు విజయవంతమయ్యాయి. 29 సంవత్సరాలు నటజీవితంలో కేవలం 29 చిత్రాలలోనే నటించినా పవన్‌కళ్యాణ్ కున్న ఫాన్‌ఫాలోయింగ్ చాలా గొప్పది.. విశిష్టమైనది.

తదుపరి రాజకీయ రంగంలో జనసేన పార్టీ విజయానికి పునాది వేసింది. అభిమానులు పవన్‌కళ్యాణ్‌ను పవర్‌స్టార్‌గా నిలిపారు.

**రాజకీయ రంగం**

2008లో అన్న చిరంజీవి స్థాపించిన "ప్రజారాజ్యం" పార్టీ యువ విభాగానికి అధ్యక్షునిగా సేవలందించారు. తదుపరి ఆపార్టీ కాంగ్రెస్‌లో విలీనమైన సమయంలో రాజీనామా చేసారు.

2014లో జనసేన పార్టీని స్థాపించారు. ఆ సంవవత్సరంలోనే జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్‌లో తెలుగుదేశం, బిజెపి పార్టీలకు మద్దత్తునిచ్చారు. పోటీ చెయ్యలేదు. 2019లో మొదటిసారిగా అసెంబ్లీ ఎలక్షన్స్‌లో ఒంటరిగా 140 స్థానాల్లో పోటీచేసిన జనసేనపార్టీ కేవలం రాజోలులో మాత్రమే విజయం సాధించింది. 2024లో ఎన్.డి.ఎ. కూటమిలో తెలుగుదేశం, బిజెపి పార్టీలతో కలసి జనసేన పార్టీ పోటీచేసిన 21 స్థానాల్లోనూ విజయం సాధించి రికార్డు సృష్టించింది. రెండుపార్లమెంట్ స్థానాల్లో కూడా గెలుపొంది కేంద్రంలో మోడి నాయకత్వాన్ని బలపరచి ప్రభుత్వ ఏర్పాటులో ప్రముఖపాత్ర వహించింది. నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఏర్పాటైన ఎన్.డి.ఎ. సర్కారులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉ పముఖ్యమంత్రిగా సేవలందిస్తున్నారు.

2014 వికాస్‌భారత్ విజన్‌కు యువతకు స్ఫూర్తినిచ్చే పవన్‌కళ్యాణ్ లాంటి వ్యక్తులు చాలా అవసరమని మోది పవన్‌ను కొనియాడారు.



**పవన్‌కళ్యాణ్ ఆల్‌రౌండర్**

మార్షల్‌ఆర్ట్స్‌లో ప్రవేశించి కరాటేతో బ్లాక్‌బెల్ట్ పొందారు. జపాన్‌కు చెందిన ఇషిర్యూ కరాటే అసోసియేషన్ పవన్‌కు "పవన్" అన్న టైటిల్‌ను బహుకరించింది.

"ఇజం" అన్న పుస్తకాన్ని రచించారు. ఆ పుస్తకంలో పొందుపరచిన సిద్ధాంతాలే "జనసేన" పార్టీకి మూలాలు.

2017లో నటుడిగా, సమాజసేవకుడిగా, రాజకీయవేత్తగా, చేసిన సేవలను గుర్తించి 2017లో ఇండోయూరోపియన్ బిజినెస్ ఫోరమ్ నుండి గ్లోబల్ ఎక్స్‌లెన్స్ పురస్కారం అందుకున్నాడు.

2017లో హార్వర్డ్‌లో జరిగిన ఇండియా కాన్ఫరెన్స్‌లో హార్వర్డ్ బిజినెస్ స్కూలు విద్యార్థులనుద్దేశించి జీవిత పాఠాలపై ప్రసంగించారు. స్కూలు డ్రాప్ అవుట్ అయిన పవన్ ప్రతిష్టకరమైన హార్వర్డ్ బిజినెస్ స్కూలులో ప్రవేశించడం ఒక విశేషం.

**పవన్ దైవభక్తిగలవారు..**

అనేక దేవాలయాలు పునరుద్దరణకు ఆర్థికసహాయం చేసిన వ్యక్తి పవన్. సనాతన ధర్మ పరిరక్షణకు నడుంబిగించాలి.

**వారాహి డిక్లేరేషన్ ..**

హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ దేవాలయాల పరిరక్షణకు చట్టం చేయాలని డిమాండ్ చేసి 2024లో పవన్ వారాహి డిక్లరకేషన్‌ను ప్రపోజ్‌చేసారు.

**సామాజిక సేవా..**

కష్టాలలోనున్న బీద ప్రజల సహాయార్థం 2008లో కామన్ మెన్ ప్రొటక్షన్ ఫోర్స్ (సి.ఎమ్.పి.ఎఫ్)ను స్థాపించి సేవలందిస్తున్నారు. పవన్‌లో

విశిష్టమైన మానవకోణం ఉంది. 2024లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలో వరదబాధితుల సహాయార్థం చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్‌కు అక్షరాలా ఆరు కోట్ల రూపాయలు కంట్రిబ్యూట్ చేసిన వితరణశీలి పవన్.

**పోరాటపటిమ ..**

2018లో శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధి బాధితుల సహాయార్థం చేసిన నిరసనలు, నిరహారదీక్ష ద్వారా పవన్ సమస్యను మీడియా రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్ళాడు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించి గ్రామంలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి పలు పథకాలను అమలుచేసింది.

2019లో చవిచూసిన పరాజయానికి చింతించకుండా మరలా రాజకీయ పోరాటం సాగించి, 2024లో 21 స్థానాల్లో విజయం సాధించి పడిలేచిన కెరటం పవన్. కార్యకర్తలో ఉత్సాహాన్ని నింపి, వారికి దిశానిర్దేశం చేసారు.

**నాయుడు టాక్....**

తనను జైలులో పెట్టినపుడు ఒక కుటుంబసభ్యుడులావచ్చి సంఘీభావం తెలిపినందుకు, టిడిపికు సపోర్టు చేసినందుకు గవర్నమెంట్‌లో కలసి పనిచేయడానికి ముందుకువచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పలుమార్లు పి.కె.ను కొనియాడారు.. ధన్యవాదాలు తెలిపారు.

Pavan Kalyan's talk touched my heart. My soul said that if they are youth like PavanKalyan, Telugu spirit can never die. Telangana and Andhra - both can prosper under some one like him..

***-PM Narendramodi about Pavan Kalyan.***

# కృష్ణాజిల్లాకు "వంగవీటి" పేరుపెట్టాలి

**కృ**ష్ణాజిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. ఇటీవల విజయవాడలో గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్రకాపు జెఎసి ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాకు వంగవీటి నామకరణం డిమాండ్‌తో జరిగిన సమావేశానికి చందు జనార్ధన్ అధ్యక్షత వహించారు. పేద బడుగు వర్గాల పెన్నిధి, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనార్టీ వర్గాల నాయకులు స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారి నామకరణం కృష్ణా జిల్లాకు చేయాలని చందు జనార్ధన్ తీర్మానం ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రంలో వివిధ జిల్లాలకు సంస్థలకు ఇప్పటికే మహోన్నత వ్యక్తుల పేర్లు పెట్టారని వారిని గౌరవిస్తామని ఆహ్వానిస్తామని అన్నారు. జనసేన అధినేత పనవకళ్యాణ్ గారు కాపులను పెద్దన్న పాత్ర పోషించమని అన్నారు. తద్వారా ఎస్.సి, ఎస్.టి బిసి మైనార్టీ వర్గాలతో కలిపి రాజ్యాధికారం తథ్యం అనిపిలుపునిస్తే వారి ఆదేశాలతో కాపులు పెద్దన్న పాత్ర పోషించి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని చందు జనార్ధన్ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తేగా తద్వారా కేంద్రంలో అధికారం తేవడానికి కూటమి కారణం అయ్యిందని ఈ విజయం పెద్దన్న పాత్ర పోషించడం ద్వారానే సాధ్యం అయ్యిందని గుర్తు చేసారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు, జనసేన అధినేత పెద్దలు పవన్‌కళ్యాణ్‌గారు, గౌరవ మంత్రి వర్యులు నారా లోకేష్‌గారు లక్షలాది వంగవీటి రంగాగారి అభిమానుల మనో భావాలను గౌరవించి కృష్ణా జిల్లాకు వంగవీటి మోహనరంగా గారి నామకరణం చెయ్యాలని రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షు లు చందు జనార్ధన్ కోరారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతి గ్రామంలో వంగవీటి రంగా గారి విగ్రహం ఉన్న పరిస్థితి నెలకొందని నేటి యువత రంగారి పట్ల అభిమానం పెంచుకొని గ్రామాల్లో ప్రతిబజార్‌లో ఒక విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని అటువంటి నాయకుడిని గౌరవించుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని కోరారు, సూచించారు. జెఎసి సమావేశంలో పాల్గొన్న ప్రతి నాయకులు కృష్ణజిల్లాకి వంగవీటి




మోహనరంగాగారి పేరు పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, చెన్నుపాటి శ్రీనివాస్, మా ఆర్ట్స్ అధినేతలు చంటి, బాబి, నీలిబండ్ల బాల, రాజనాల బాబ్జి, రామాయణపు సాంబయ్య, నీలిబండ్ల రాజు, నేరుసు కృష్ణాంజనేయులు, పోరుమామిళ్ళ ఈశ్వర్, చందు భావ నారాయణ, శశిభూషణ్, పెన్నేటి దామోదర్, గంటా సాయివరప్రసాద్, ఆకుల తిరుమలరావు, కామ్మేల రజని, తన్నేరు శశిశంకర్, నీలిబండ్ల రాజు, కటకం ధర్మారావు, కొప్పుల వెంకట్, కొక్కిరాల సంజీవ్ కుమార్, నరహరి, కేతినీదు భాస్కర్, మాసాబత్తుల శ్రీనివాస్, కోటిపల్లి వెంకట సాయి ప్రసాద్, పెద్దిరెడ్డి అనిత, పెద్దిరెడ్డి రమణ, కంది నాయుడు, కాళ్లపాలెం బుజ్జి, ముళ్ళ పూడి నాగేశ్వరరావు, రాంబాబు, లంక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**సిఎంను కలసిన కాళ్ళపాలెం బుజ్జి :**

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగారావుగారి పేరు ఒక జిల్లాకు పెట్టాలని గతకొంతకాలంగా ఆంధ్రా, తెలంగాణ రాధారంగ మిత్రమండలి ఛారిటబుల్ ట్రస్ట్ పోరాడుతుంది. ఈ ట్రస్ట్ అధ్యక్షుడు కాళ్ళపాలెం బుజ్జి, ఉపాధ్యక్షుడు గోళ్ళ సుభాష్‌చంద్రబోస్ మరియు బృందసభ్యులు ఇటీవలనే ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడను కలసి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ వివిధ ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు. **– మా ప్రతినిధి, హైదరాబాద్**

# రంపవిప్లవసారథి (చంద్రయ్య విప్లవం)

# ద్వారబంధాల చంద్రయ్యనాయుడు



-కోటిపల్లి సుబ్బారావు,
చరిత్ర పరిశోధకులు, వాస్తు, జ్యోతిష్యం,
బౌద్ధవాస్తు (ఫెంగ్‌షూయి) నిపుణులు,
హైదరాబాద్, సెల్: 9491524786

**(సెప్టెంబరు 10న 172వ జయంతి సందర్భంగా)**

**భా**రతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ద్వారబంధాల చంద్రయ్య పాత్ర అద్వితీయం.. అజరామరం. సుభాష్ చంద్రబోస్, గాంధీజీ, అల్లూరి సీతారామరాజుల కంటే ముందుగానే భారత స్వాతంత్ర్యం గురించి బ్రిటీషువారిని గడగడ లాడించి వారి తలలను నరికిన యోధుడితడు. 1879 రంపవిప్లవసారధి అయిన ద్వారబంధాల చంద్రయ్య తెలుగువాడి తెగువకు, స్వాతంత్ర్యకాంక్షకు ప్రతీక. తెలుగుతల్లి మెడలో మణిహారం. అల్లూరి సీతారామరాజుకంటే 70 సంవత్సరాల ముందుగానే తెలుగుగడ్డపై బ్రిటీషు వారినెదిరించి వారిపై పోరాటం చేసి అసువులు బాసిన వీరుడే ద్వారబంధాల చంద్రయ్య. స్వాత ంత్ర్యంతో పాటు తాడిత, పీడత జనులకోసం, గిరిజనుల కోసం తననుతాను అంకితం చేసుకొన్న వీరుడితడు. తూర్పుగోదావరిజిల్లా మన్యంలోని బురదకోట, బాదుతారులను స్థావరాలుగా చేసుకొని బ్రిటీషువారిపై పోరాటం చేసి వారికి సింహస్వప్నమైనాడు. బ్రిటిషువారిపై రంపయందు తిరుగుబాటు చేసి 1879 రంప విప్లవసారధిగా గుర్తించబడ్డాడు. తర్వాతికాలం లో వచ్చిన అల్లూరి సీతారామరాజుకి కూడా స్ఫూర్తి చంద్రయ్యే. తనకు సంకెళ్ళు వేయించిన బ్రిటీషు అధికారి గుడాల్‌తో అల్లూరి సీతారామరాజు. ఇలా అంటాడు అడుగడుగుకీ రుధిరతర్పణ చేసి శతపోరు సాధించిన మాకట్టబొమ్మ నాయకుని కత్తి వ్రేటులు అప్పుడే పాతబడిపోయాయా? మొక్కవోని క్షాత్రతేజంతో రణం చేసి కనపడిన మీ సీమదొరలనల్లా తెగనరికిన కోయరాముని మర్చిపోయారా? మీ ముప్పేటదాడుల నుండి మూడు రోజులు హోరాహోరి పోరుసల్పి మీ చివరినెత్తుట చుక్కను కూడా చవిచూసిన మా ద్వారబంధాల చంద్రయ్య మీ స్మృతిపథంలో మెలగడం లేదా.. అని అంటాడు.





ద్వారబంధాల చంద్రయ్య 1853వ సంవత్సరంలో సెప్టెంబరు నెల 10వ తేదీన విజయనగరం జిల్లా, బొబ్బిలిలో వేకువజామున ప్రభాతభేరి (రణభేరి) మ్రోగేసమయంలో మూలా నక్షత్రమందు లక్ష్మయ్యదొర, నర్సమ్మ పుణ్యదంపతులకు జన్మించాడు. ప్రభాతభేరి సమయంలో పుట్టినవాడు గొప్పయోధుడు. తిరుగుబాటుదారుడు అవుతాడని బొబ్బిలి సంస్థానపు పురోహితులు చెప్పేరట. మూలానక్షత్రంలో జన్మించిన శిశువులకు పుట్టినవెంటనే గొంతులో ధాన్యంగింజవేసి చంపేసే ఆచారం కొన్ని వర్గాలలో ఉండేదట. తండ్రి లక్ష్మయ్యదొర బొబ్బిలి సంస్థానంలో ఒక సైనికాధికారి. లక్ష్మయ్య కూడా ఆఫ్ఘనిస్థానులో ఆంగ్లేయుల తరపున తిరుగుబాటులనణచి వేస్తూ మరణించేడు. పురిటిబిడ్డ చూడ్డానికి బొద్దుగా, ముద్దుగా ఉండడం వలన చంపడానికి ఎవరికీ ప్రాణం ఒప్పుకోలేదు. బొబ్బిలి రాజుగారు, ఆ పుట్టిన అబ్బాయిని తీసుకువచ్చి కోటగుమ్మానికి బలివేయలని ఆజ్ఞాపించేడట. అది తెలుసుకున్న చంద్రయ్యతల్లి బొబ్బిలిలో ఇల్లు వాకిలి వదిలేసి రాత్రికిరాత్రే పసికందును తీసుకొని, కాలిబాటలో అడవుల గుండా, అంచెలంచెలుగా కాకినాడజిల్లా, శంఖ వరం మండలం నెల్లిపూడిలో పుట్టినిల్లయిన రవణం వారింటికి చేర్చింది. చంద్రయ్య తనమేన మామలు దగ్గర విద్యాబుద్దులు నేర్చుకున్నాడు. ఇతనికి చదువుమీద కంటే కుస్తీపోటీలు, కర్రసాము, తుపాకీపేల్చడం, వేటకు వెళ్ళడం వంటివాటిపై ఎక్కువ మక్కువ ఉండేది. ఒకసారి అక్కడి జమీందారుతో తగాదాఏర్పడి జమిందారు మనిషి (పోలీసు)తో దెబ్బలాటకుదిగేడు. చంద్రయ్య ముష్టి ఘాతాలకు జమీందారు మనిషి చనిపోయేడట. అప్పటి నుండి చంద్రయ్య పితూ రి నాయకుడిగా గుర్తింపు పొందేడు. చంద్రయ్య ఆరున్నర అడుగుల ఎత్తరి. ఆజాను భాహుడు ఉంగరాలజుట్టు, తలవెనుక జులపాలు కలిగి ఠీవిగా చింతపిక్కరంగు గుర్రంపై సంచా రం చేస్తూ ఆంగ్లేయులకు, సామాన్య ప్రజలను హింసిచేవారికి సింహస్వప్నంగా ఉండేవాడు. స్థానికంగా ఇతనిని చంద్రయ్యదొర, చంద్రయ్యనాయకుడుగా పిలిచేవారు. చంద్రయ్యకు 15వ ఏట మేనమామ రవణం రామయ్య తనకుమార్తె రవణం సీతమ్మనిచ్చి వివాహం చేసాడు. నెల్లిపూడికి 50 కిలోమీటర్లలో దూరంలోనున్న బురదకోటను స్థావరంగా చేసుకొని బ్రిటీషువారిపై పితూరీలు చేసాడు. రంపవిప్లవానికి ముందు తనస్థావరాన్ని బొదుతారుకు మార్చుకున్నాడు.

చంద్రయ్య ఆంగ్లేయులపై పదినుండి పదిహేను విరోచిత స్వాతంత్ర్య పోరాటాలు, పితూరీలు చేసాడు. చంద్రయ్య బ్రిటీషువారిపై పితూరీకే పరిమితిమవ్వక కరవు, కాటకాలు, కలరా, ప్లేగు మొదలగు వ్యాధులతో అలమటిస్తున్న ప్రజలకు కూడా సేవ చేసేవాడు. ఇతడు పగలు గంజికేంద్రాలు స్థాపించి నిరుపేదలు, గిరిజనులు, బడుగు బలహీనవర్గాల ఆకలిదప్పులను తీర్చేవాడు. గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడేవారికి, వైద్యసేవలు అవసరమయ్యేవారికి వైద్యులను బలవంతంగానైనా తీసుకువెళ్ళి వైద్యం చేయించేవాడు.

ఇతని మొదటి పితూరీ (తిరుగుబాటు) ఏమిటంటే.. పెద్దిపాలెంలో చింతాకుల అక్కయ్య అనే వడ్డీవ్యాపారి దొరికిన భూమి పత్రాలను

ఎవరివి వారికిప్పించి, వారి భూములను వారికిచ్చేటట్లు చేసాడు. చంద్రయ్య రెండవ పితూరీ (తిరుగుబాటు) కిర్లంపూడి సంస్థానంలో గల చిల్లంగి అనే సుసంపన్నమైన గ్రామం. ఆ గ్రామంపై మూడుసార్లు దాడిచేసి అక్కడి సంపదను ఎడ్లబళ్ళపై బురదకోటకు తరలించి బడుగు బలహీనవర్గాలకు గిరిజనులకు పంచేడు. ఇతని మూడవదాడి జగ్గంపేటలో కలెక్టరు సర్ పర్విన్‌దొర సమావేశం మీద. గోదావరి మండలంలోగల రాజులు, జమీందార్లు, బ్రిటిషు అధికారులు మృగయా వినోదనిమిత్తం కాట్రావులపల్లి, పిఠాపురం రాజావారి ఆధ్వర్యంలో జగ్గంపేట అర్ అండ్ బి గెస్ట్‌హౌసు, రంగమహల్‌యందు విడిది చేసారు. దానికి కలెక్టరు పర్విన్‌దొర కూడా హాజరయ్యేడు. ఆ విందు వినోదాలు మంచి రసపట్టులో ఉండగా చంద్రయ్య రంగమ హల్ వెనుక నుండి వచ్చి దాడిచేసాడు. మీరు బాధ్యతగుర్తెరిగిన పాలకులేనా? ప్రజల కరువు, కాటకాలు, అనారోగ్యాలతో అలమటిస్తుంటే మీరు విందులు, వినోదాలతో మునిగితేలుతున్నారు. ప్రజల నుండి వసూలు చేసిన పన్నులను ఈ విధంగా ఖర్చుచేస్తున్నారు. మీకు సిగ్గులేదా? మీది కూడా బాధ్యతాయతమైన బతుకేనా అని చంద్రయ్య వారినందరిని ప్రశ్నించేడు. మీరందరూ ప్రజలగురించి పట్టించుకొని వారి బాధలు, కరువుకాటకాలపై చర్యలు వెంటనే తీసుకోవాలని హెచ్చరించేడు. లేనిపక్షంలో ఈ తుపాకీకి పనిచెప్పాలి అని వెళ్ళిపోయాడు. కాని సమావేశంలో ఎవరికీ హాని చేయలేదు. ఎవరినీ చంపలేదు.

చంద్రయ్యకు ప్రజల యోగక్షేమాలు అన్నార్తుల ఆకలిపై కూడా దృష్టిఎక్కువ. చంద్రయ్య నాల్గవ పితూరీ నరేంద్రపట్నంలో తన బంధువులైన బుర్రి వీరన్న, బుర్రి సూరన్నలమీద. కరువు బాధితులు ఆకలి తీర్చుటకు పదిబండ్ల ధాన్యాన్నివ్వాలని కోరాడు. వారు తమ వద్దలేదని చెప్పగా వారు తనకు అబద్ధం చెప్తున్నారని భావించాడు. వెంటనే వారి 600 పశువులను అడవిమార్గాల గుండా తీసుకెళ్ళమని తనదళం సభ్యులకు ఆదేశమిచ్చాడు.

1872-74 నుండి 1891 వరకు గల మధ్య కాలంలో ఏజన్సీ ప్రాంతాలు, గోదావరి జిల్లాల్లో చాలా ప్రాంతాలయందు చంద్రయ్య మాటకు తిరుగులేదు. పన్ను వసూళ్ళు నిలిచిపోయాయి. జమీందార్లు ప్రభుత్వానికి పేష్కష్ చెల్లించడం కష్టమైపోయింది.

చంద్రయ్య నుంచి బ్రిటిషు ప్రభుత్వంపై జరుగుతున్న తిరుగుబాట్లను సద్దుమణిగించడానికి బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధి కలెక్టరు చంద్రయ్యకు ఒక ముఠా (సంస్థానాధీశపదవి) పదవి ఇస్తామని ప్రతిపాదించాడు. ప్రభుత్వం ఇస్తామన్న ఆస్థి, ముఠాపదవి తీసుకోవాలని భార్య సీతమ్మకూడ ఒత్తిడి చేసింది. కాని చంద్రయ్య అందుకు అంగీకరించక స్వాతంత్ర్య పోరాటమే తన ఊపిరి అని తెలియజేసాడు. తన భార్య సీతమ్మను కూడా విడిచిపెట్టి బ్రిటీషువారిపై పితూరీలకు పూర్తిగా అంకితమయ్యాడు. జగ్గంపేట దగ్గర బ్రిటిషువారికిచ్చిన హెచ్చరిక మరియు వారు ఇవ్వజూపిన ముఠాపదవిని తిరస్కరించ దంతో ఆంగ్లేయులు ఇతనినెలాగైనా బంధించి చంపకపోతే బ్రిటిషు ప్రభుత్వము ఇబ్బందుల్లో పడుతుందని భావించి చంద్రయ్య బురదకోట స్థావరంపై బ్రిటిషుసేనలు బహుముఖ ముట్టడి చేసాయి. గాయపడిన చంద్రయ్యను అతని గుర్రం రహస్యమార్గం గుండా కొండలు, కోనలు దాటుకుంటూ రాజవొమ్మంగి మండలం, శరభవరంలో నున్న స్థావరానికి చేర్చింది. రాణాప్రతాప్‌సింగ్ వాడిన గుర్రానికి ఎంతధైర్యం, ప్రభుభక్తి ఉన్నదో అంత ధైర్యం, ప్రభుభక్తి చంద్రయ్య గుర్రానికి కూడా ఉన్నాయి. తీవ్రమైన గాయాలతో ఉన్న చంద్రయ్యకు లక్ష్మమ్మ అనే యువతి సకలపరిచర్యలు చేసి అతన్ని మామూలు స్థితికి తీసుకువచ్చారామె. చంద్రయ్య ఆమె సపర్యలను మెచ్చి ఆమెను పెళ్ళి చేసుకొన్నాడు. (సశేషం)

# కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు చేయూతనిస్తున్న తులసి సీడ్స్




ఇటీవల గుంటూరు అరుంధతిపేటలోని యోగిభవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిక్‌బాక్సింగ్ క్రీడాకారులకు తులసి గ్రూప్ ఛైర్మన్ తులసి రామచంద్రప్రభు, మనుమడు ఆదిత్యచంద్ర కలసి డబ్బైవేల రూపాయల విలువగల కిక్‌బాక్సింగ్ (కిక్ బాక్సింగ్ క్రీడాపరికరాలు) అందజేశారు. త్వరలో విశాఖపట్నంలో జరగబోయే ఆంధ్ర రాష్ట్ర కిక్ బాక్సింగ్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు ఈ క్రీడా పరికరాలు బాగా ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కిక్‌బాక్సింగ్ కొరకు బాగా కష్టపడి, ఉన్నతమైన శిక్షణ తీసుకుని అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని కోరారు. తనకు కూడా టెన్నిస్, కబడ్డీ, కోకో ఆటలలో ప్రావీణ్యం ఉన్నదని తెలియజేసారు. అనంతరం ఏషియన్ కిక్ బాక్సింగ్ స్పోర్ట్స్ క్లబ్ గుంటూరు కోచ్, అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ రిఫరి చెన్నపవన్ కుమార్ గారికి కిట్స్ మొత్తాన్ని హ్యాండ్‌ఓవర్ చేశారు. ఈ కిట్స్ అందుకున్న వీరందరూ ప్రతీరోజు కూలిపని చేసుకునే పేదవారని అందువలననే తులసి సీడ్స్ ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.



ఈ కిట్స్ అందుకున్న క్రీడాకారులు సంతోషించి, భవిష్యత్‌లో గుంటూరు జిల్లాకే కాకుండా దేశానికి కూడా మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి రమేష్, ఏషియన్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్ యాసం కోటి నాగబాబు, క్రీడాకారులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. **-మా ప్రతినిధి, గుంటూరు**


సెప్టెంబరు
2
పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,
అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
శ్రీ కొణిదెల పవన్‌కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
అతికారి దినేష్
రాజంపేట జనసేనపార్టీ సమన్వయకర్త
అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్ : 91770 39999


జనం మధ్యనుంచి పుట్టి సామాన్యుడికి రాజకీయ బాటవేసిన నాయకుడు
ఉప్పెనలా ఉప్పొంగే యువతరానికి మార్గదర్శకుడు..
ఆడపడుచులకు అండ.. దండ.. మా జనసేనుడు
సెప్టెంబరు 2
పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు,
పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
శ్రీ కొణిదెల పవన్‌కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలతో...
KASIM LAVANYA
(W/o. Dr. Ramesh Kumar Kasim)
DALLAS, TX, USA
జనసేన వీరమహిళ






SEP 2

పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు,
పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు

శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి

జన్మదిన శుభాకాంక్షలు

ఏడిద శ్రీను

మున్సిపల్ ప్రతిపక్ష నేత,
అమలాపురం మున్సిపాలిటీ, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్


పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు,
పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
SEP
2
మిరియాల రామకృష్ణ
జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ & కంటెస్టెడ్ క్యాండిడేట్
ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం, తెలంగాణ
సెల్ : 9705113712


పిఠాపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,
అటవీ, పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు
సెప్టెంబరు 2
శ్రీ కొణిదెల పవన్‌కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
తోట నాగేష్
జనసేన పార్టీ నాయకులు,
పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం,
జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్
సెల్ : 91330 70025

కాపులందరు ఒక్కటే! నాల్గవసింహం మనకు అందరూ నేస్తాలే!

# అటు కూటమి తరపునగాని, ఇటు ప్రభుత్వపరంగాని పవన్‌కళ్యాణ్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు

## -జెడి లక్ష్మీనారాయణ

ఇటీవల కాపునేస్తం ఎడిటర్ బండారు రామ మోహనరావు తన క్షేత్రపర్యటనలో భాగంగా హైదరాబాద్ వెళ్ళినపుడు జెడి ఫౌండేషన్ అధినేత లక్ష్మీనారాయణగారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంలో వారిరువు మధ్య జరిగిన సంభాషణలోని ముఖ్యాంశాలు...



**ఎడిటర్ :** బాగున్నారండీ!

**జెడి :** బాగున్నాను.. మీరేలావున్నారు!

**ఎడిటర్ :** ఫైన్ సార్.. జెడి ఫౌండేషన్ కార్యకలాపాలు ఎలా జరుగుచున్నాయ్.

**జెడి :** ఎప్పటిలాగే.. యధావిధిగా చేస్తున్నాం.

**ఎడిటర్ :** ఈరోజు సందర్శకుల తాకిడి మీకు ఎక్కువగా ఉంది. ప్రతీరోజు మీ ఆఫీసుకు ఇలా ఎవరోకరు వస్తుంటారు సార్..

**జెడి :** వివిధ సంఘాల నేతలు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు వస్తుంటారు. ఇపుడు మీరు ఎలా వచ్చారో.. అలాగే. అనేక అంశాలమీద చర్చలు కూడా జరుగుతుంటాయి. కొంతమంది వాళ్ళ ప్రాంతీయ సమస్యలను చెప్పుకోవడానికి కూడా మా ఆఫీసుకు వస్తుంటారు. సాధ్యమైనంత వరకూ నా పరిధిలో చేయగలిగిన మాటసాయం చేస్తుంటాను.

**ఎడిటర్ :** నైస్ సార్.. మీ జెడి ఫౌండేషన్‌ను నిర్ధేశించుకున్న లక్ష్యాల మేరకు నిర్వహించగలుగుతున్నారా?

**జెడి :** నేను రిజైన్ చేసాక గ్రామాల్లో తిరిగాను.. సామాజికసేవ మరింత విసృతం చేయాలనే తలంపుతో ఈ ఫౌండేషన్‌ను స్థాపించడం జరిగింది. ముఖ్యంగా అట్టడుగు వర్గాలవారికి స్వాతంత్ర్య ఫలాలు అందించాలని అదేవిధంగా దేశానికి వెన్నుముకలాంటి రైతులకు మేలు చేకూర్చాలనే ఆశయాలతో ముందుకు పోతున్నాం. అందులో భాగంగానే విలేజ్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ పేరట రైతులకు సేవలందిస్తున్నాం. మహిళాసాధికారిత, గ్రామస్వరాజ్యం, గ్రామాలను దత్తత తీసుకోవడం, రిసోర్స్‌సెంటర్స్ ఏర్పాటు తదితర అంశాలకు సంబంధించి ఒక కార్యాచరణతో ముందుకుపోతున్నాం.

**ఎడిటర్ :** స్వయంగా మీరు వ్యవసాయం చేసినట్టున్నారు..

**జెడి :** పలువురకు చెప్పేది ముందుగా మనం ఆచరించాలి. అపుడు అందులోని లోటుబాట్లు తెలుస్తాయి. అందుకే స్వయంగా గోదావరి జిల్లాల్లో కొంత వ్యవసాయభూమిని లీజుకు తీసుకుని సేద్యం చేసాను. తద్వారా రైతులుపడే కష్టనష్టాలను అనుభవపూర్వకంగా తెలుసుకోగలిగాను.

**ఎడిటర్ :** ఎన్నో సంవత్సరాలుగా పలు సామాజిక చైతన్యవంతమైన కార్యక్రమాలు వివిధ రూపాల్లో చేసియున్నారు. మీవంతుగా ప్రజల్లో ఏమన్నా మార్పును తీసుకురాగలిగారా?

**జెడి :** నేను అక్కడక్కడ చిన్న చిన్న దీపాలను మాత్రమే వెలిగించ గలుగుతున్నాను. అయితే ప్రతీచోట అఖండ జ్యోతులను వెలిగించాల్సి ఉంది. ఆ అఖండజ్యోతే రాజకీయం. దానికి చాలా టైం పడుతుంది. అందుకే ఎక్కువగా నేను విద్యాసంస్థలో జరిగే సమావేశాలకు వెళుతుంటాను. ఎందుకంటే.. విద్యార్థుల్లో మనం ఆశించిన ప్రవర్తనా మార్పులను తీసుకురాగలిగితే తద్వారా సమాజానికి మేలు చేకూరే అవకాశం ఉంటుంది. యువభారత్‌మీదే దేశప్రగతి ఆధారపడి ఉంది.

**ఎడిటర్ :** రాజకీయాల్లోకి మీరు యాక్సిడెంటల్‌గా వచ్చారా?

**జెడి :** లేదు! లేదు! ఉద్ధేశ్యపూర్వంగానే వచ్చాను. మనం వ్యక్తిగతంగా గాని లేదా ఒక సంస్థ ద్వారాగాని సామాజికమార్పు తీసుకురావడం చాలా కష్టం. అదే ప్రభుత్వంలో మన భాగస్వామ్యం కాగలిగితే ఎంతో కొంత ప్రజాసేవ చెయ్యటానికి వీలుంటుంది. ప్రభుత్వం అంటే ఒక ఎన్‌జివో. ప్రజలకు సేవచేయడానికి అదొకమార్గం. అందుకే ఆ దిశగా యత్నించాను. ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వాటిని మనం విస్మరించలేం. మార్పుతీసుకురావడం వాటిద్వారానే సాధ్యమవుతుంది.

**ఎడిటర్:** రాజకీయాల్లో మీరు ఫెయిల్ అయ్యారని భావిస్తున్నారా?

**జెడి :** ఫెయిల్ అంటే ఏమిటి? ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి నెగ్గేస్తే మీ దృష్టిలో పాస్‌కింద లెక్కా? నిజాయితీగా ప్రచారం చేసుకుని ఓడితే.. అది ఫెయిల్ ఎలా అవుతుంది? రాజకీయాల్లో నేను పాస్ అయ్యానో లేదో ప్రజల ఆత్మసాక్షికి తెలుసు. పరీక్షల్లో కాపీకొట్టి పాసైనవాడు నాదృష్టిలో పాసైనట్లుకాదు. రాజకీయాల్లో నైతికత ముఖ్యం.. ఫలితం కాదు. జైభారత్ నేషనల్ పార్టీ ద్వారా కొంతమంది ఓటర్లలోనైనా మేము మార్పును తీసుకురాగలిగాం. కాబట్టి నేను పాస్‌కిందే లెక్క. మనం సక్సెస్‌ను సాధించటం గొప్పకాదు. ఆ సక్సెస్‌ను ఎలా సాధించాం? అనేదే ముఖ్యం.

**ఎడిటర్ :** ఓటర్లలో నిజాయితీ లోపించిందా?

**జెడి :** మన పాలకులు వాళ్ళని అలా తయారుచేసారు. మిమ్మల్ని బాగుచేయడానికే మేమున్నాం అని నేతలు చెబుతుంటారు. నిజానికి ప్రజలు బాగుపడటం రాజకీయ పార్టీలకు ఇష్టం ఉండదు. ఎందుకంటే వాళ్ళు బాగుపడితే.. వీళ్ళను పట్టించుకోరనే భయం. అందుకే తాయిలాలకు ప్రజలను అలవాటు చేస్తారు. మేము ఇచ్చేస్థితిలో ఉండాలి.. వారు పుచ్చుకునే పరిస్థితిలోనే ఉండాలనే నైజం రాజకీయపార్టీనాయకులది. అందులో భాగంగానే తెల్లరేషన్ కార్డులు పంపిణీ చేయడం, ఉచిత పథకాలకు అలవాటు చేయడం. ఇవన్నీ ప్రజలను బానిసలుగా ఉంచడానికే. ప్రజల్లో రాజకీయపరిపక్వత రానంతవరకూ ఇదే దుస్థితి కొనసాగుతుంది.

**ఎడిటర్:** విలువలకు కట్టుబడి బతుకుతూ నిజాయితీగా ఉండేవారు రాజకీయాల్లో ఎందుకు రాణించడం లేదు?

**జెడి :** ఓటర్లు ఓటు వేసేటప్పుడు పార్టీని చూస్తారు.. పోటీదారులను కాదు. ఫలానా పార్టీకి ఈసారి ఓటువేయాలని మెజార్టీ ప్రజలు మానసికంగా సిద్ధమౌతారు. ఆపార్టీకి ఓటు వేసేస్తారు. ఆ పార్టీతరపున నిలబడినవాడు ఎటువంటివారు, అతని ప్రత్యర్థి ఎవరు? ఇరువురులో మంచివాడు ఎవరు? అనేది పెద్దగా పట్టించుకోరు. కేండిడెట్‌ను చూసి ఓటు వేయడమనేది చాలా అరుదు. అందుకే పార్టీగాలిలో అనామకులు కూడా గెలిచేస్తారు, గొప్పగొప్పవాళ్ళు చిత్తుగా ఓడిపోతారు. అంటే పోటీ అనేది పార్టీల మధ్య ఉంటుంది. అభ్యర్థుల మధ్యకాదు. మంచివాళ్ళకు ఎలాగునో.. రాజకీయపార్టీలో ఆదరణ ఉండదు. అందుకే మంచివాళ్ళకు రాజకీయాల్లో మనుగడ ఉండడం లేదు.

**ఎడిటర్ :** ఈ మధ్యకాలంలో కొత్త ఒరవడి ఒకటొచ్చిందండి. ఎన్నికల్లో నెగ్గిన, తమ పార్టీ అధికారంలోకి రాకుంటే ఏదోవంకన అసెంబ్లీకి డుమ్మాకొట్టడం.

**జెడి :** ఇది పొలిటికల్ బ్లండర్. గత ప్రభుత్వంలోనూ ఇది జరిగింది. సాక్ష్యాత్తు చంద్రబాబునాయుడు ఏదో సాకుచూపి అసెంబ్లీకి డుమ్మా కొట్టారు. తరగతి గదిలో విద్యార్థులు అల్లరిచేస్తున్నారని.. ఉపాధ్యాయుడు ఆ క్లాసుకు, స్కూలుకు వెళ్ళను అంటే కుదురుతుందా? అసెంబ్లీకి వెళ్ళటం ఇష్టంలేకపోతే రాజీనామా చేయాలి. ప్రజలకు సేవ చేయటానికి ఇంకొకరు వస్తారు, అంతేకాని అసెంబ్లీకి వెళ్ళకుండా సిగ్గువదలి పదవిని పట్టుకుని వేలాడకూడదు. దురదృష్టవశాత్తూ ప్రతిపక్షంలేని అసెంబ్లీని ప్రస్తుతం మనం చూస్తున్నాం. క్రికెట్‌లోలాగా 11 మంది ఎమ్మెల్యేలతో కూడా గేమ్ ఆడి అసెంబ్లీలో సత్తా నిరూపించుకోవచ్చు. అయితే ప్రస్తుత ప్రతిపక్షం ఆ దిశగా ఆలోచించకుండా గైర్హాజరయ్యి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుంది.

**ఎడిటర్:** ఇటీవల ఒక వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. అదేమిటంటే మీరు మరలా గతంలో పని చేసిన పార్టీలోకి పునరాగమనం చేస్తున్నారని!

**జెడి :** ఈ వార్తలు నావరకు కూడా వచ్చాయి. ప్రస్తుత ప్రభుత్వంలో పవన్‌కళ్యాణ్‌గారు సమర్ధవంతంగా తన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కూటమిపరంగా తన పాత్రకు కూడా న్యాయం చేకూర్చుతున్నారు. ఇదే విషయాన్ని నేను పిచ్చాపాటిగా మాట్లాడుతూ పలువురు వద్ద ప్రస్తావించటం జరిగింది. సమర్ధతను ఎక్కడఉన్నా ఒప్పుకోవాలి కదా! అయితే నా ఈ ప్రకటనను పలువురు వేరే కోణంలో అర్థంచేసుకుని ఉండి ఉండవచ్చు. గత ప్రభుత్వంలో కూడా నేను మంచిని ఎత్తిచూపాను, చెడును తూర్పారబట్టాను.. ఇది అంతే. అంతకుమించి ప్రత్యేకత లేదు. ఇక సోషల్ మీడియా గురించి ఒక్కమాటలో చెప్పాలంటే.. ఇంతకు ముందు ఏదైనా గేమ్ జరిగినపుడు ఆటగాళ్ళ ఆటను ప్రేక్షకులు ఆస్వాదించేవారు.. ఇపుడు ప్రేక్షకులే ఆడేస్తున్నారు.



**ఎడిటర్ :** మీడియా తన పాత్రను సమర్ధవంతంగా నిర్వహించడం లేదంటారా?

**జెడి :** ప్రజస్వామ్యానికి నాలుగోస్థంభంలాంటి మీడియా దురదృష్టవశాత్తూ ఏదో ఒక పార్టీకో లేదా ఒక వర్గానికో పనిచేస్తుంది. సమాజంలో ఏదైనా సంఘటన జరిగినపుడు ఆ వార్త మర్నాడు ఏ పేపర్లో ఎలా వస్తుందో సామన్యుడు సైతం ముందే చెప్పేస్తున్నాడు. ఒకే వార్తను ఆయా పేపర్లలో పరస్పర వైరుధ్యంతో ప్రచురిస్తున్నారు. వార్తకు యూనిఫార్మాటీ ఉండటం లేదు. ఇక సోషల్ మీడియా వచ్చాక అందరూ జర్నలిస్టులే, అలాగని జర్నలైజ్ చేస్తూ వీరందరినీ విమర్శించలేం. ప్రతీచోటా మంచి, చెడు ఉన్నట్లే మీడియాలో కూడా మంచివాళ్ళు ఉన్నారు. కాబట్టే ఇంకా వార్తలమీద ప్రజలకు ఆసక్తి తగ్గలేదు.

**ఎడిటర్ :** ఉచిత పథకాల వలన ప్రయోజనం లేదంటారా?

**జెడి :** ఉచిత పథకాలనేవి ఎప్పటినుంచో ఉన్నవే. గత ప్రభుత్వంలో మరింతెక్కువయ్యాయి. ఉచిత పథకాలు ఉన్నప్పటికీ పేదరికం ఎందుకు తగ్గుముఖంపట్టడం లేదనేది ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఈ పథకాల వలన తెల్లరేషన్ కార్డులు తగ్గాలికదా! ఎందుకు తగ్గడం లేదు? రాజకీయాలను సేవాదృక్పథంతో చూడాలి, కాని ప్రజలను మభ్యపరచకూడదు. దురదృష్టవశాత్తూ రాజకీయాలు బిజినస్ అయిపోయాయి. నేను ఇన్నికోట్లు ఎలక్షన్స్‌లో ఖర్చుపెట్టాను కాబట్టి అంతకంత నేను సంపాదించవల్సిందే అనే కోణంలో ప్రజాప్రతినిధులు ఉన్నారు. రాజకీయ పార్టీలు తాము అధికారంలోకి వస్తే పేదరికాన్ని నిర్మూలిస్తామని, దారిద్ర్యపురేఖ దిగువన ఉన్నవాళ్ళను పైకితీసుకొస్తామని మరియు తెల్లరేషన్‌కార్డులు తీసుకొనే పరిస్థితి ప్రజలకు లేకుండా చేస్తామని తమ తమ మేనిఫెస్టోలో పొందుపర్చాలి.. అది సుపరిపాల నంటే..

**ఎడిటర్:** మీ అమూల్యమైన సమయాన్ని మాకు వెచ్చించినందుకు... ధన్యవాదాలు సర్.

**జెడి :** మంచిది..

– తరుణ్‌భాస్కర్, కాపునేస్తం ప్రతినిధి,
హైదరాబాద్, సెల్: 9347062665


JANASENA
PARTY
రాజకీయ నాయకులు సమస్యలమీద రాజకీయం చేస్తారు..
నాయకుడు సమస్యల పరిష్కారం కోసం రాజకీయం చేస్తాడు.
రుద్రప్ప రాజు తన మంత్రిగా చెన్నప్పను నియమిస్తాడు. కొంత సైన్యాన్ని సమకూర్చుకొని అనంతపురం చుట్టూ ప్రక్కలనున్న గ్రామాలకు దగ్గరలో నున్న ఇతర రాజులను కలసి తనకు సహాయం చేయమని కోరతాడు. బందుమీదపల్లె, మరూరు, మర్తాడు, రాప్తాడు, బోగానిదొడ్డి, మల్లెకొండ ఒక్కొకటిగా స్వాధీనం చేసుకుంటూ కొత్తచెఱువు బుక్కపట్టణం వరకు తనరాజ్యాన్ని విస్తరిస్తాడు. బళ్ళారికి దగ్గరలోని "హావళిగి" రాజు అశ్వర్థరాయలు వెయ్యిమంది గుర్రపు రౌతులను తుపాకు మందుగుండు సామాగ్రిని సహాయం చేస్తాడు. అనంతపురం పట్టణ పరిధిలోని శివాలయంలో ఆయన పేరుమీద ఒక దీపస్థంభము నిలుపుతానని 'కొరకల్లు' గ్రామ పరిధిలోని కొన్ని గ్రామాలను అశ్వర్థరాయలకు ఇవ్వడం జరుగుతుంది.

ఈ విషయాలన్ని వేగుల ద్వారా టిప్పు సుల్తాన్‌కు తెలుస్తుంటుంది. బ్రిటీష్‌వారు, హైదరాబాద్ నిజాం, మరాఠాసైన్యాలు మైసూర్‌పై దాడి చేయడానికి పావులు కదుపుతుంటారు. టిప్పుసుల్తాన్ బలహీనపడినాడని తలచి అనంతపురం జిల్లాలోని పాళిగాండ్లు చిన్నచిన్న రాజులు ఎదురుతిరుగడం జరుగుతుంది. వారి సహాయంతో రుద్రప్ప అనంతపురం కోటను ముట్టడిచేస్తాడు. కోటలోని పాలకుడు నిష్కమత్‌ఖాన్, బోయసైన్యం భయంతో టిప్పుసుల్తాన్‌పై వత్తిడి తేవడంతో టిప్పు తన అంగరక్షకులైన గాజాఖాన్, "ముగ్దుంఖాన్" మీర్ మీరాన్ అనేవారుల నాయకత్వంలో అనంతపురం కోటకు రక్షణగా పంపిస్తాడు. టిప్పు సైన్యంతో అనంతపురం కోటకు సమీపంలోని రాప్తాడు, బుక్కరాయసముద్రం దగ్గర పెద్దయుద్ధం 1792 సిఇన జరుగుతుంది. ఆయుద్ధంలో బలిజరుద్రప్ప ఓడిపోవ డంతో అనంతరం చాలామంది బంధీలుగా దొరుకుతారు. వారి చేతులు, కాళ్ళు ఖండించబడతాయి. ఆ యుద్ధంలో రుద్రప్ప చనిపోయాడని, సైన్యం తప్పించారని రెండు రకాలుగా చరిత్రకారులు అభిప్రాయ పడ్డారు. ఏదిఏమైనా.. "అనంతపురం" పట్టణ ప్రజల స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిరూపం బలిజరుద్రప్ప. ❊❊❊

# మియాపూర్‌లో ఘనంగా 'మెగాస్టార్' బర్తడే వేడుకలు



హైదరాబాద్ మియాపూర్‌లో ప్రముఖ రియాల్టర్, కాపుసంఘాల నేత సమ్మెట ప్రసాద్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి 79వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. 70 వసంతాలు పురస్కరించుకుని 70 కేజీల కేక్‌ను కట్‌చేస్తూ కార్యక్రమం ప్రారంభించారు. ఈ వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జి రవికుమార్ యాదవ్, కాపుసంఘాల రాష్ట్ర నాయకులు అరవా రామకృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ అడపా దుర్గ, ఆకుల ప్రసాద్‌తోపాటు పలువురు పాల్గొన్నారు. ఏడు వసంతాల ఎవరెస్ట్ శిఖరం మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తిదాయకమైన జీవితం, కఠోరశ్రమ, సేవారంగంలో ఆయనకృషిని ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రస్తుతించారు. -మా ప్రతినిధి, హైదరాబాద్

# చిరంజీవి జాతీయ రాజకీయాలలోకి రావాలి!



-యేపుగంటి ఏడుకొండలు,
సీనియర్ అడ్వకేట్, కాలమిస్ట్
రాజోలు, కోనసీమ జిల్లా
సెల్: 7396166341

విశ్వంభర రిలీజ్ తరువాత మెగాస్టార్ చిరంజీవి మళ్లీ క్రియాశీలక రాజకీయాలలోని వచ్చి, బిజెపిలో చేరితో బాగుంటుంది. తమ్ముడు పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ప్రాంతీయ రాజకీయాలలో జనసేనపార్టీ ద్వారా, కూటమిలో చక్రం తిప్పుతున్నారు. అన్న మెగాస్టార్ జాతీయ రాజకీయాలలో వుంటే బాగుంటుందని చిరంజీవి అభిమానులు కోరుకుంటున్నారు. 2009లో ఏర్పడిన ప్రజారాజ్యం పార్టీ ద్వారా చిరంజీవి ఉమ్మడి ఏపిలో రాజకీయాలలో ప్రవేశించారు. 2009లో ఎన్నికలలో 18 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకోవడమే కాకుండా, పార్టీకి 70 లక్షల ఓట్లు 26% పైన ఓటు బ్యాంక్ తెచ్చారు. గెలిచినస్థానాల్లో 40 వేలు పైబడిఓటు బ్యాంక్ వచ్చింది. సగం సీట్లలో రెండవస్థానంలో కొన్ని చోట్ల మూడవస్థానంలో నిలిచింది. ఎందరికో రాజకీయ భవిష్యత్ ఇచ్చింది పిఆర్పిపార్టీ.



**బురద రాజకీయాలు :**

అయితే చిరంజీవి బురద రాజకీయాలకు దూరంగా ఉండాలని భావించారు. తను నమ్మిన వారు తనను మోసం చేయడంతో పైగా బురద జల్లడంతో విరక్తి చెంది, పిఆర్పి పార్టీని అప్పటి కాంగ్రెస్‌లో విలీనం చేసి క్రియాశీలక రాజకీయాల నుండి ఆయన తప్పుకున్నారు. సామాజిక న్యాయం సిద్ధాంతంతో వచ్చిన పార్టీ పిఆర్పీ పార్టీ. పార్టీ నిలదొక్కుకోకుండా కుట్రలు చేశారు. పెయిడ్ ఆర్టిస్టులనుపెట్టి టివిలలో కూర్చోబెట్టి బురదజల్లారు. ఎన్నో రకాలుగా పార్టీపై చెడు ప్రచారం చేశారు. అణిచివేయాలని చూశారు.

రాజ్యసభ సభ్యుడుగా కేంద్రమంత్రిగా నిజాయితీగా పనిచేసిన అనుభవం వుంది చిరంజీవికి. సున్నిత మనస్కులు ఆయన. తనను తిట్టిన వారిని కూడా తిరిగి ఒక మాట అనలేరు అంత సౌమ్యులు.. క్షమిస్తారు. సమాజసేవకు ఆయన ప్రతిరూపం. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు అందుకున్నారు. నేటికి ఆయన సమాజసేవ చేస్తున్నారు. ఎందరికో స్ఫూర్తి ప్రధాత ఆయన. తనను ఎందరు ఎన్ని విమర్శలు చేసినా, తిరిగి ఆయన ఒక విమర్శ కూడా ఆయన చేయరు. అంత స్వచ్ఛమైన మనిషి. సున్నితమనస్కులు. క్షమా, దానం, సేవా, పరోపకార గుణాలు, ప్రేమగుణాలు, నిజాయితీ, శాంతి స్వభావం కలవారు. శత్రువులను కూడా ప్రేమించే, గౌరవించేటంతటి మనిషి ఆయన, శత్రువులకు కూడా ఉపకారం చేసేవారు. చిరంజీవి అజాత శత్రువు అందరివాడు. సినిమా ఇండస్ట్రీలో ఆయన లెజెండ్. తన సంపాదనలో ఎక్కువ భాగం సమాజసేవకు ఖర్చు చేస్తారు. మచ్చలేని మనిషి. సేవ తప్ప బురద రాజకీయాలు తెలియని స్వచ్ఛమైన మనిషి ఆయన ప్రజారాజ్యం ద్వారా తిరుపతి ఎమ్మెల్యేగా కూడా నెగ్గినారు. అసెంబ్లీకి వెళ్ళారు. రాజ్యసభ సభ్యుడుగా పార్లమెంటుకు వెళ్ళారు. కేంద్రమంత్రిగా చేశారు. ఎక్కడా అవినీతి మరకలేదు ఆయనపై. అప్పటి బురద రాజకీయాలకు విసుగుచెంది, వ్యక్తి గత దూషణలకు బాధపడి ఆయన క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకున్నారు అంతే..

అయితే ఆయన కమ్మ, రెడ్డి, కాంగ్రెస్ రాజకీయాలకు, కుయుక్తులకు మోసపోయారు, బలైనారని చెప్పవచ్చును. అప్పటిలో ఆయన చుట్టూ వున్న వారే ఆయనను ముంచారు అని కూడా చెప్పొచ్చును. అప్పటి దుష్ట రాజకీయాలను ఆయన తట్టుకోలేకపోయారు. కమ్మ, రెడ్డి, కాంగ్రెస్‌వారు ఆయన వుంటే తమకు కష్టం అని, ఆయన రాజకీయాల నుండి వెళ్ళిపోవాలని దుష్టులు అందరూ బురద నీచరాజకీయాలు చేశారు. ఆ తర్వాత ప్రాంతీయంగా రాజకీయాలలో ఆయనలేని లోటును తమ్ముడు పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ గారు పూరించారు. ఎప్పటికైనా తమ్ముడు తన అన్న ఆశయాలు సాధిస్తాడు. ప్రాంతీయ రాజకీయాలలో పవర్‌స్టార్ హీరో ఎప్పటికైనా సిఎం అవుతారు. ఇందులో తిరుగు లేదు.

అయితే చిరంజీవిగారికి గవర్నర్ పదవి ఇస్తున్నారు, ఉపరాష్ట్రపతి పదవి ఇస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తున్నది. ఇపుడు జాతీయ రాజకీయాలలో ప్రవేశానికి ఇదే మంచితరుణం. విశ్వంభర కూడా రిలీజ్ అయితే బిజెపికి మరింత దగ్గర కావచ్చును. సినిమా హిందు ధర్మంపై, హిందూ దేవుళ్ళ గొప్పదనంపై, సృష్టికర్తపై, విశ్వంభరుడు అయిన పరమేశ్వరుడుపై తీసిన కథగా తెలుస్తున్నది. బిజెపి ద్వారా జాతీయ రాజకీయాలలో చేరితే బాగుంటుందని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు. ఇపుడువున్న నేతలలో చాలామంది ప్రజారాజ్యం ద్వారా రాజకీయ అరంగ్రేటం చేసినవారే. వారే రాణిస్తున్నారు. చిరంజీవి ఎందుకు రాణించరు? తప్పకుండా చిరంజీవి కూడా రాజకీయాలలో రాణిస్తారు. మరో ప్రయత్నం జాతీయ రాజకీయాలలో చేరి చేస్తే బాగుంటుంది. సేవా దృక్పథం వుంటే చాలు ఇవన్నీ మెగాస్టార్‌లో పుష్కలంగా వున్నాయి. ఆయనను జాతీయ స్థాయిలో ఉన్నతపదవిలో చూడాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

తమ్ముడు ప్రాంతీయ రాజకీయాలలో హీరో.. అన్న జాతీయ రాజకీయాలలో చేరితే జాతీయ నాయకుడిగా దేశసేవ బిజెపి ద్వారా చేయవచ్చును. అల్రెడీ తమ్ముడు సనాతన ధర్మ పరిరక్షణ చేస్తున్నాడు.

జాతీయ రాజకీయాలలో చేరడంపై, పవన్‌తో చర్చించి, అభిమానులతో చర్చించి, మేథోమథనం చేసి, చిరంజీవి మళ్ళీ జాతీయ రాజకీయాలలో చేరితే ఈసారి రాణించడం సులువు అవుతుంది. ఎందుకంటే ఆయనకు రాజకీయాలలో అనుభవం పరిణితి వచ్చి ఉంటుంది. మోడిగారితో కలసి ఒకే వేదికపై ఆయనను, ఆయన తమ్ముడిని చూస్తుంటే ముచ్చట వేసింది. ఆయన సినిమాలు చేస్తూనే, జాతీయ రాజకీయాలలో ప్రవేశించడానికి ఇదే మంచి తరుణం.

జై చిరంజీవి జై పవర్‌స్టార్

# దసరా నుంచి జనసేన "త్రిశూల వ్యూహం"




పార్టీకోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతికార్యకర్తకు గుర్తింపు.. భవిష్యత్తుతరాలకు బలమైన నాయకత్వం అందించే వ్యూహం.. నిరంతరం పార్టీకోసం పనిచేసే వారికి భద్రత అనే మూడు అంశాల ప్రాతిపదికిన 'త్రిశూల్ వ్యూహం' రూపొందిస్తున్నామని, దీన్ని దసరా నుంచి అమలు చేసేందుకు పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా మని, ఈ త్రిశూలే వ్యూహం ద్వారా జనసేన పార్టీలో సరికొత్త అధ్యాయం మొదలు కాబోతుందని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్‌కళ్యాణ్‌గారు స్పష్టం చేశారు. అందుకోసం ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహాన్ని సిద్ధం చేసినట్టు స్పష్టం చేశారు. శక్తి, ధర్మం, రహస్యాలకు ప్రతీకగా నిలిచే పరమశివుడి త్రిశూలం మాదిరిగా ప్రతి క్రియాశీలక సభ్యుడికి జనసేన పార్టీ గుర్తింపు, నాయకత్వం, భద్రత కల్పిస్తుందని తెలిపారు. పార్టీలో సభ్యులుగా మొదలు పెట్టే, పార్టీ ప్రస్థానంలో నిబద్ధత, నిజాయితీతో భాగస్వామ్యమయ్యే ప్రతి జనసైనికుడు, వీరమహిళ శక్తివంతమైన నాయకుడిగా ఎదిగే పరిణామక్రమమే మన దిశ.. మన త్రిశూల్.. మన జనసేన.. అని చెప్పారు.

ఇటీవల విశాఖపట్నం వేదికగా "సేనతో సేనాని" జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో శ్రీ పవన్‌కళ్యాణ్‌గారు పాల్గొని పార్టీ క్రియాశీల కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్‌కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకునే కార్యకర్తలు కిందిస్థాయిలోనే ఉండిపోకూడదు. వారివారి సామర్థ్యాన్ని బట్టి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలన్నది నా తదుపరి రోడ్‌మ్యాప్. కింది స్థాయి నుంచి నాయకులు రావాలి. అందుకోసం ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహం తయారు చేశాం. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగంగా ఈ వ్యూహం అమలవుతుంది. త్రిశూల్ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ కోసం పనిచేయాలన్న ఆలోచన ఉన్న ప్రతి క్రియాశీలక సభ్యుడికి ప్రత్యేక మెంబర్‌షిప్ ఐడి ఇస్తాం. ప్రతి క్రియాశీలక సభ్యుడు/సభ్యురాలు క్రేంద్ర కార్యాలయానికి అనుసంధానంగా పనిచేసే విధంగా ఒక వ్యవస్థని ఏర్పాటు చేస్తాం. గ్రామ, వార్డు, నియోజకవర్గ, పార్లమెంటు, జిల్లా, రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బలమైన నాయకులు కావాలనుకునే వారి కోసం నేను రోడ్ మ్యాప్ సిద్ధం చేశాను.

**నాయకత్వం అంటే పదవి కాదు**

మెంబర్‌షిప్ టూ లీడర్‌షిప్ మార్గమే మ విధానం. నాయకత్వం పదవి కాదు.. సేవతో, పోరాటాలతో సంపాదించే గౌరవం. అది బాధ్యతతో కూడుకున్నది. పదవుల కోసం కాకుండా ప్రజల పట్ల అంకితభావంతో ముందుకు వచ్చినవారే నాయకులు అవుతారు. దానికి మార్గం నేను వేస్తున్నాను. క్షేత్రస్థాయి కార్యకర్తలను మెంబర్‌షిప్ టూ లీడర్‌షిప మార్గంలో తీర్చిదిద్దాలి. సామర్థ్యం ఉన్న కార్యకర్తలను గుర్తించాలి. కొత్తదనం నాయకులను తయారు చేయాలి. అందుకోసం ప్రతి కార్యకర్తని నిబద్ధత గల నాయకలుగా తీర్చిదిద్దే ఖచ్చితమైన వ్యవస్థని నిర్మించబోతున్నాం. నాయకత్వ శిక్షణ కార్యక్రమాలు, సైద్ధాంతిక శిక్షణ శిబిరాల ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేసే అందరినీ ప్రభావంతమైన నాయకులుగా తయారుచేసే బాధ్యత మేము తీసుకుంటాం.

**పాలనతోపాటు పార్టీకి రోజుకు నాలుగు గంటలు కేటాయిస్తా**

మారుమూల గ్రామాల్లో ఉన్న యువతను నాయకులుగా తీర్చిదిద్దే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు, సాధారణంగా చేసే సభ్యత్వ నమోదు ప్రక్రియను కూడా ఆపించేశా. ఇక మీదట పాలనాపరమైన బాధ్యతలు చూస్తూనే, ప్రతీరోజు పార్టీకోసం నాలుగు గంటలు కేటాయిస్తా. పాలనాపరమైన బాధ్యతలు విస్మరించకుండా ఆదివారం, సెలవు దినాలు వాడుకుంటూ 2029 నాటికి మంచి బలమైన నాయకులను తయారుచేస్తా. తెలంగాణ జనసేన శ్రేణులకు ఎంతో పోరాటశక్తి ఉంది. జనసేన భావజాలంతో మీరంతా బలపడండి. పవన్‌కళ్యాణ్ ఎలా నిలబడి బలపడ్డాడో చెబుతాను అదే మీరు పాటించండి. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా ఇలా ఏ రాష్ట్రంలో ఉన్నవారికైనా ఇది వర్తిస్తుంది.

**స్వతంత్ర ఆలోచన శక్తితో పనిచేసే ఆడపడుచులు కావాలి**

ప్రతి క్రియాశీలక వాలంటీర్ తన ప్రయాణాన్ని మీ నియోజకవర్గం, స్థానిక కమిటీస్థాయిలో ప్రారంభించాలి. పార్టీ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించడం ద్వారా మీ నిజమైన ఎదుగుదల మొదలవుతుంది. ఇక మీదట ఆడపడుచుల్ని పక్కన ఉండమని చెప్పడానికి కుదరదు. ఆడపడుచులకు 33 శాతం రిజర్వేషన్ అని చెప్పాం. తెలంగాణలో శ్రీమతి కావ్య, శ్రీమతి శిరీష లాంటి బలమైన భావజాలం కలిగిన మహిళా కార్యకర్తలు రావాలి. పార్టీపరంగా మహిళల కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తాం. పాలనలో భర్తచాటుగా ఉంటూ సంతకాలు పెట్టే మహిళలు కాకుండా,

స్వతంత్రంగా ఆలోచించి ముందుకు సాగే ఆడపడుచులను తయారు చేసే బాధ్యత, నాయకత్వం పెంపొదించే శిక్షణ ఇస్తాం. సమర్థుడైన ప్రతి క్రియాశీలక సభ్యుడికి పార్టీ నిర్మాణంలో ఎదగడానికి బలమైన మార్గం రూపొందిస్తున్నాం. సభ్యత్వంతో ప్రారంభించి పనిచేస్తాను అనే వారిని వాలంటీర్, నియోజకవర్గ కో ఆర్డినేటర్, జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ, సెంట్రల్ లీడర్‌షిప్ వరకు ఎదిగే అవకాశం ఇస్తాం. క్షేత్రస్థాయి నుంచి కేంద్ర నాయకత్వం వరకు ఎవరికైనా అవకాశాలు త్రిశూల్ ద్వారా కల్పిస్తాం.

**పార్టీ విభాగాలపైనా దృష్టిపెడతాను**

జనసేన పార్టీ వివిధ రంగాల విభాగాలపైన ఇప్పటివరకు దృష్టి పెట్టలేదు. అయితే ఇక మీదట కార్మిక, కర్షక విభాగాలతోపాటు ముఖ్యమైన విభాగాల నిర్మాణంపైనా దృష్టిపెడతాను. ఆయా విభాగాల్లో కీలకమైన వ్యక్తులను తీసుకొచ్చేలా ప్రయత్నం చేస్తాం. అలాగే త్రిశూల్ వ్యూహంలో భాగంగా క్రియాశీల కార్యకర్తలు రంగాల వారీగా తమకు ఆసక్తి ఉన్న విభాగాల్లో పనిచేయాలనుకుంటే, వారి అభిప్రాయం తెలుసుకొని ప్రోత్సహిస్తాము. ఆయా రంగాల్లోని అంశాలపై పూర్తి శిక్షణ, అధ్యయన, విజ్ఞానం, విషయ పరిజ్ఞానం పెంపొందించుకునేలా చూస్తాం. క్రమశిక్షణ, నిబద్ధత చూపిన కార్యకర్తలను ముందుగా గుర్తిస్తాం. తదుపరి పార్టీ వారిని ముందుకు తీసుకువెళ్తుంది. మొదట నేను జనసేనలో ఒక వ్యవస్థను నిర్మిస్తాను. తర్వాత ఆ వ్యవస్థ పార్టీని ముందుకు తీసుకువెళ్తుంది. మన కార్యకర్తల భద్రత కోసం ఇప్పటికే ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. భారతదేశంలో ఒక రాజకీయ పార్టీగా 2020లో ఈ భీమాను తీసుకొచ్చాం. అది ఒక మీదట కూడా ముందుకు సాగుతుంది. రాజకీయాలు వ్యాపారం కాదు. డబ్బు సంపాదించేందుకు మార్గం అంతకంటే కాదు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఏదో ఒకటి చేయాలన్న తపన ఉన్న వారి కోసమే నా వెతుకులాట. అలాంటివాళ్ళు నాకు కావాలి. రాజకీయాల్లో కులం, మతం, ప్రాంతం, రంగు పులిమి లబ్ది పొందే పరిస్థితులు ఉండకూడదు. నేను కులం కోసం ప్రయాణం సాగిస్తే కుల నాయకుడిగా మిగిలి పోయేవాడిని. నేను జాషువా విశ్వనరుడు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చాను.

**సైద్దాంతిక బలమే జనసేనను జాతీయ పార్టీ స్థాయికి తీసుకెళ్తుంది**

జనసేనలో చేరతామని ఈ మధ్య తమిళనాడు నుంచి కొంత మంది వచ్చారు. మహారాష్ట్రలోని లతూరి, షోలాపూర్, ఒడిశాల నుంచి కూడా వచ్చిపార్టీలో చేరతామంటున్నారు. మీరు బలంగా నిలబాడలంటే ముందుగా సమస్యలపై పోరాటం చేయాలి. దశాబ్ద కాలం తర్వాత ఈ రోజున నేను ఇంతమంది ఎమ్మెల్యేలతో వచ్చా. ఏ రాష్ట్రం అయినా భవిష్యత్తులో ఆ స్థాయికి వెళ్లాలి అంటే ముందుగా పోరాటం చేయాలి. మీకు అవసరం అయిన సైద్దాంతిక బలం, వనరులు మాత్రమే నేను సమకూర్చగలను. మీకు మానసిక స్థిరత్వం, స్థైర్యం ఉంటే సిద్ధాంతాలను నమ్మి ముందుకు వెళితే ఒక రోజున జనసేన జాతీయ పార్టీ స్థాయికి వెళ్తుంది. అది మనమంతా కలసి నిలబడితే అవుతుంది. ప్రతి ఒక్కరు పదవి, అధికారం అన్న ఆలోచన మాని మన దేశం, మన మూలాలను పరిరక్షించుకోవాలన్న భావన పెంపొందించుకోవాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే త్రిశూల్ ప్రోగ్రాం పెట్టాం.

**పుష్కరకాలం.. ఎన్నో అవరోధాలు**

సగటు మనిషి కోపం, ఆవేశం, ఆక్రోశాల నుంచి జనసేన పార్టీ పురుడుపోసుకుంది. జనసేన పార్టీ ఏర్పడి వచ్చే ఏడాది మార్చి 14 నాటికి పుష్కరకాలం పూర్తవుతుంది. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. కుటుంబానికి సమయం కేటాయించ లేకపోయాను. సినిమాలపై దృష్టి సాధించలేకపోయాను. కానీ సమాజం, దేశంపై ఏనాడూ ప్రేమతగ్గలేదు. దాని ఫలితంగానే దేశ రాజకీయ చరిత్రలో ఎవరూ సాధించలేని విధంగా 100 శాతం స్ట్రైక్ రేట్‌తో 2024 సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించాం. 2014లో 150 మందితో మొదలైన జనసేన పార్టీ ప్రయాణం నేడు 12 లక్షల పైచిలుకు క్రియాశీల కార్యకర్తలకు చేరింది. పార్టీ భావజాలాన్ని నమ్మి నాతోపాటు దశాబ్ద కాలంపాటు ప్రయాణం చేసిన జనసైనికులు, వీరమహిళలే రియల్‌హీరోస్. వాళ్ల పోరాటం ఫలితంగానే 21 మంది శాసనసభస్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో మన విజయం సాధించా.

**జన సైనికులు, వీర మహిళలే అన్ సంగ్ హీరోస్**

పోరాటాల పురిటిగడ్డ తెలంగాణలో జనసేన పార్టీ ప్రయాణం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్‌లో నిలదొక్కుకున్నాం. ఈ ప్రయాణంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. పార్టీ ప్రారంభించిన మొదటిరోజు ఏ ఉద్వేగంతో ఉన్నానో.. ఈ రోజుకు అదే ఉద్వేగంతో ఉన్నాను. దశాబ్దకాల ప్రయాణంలో ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయి. తగిలిన ప్రతి దెబ్బకు రాటుదేలాను తప్ప విశ్వాసం కోల్పోలేదు, నడక తడబడలేదు. తగిలిన ప్రతి దెబ్బ నన్ను మరింత బలవంతుడిని చేసింది. ఈ ప్రయాణంలో నాతోపాటు నిలబడిన మీరంతా అన్ సంగ్ హీరోస్. నిజాయితీతో భవిష్యత్తు గమనాన్నే మార్చొచ్చు అని మీరంతా నిరూపించారు. యుద్ధరంగంలో కాలం, సహనమే బలమైన ఆయుధాలు. అలాంటి సహనాన్ని గుండెల్లో పెట్టుకున్న రియల్ హీరోస్ జనసైనికులు, వీరమహిళలు.

**ఆరోజు నేను తీసుకున్న నిర్ణం సరైనదే**

జనసేన పార్టీ జాతి ఆశలను ముందుకు తీసుకెళ్లే పార్టీ. ఈ పార్టీ గురించి ఒక రోజు దేశమంతా మాట్లాడుకోవాలని కలలు కన్నాను. అది నిజమైనందుకు గర్వపడుతున్నాను. బంగారం లాంటి భవిష్యత్తు వదిలేసే రాజకీయాల్లోకి ఎందుకు వెళ్ళానని నాకు ఏనాడు అనిపించలేదు. ఉద్దానం కిడ్నీ బాధితులకు అండగా నిలబడినప్పుడు, గిరి శిఖర గ్రామాలకు రోడ్డు వేస్తున్నప్పుడు వారి కళ్లల్లో ఆనందం చూసి నా నిర్ణయం సరైనదే అనిపించింది. జనసేన పార్టీ ఉనికి లేకపోయినా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒడిస్సా రాష్ట్రాల నుంచి ప్రజలు తరలవచ్చి మేము కూడా జనసేనలో భాగస్వాములు అవుతాం అని అడుగుతున్నారు. వారందరికీ హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నాను. (సశేషం)

**(గౌరవ శాసనమండలి సభ్యులు డా॥ పి.హరిప్రసాద్‌గారి సౌజన్యంతో...)**

# సత్యసాగర మాణిక్యాంబ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ

ఇటీవల వనస్థలిపురం హైదరాబాద్ కాపుభవన్‌లో బొలిశెట్టి నరసింహ రావు స్థాపించిన సత్యమాంబ ఛారిటబుల్ ట్రస్టు, కాపుపేద విద్యార్థులకు ఉచిత ఉపకారవేతనం **2025** సంవత్సరానికి ఒక్కొకరికి పదివేల రూపాయల చొప్పున మరియు కాపు వితంతువులకు నెలకు వేయి రూపాయల చొప్పున



(వనస్థలిపురం కాపు సంఘం సౌజన్యంతో) అందించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన గౌరవనీయులైన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు గారి చేతులమీదుగా చెక్కులు పంపిణీ చేసారు. మొదటగా ప్రసంగించిన గౌరవనీయులైన కె.వి.కె.రావు ప్రముఖ విద్యావేత్త,



సెయింట్ మేరిస్ ఇంజనీరింగ్ కళాశాల అధినేత కాపు సంఘం సభ్యులకు వరాలు ప్రకటించారు. కాపులకు వెన్నుదన్నుగా వుంటానని చెప్పారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కాపులకు ఏ అవసరం వచ్చిన కాపు కుటుంబ సభ్యునిగా భావించి పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమమునకు పున్నయ్య, నారాయణలు పరిచయ వక్తలుగా వ్యవహరించగా వనస్థలిపురం కాపు సంఘం అధ్యక్షులు ఐ. శివకోటేశ్వరరావు అధ్యక్షత వహించగా అధిక




సంఖ్యలో కాపు సంఘీయులు హాజరై విజయవంతం చేశారు. తదనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మాంసాహార విందు భోజనం అందరూ చేశారు. వెంకటసాయి ప్రసాద్ కోటిపల్లి సమాజ సేవకుడు, కాపు సంఘం, మెగా అభిమానులు సంఘం జనసేన పార్టీ ఎల్.బి.నగర్ నియోజకవర్గం హాజరై అభినందనలు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఐఎస్. కోటేశ్వరరావు, సుబ్బరాయన్ పాలంకి (జనరల్ సెక్రటరీ, సత్యసాగర మాణిక్యాంబ ఛారిటబుల్ ట్రస్ట్), పున్నయ్య (వనస్థలిపురం కాపుసంఘం సెక్రటరీ), అరవింద్‌రెడ్డి (బి.ఆర్.ఎస్ లీడర్), రామారావు దేగల,



తాతాజీ శిరిగినీడి, శ్రీను రుద్ర, బాబి మేడిద, వెంకటేశ్వర్లు తోట (మాజీ కౌన్సిలర్), కాశిపతి నాయుడు (కాపు సంఘం), టి. నాగభూషణం, సిద్ధయ్యనాయుడు ఆకుల (ఫౌండర్ & మెంబర్, కె.టి.బి.ఓ, వనస్థలిపురం), మారేశ్వరరావు, లేళ్ళ అంజిప్రసాద్ (మాజీ ఛైర్మన్, కాపు సంఘం, వనస్థలిపురం) తదితరులు పాల్గొన్నారు.

– మాప్రతినిధి, హైదరాబాద్













# GBH RAIL SERVICES PRIVATE LIMITED

# 89/39, HMT Main Road, Gokula, 1st Stage, Yeshwanthpur,
BENGALURU - 560 054, Karnataka, Tel : 080 - 421 14256

# Plot No.8, H.No. 16-3-1/3,
Sardar Patel Nagar, Piller No. 690A, JNTU Metro Station,
Kukatpally, HYDERABAD - 500 085.

gbalaji@gbhrail.com / info@gbhrail.com, www.gbhrail.com






150 - 1000 Engineers
30+ Companies - 100+ Companies

## GURRAMKONDA BALAJI

Director - CEO
+ 91 90084 04232

GBH Rail
Global Experience with Local Expertise




**GBH Rail produced 1000+ Signaling Engineers in India and spread across globe.**

- ECE, EEE కోర్సు పూర్తయిన ఇంజనీర్లకు ఉద్యోగాలు
- ప్రపంచ దేశాలలో సర్వీస్ చేయుచున్న ఇంజనీర్లు
- ప్రారంభ వేతనం : రూ.3 లక్షల నుండి రూ.6 లక్షల వరకు
- రైల్వేలో కూడా ప్రపంచ దేశాలలో అవకాశాలు
- అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, యూరోప్ దేశాలలో ఉద్యోగాలు

# ఇంజనీరింగ్ యువతకు రైల్వే సిగ్నలింగ్‌లో ఉపాధి కల్పిస్తున్న గుర్రంకొండ బాలాజీ

ఏ బ్రాంచ్‌లో ఇంజనీరింగ్ పూర్తిచేసినా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వైపే యువత ఎక్కువ మక్కువ చూపుతున్న రోజులివి. ఎలక్ట్రానిక్స్, టెలీ కమ్యూనికేషన్స్‌లో ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకు రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో ఉన్న విస్తృత అవకాశాల గురించి పెద్దగా అవగాహన ఉండటం లేదు. 15 ఏళ్ళ తన ఉద్యోగ ప్రస్థానంలో ఇదే విషయాన్ని గమనించిన గుర్రంకొండ బాలాజీ భావి ఇంజనీరింగ్ విద్యార్థుల్ని ఈ దిశగా మరల్చేందుకు శిక్షణాసంస్థను నెలకొల్పారు. జిబిహెచ్ రైల్ సర్వీసెస్ ప్ర.లి. స్థాపించిన అనతి కాలంలోనే 150కి పైగా విద్యార్థులకు 30 కంపెనీల్లో 10 దేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించారు. తాను కేవలం ఉద్యోగిగా మిగిలిపోకుండా ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్న రంగంలో నిరుద్యోగులకు అవకాశాలు కల్పించడంతో పాటు ఎంట్రెప్రెన్యూర్‌గా ఎదగాలన్నతన కోరిక నెరవేరడం ఎంతో సంతృప్తినిస్తుందంటారు బాలాజీ. విజయవంతమైన ఆయన సంస్థాగత ప్రయాణం గురించి ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్ర : మీ సంస్థ గురించి చెప్పండి బాలాజీ గారు.

జ : 2016వ సంవత్సరం జూన్ నెలలో కేవలం ఇద్దరితో ప్రారంభమైంది ఆ జిబిహెచ్ రైల్ సర్వీసెస్ ప్ర.లి. భారతదేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ రైల్వే అని మనకు తెలుసు. ఆ వ్యవస్థ మొత్తం సిగ్నలింగ్ & టెలీకమ్యూనికేషన్ వ్యవస్థ ఆధారంగానే నడుపబడుతుంది. అంతటి ప్రాముఖ్యత కలిగిన రైల్వే సిగ్నలింగ్‌లో యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కూడా కల్పించడం మా జిబిహెచ్ సంస్థ లక్ష్యం. ఇప్పటివరకూ 150 మందికి పైగా ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించి ఓ పెద్ద వ్యవస్థగా ఎదిగింది.

ప్ర : మీ వద్ద శిక్షణ పొందాలంటే కావాల్సిన అర్హతలేంటి?

జ : బిటెక్ ఇంజనీరింగ్‌లో ఇసిఇ, ఇఇఇ చదివిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ కోర్సుకు అర్హులు. 1. రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థ నిర్వహణ 2 రైల్వే లైన్ విద్యుదీకరణ 3. రైల్ ట్రాక్ నిర్మాణం వంటి మూడు విభాగాల్లో మేము శిక్షణ ఇస్తాం.

ప్ర : శిక్షణ ఇవ్వడానికి మీకున్న అర్హతలేమిటి?

జ : నేను ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో డిప్లమో మరియు ఎంబిఎ చేశాను. అంతకంటే రైల్వే సిగ్నలింగ్ డిజైన్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో నాకు 15 ఏళ్ళకు పైగా పనిచేసిన అనుభవం ఉంది. ఉద్యోగానుభవంలో నేను ఎన్నో సంస్థలతో కలిసి పనిచేశాను. ఎన్నో సెమినార్లకు హాజరయ్యాను. ఆ అనుభవంతోనే రైల్వే సిగ్నలింగ్‌లో ఉన్న ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. అలాగే మావద్ద జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పనిచేసిన టెక్నోక్రాట్స్ శిక్షణలో భాగస్వాములై ఉన్నారు.

ప్ర : మీవద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ఎక్కడ ఉద్యోగాలు పొందారు?

జ : ఇప్పటివరకు మావద్ద 10 రాష్ట్రాల నుండి 150 మంది వరకు విద్యార్థులు శిక్షణ మరియు ఉపాధి పొందియున్నారు. ఆల్‌స్టామ్, సీమెన్స్, క్విస్ట్‌గ్లోబల్, ఎల్ & టి, సైన్‌ట్, ఆర్కటైస్, ఆర్.వి.ఎన్.ఎల్., రాంస్, టెక్ మహీంద్ర, ఆల్‌కిన్స్, కాప్ జెమిని, బొంబార్ డియర్, హెచ్‌సిఎల్, నిస్సాన్, క్వార్రీ, ఎన్.వి.వి., ఆర్.వి.అసోసియేట్స్, జి.ఎం.డి.ఆర్., ఓ.ఎస్.ఎస్. గ్లోబల్, ఎంజామ్ వంటి 30కి పైగా సంస్థలలో 10కి పైగా దేశాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇదంతా రెండేళ్ళ కాలంలోనే జరగడం మాకు భవిష్యత్తుపై ఎంతో నమ్మకం కలిగింది.

ప్ర : ఇంజనీరింగ్ చదువుకున్న విద్యార్థులకు మీరిచ్చే సందేశం?

జ : విద్యార్థులు ఇంజనీరింగ్‌లో జాయిన్ అయినప్పడే వారికి అభిరుచి ఉన్న బ్రాంచిని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుంది. అంతేకాదు ఆ బ్రాంచిలో ఇంజనీరింగ్ పూర్తిచేస్తే ఏఏ రంగాల్లో ఉద్యోగావకాశాలు ఉన్నాయో కూడా క్షుణ్ణంగా ఇంజనీరింగ్‌లో జాయిన్ అయ్యే సమయంలో తెలుసుకోవాలి. కానీ నేడు విద్యార్థులు ఏదో ఒక బ్రాంచిలో ఇంజనీరింగ్ పూర్తి చేసేసి, మరేదో సంబంధం లేని ఉద్యోగంలో స్థిరపడిపోతున్నారు. దీనివల్ల వారు చదువుకున్న విద్య నిరుపయోగంగా మారుతుంది. అందుకని అందరూ సాఫ్ట్‌వేర్ అంటూ మూస ధోరణిలో కాకుండా ఇతరత్రా అవకాశాలపై దృష్టి సారిస్తే మంచిది.

ప్ర : మీవద్ద శిక్షణ పొంది ఉద్యోగం పొందిన విద్యార్థుల భవిష్యత్తు ఎలా ఉండబోతుంది?

జ : భారతదేశంలోనే అతిపెద్ద రవాణా వ్యవస్థ రైల్వేస్. ఇది మరింత విస్తృతంగా త్వరితంగా విస్తరిస్తోంది. ఈ వ్యవస్థ మొత్తం సిగ్నలింగ్, టెలీ కమ్యూనికేషన ఆధారంగానే నడుస్తుంది. ఆ టెక్నాలజీ కూడా ఎప్పటికప్పుడు మెరుగవుతూ కొత్త పుంతలు తొక్కుతోంది. అభివృద్ధి చెందిన దేశాల నుండి కూడా సిగ్నలింగ్ టెక్నాలజీని భారత రైల్వేస్ దిగుమతి చేసుకుంటోంది. కాబట్టి ఇప్పుడు ఉద్యోగంలో చేరినవారు ఎప్పటికప్పుడు టెక్నాలజీతో అప్‌డేట్ అవుతూ ప్రతిభ కనబరిస్తే వారి భవిష్యత్తుకు తిరుగుండదు.

ప్ర మీ సంస్థ లక్ష్యాలేమిటి?

ప్రస్తుతం రైల్వే సిగ్నలింగ్‌లో ఇంకా మరింతమంది నిపుణుల్ని తయారుచేసి వారిని ఉన్నత ఉద్యోగంలో చేర్చడమే మా లక్ష్యంగా పనిచేస్తున్నాం. కనీసం ఓ లక్ష మందికి ఉద్యోగాలిప్పించాలని సంకల్పంగా పెట్టుకున్నాం. భవిష్యత్తులో డిఫెన్స్ ఇంజనీరింగ్‌లో శిక్షణ ఇచ్చేలా విస్తరించాలని ప్రణాళిక చేస్తున్నాం.

# కీ.శే. రంకిరెడ్డి విశ్వనాథం క్రీడా ప్రాంగణంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్



అర్జున్ అవార్డు గ్రహీత రంకిరెడ్డి సాత్విక్
(S/o. రంకిరెడ్డి కాశీ విశ్వనాథం గారు)








79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ స్కై లైన్ బ్యాట్మెంటన్ ఇండోర్ కోర్టులో రంకిరెడ్డి విశ్వనాథం గారు క్రీడా ప్రాంగణంలో సీకే నాయుడు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మెంబర్ అఫ్ పార్లమెంట్ వద్దిరాజు రవిచంద్ర గారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ గారు మరియు సుప్రజా గ్రూప్ ఆఫ్ మేనేజింగ్ డైరెక్టర్ టి. ప్రవీణ్ కుమార్ గారు, కాంగ్రెస్ యువ నాయకులు మిరియాల ప్రీతమ్ గారు, సత్య గ్రూప్ ఆఫ్ స్పోర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ గారు, టి.ఎస్.ఏ ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ తోట నాని గారు, గ్రామీణ నేచురల్ మేనేజింగ్ డైరెక్టర్ చోడుల రాజుగారు, మెడికల్ ఎక్సలెంట్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ అవార్డు గ్రహీత డాక్టర్ గజ్జలకొండ శ్రీనివాస్ గారు, హనీ ఫుడ్స్ బాలాపూర్ వినాయకుడి దాత ఉమామహేశ్వర గారు, గొర్రెల దొరబాబు గారు, బిల్డర్ ఆవుల రంగబాబు గారు, బిల్డర్ సీతారామయ్య గారు, చార్టెడ్ అకౌంట్ రంకిరెడ్డి విశ్వనాథం గార్లు విచ్చేశారు. కోనసీమ బ్యాడ్మింటన్ అధ్యక్షులు స్మారక అవార్డు గ్రహీతలు ఇంటర్నేషనల్ గోల్డు మెడలిస్ట్ క్రీడాకారులు ఏ.వి.ఎస్.ఎన్ మూర్తి గారు, మరో అవార్డు గ్రహీత ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల లిస్ట్ ఆకుల సునీల్ గారికి అవార్డులు బహూకరించడం జరిగింది మరియు ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు సత్తి అప్పారావు గారు, రమణ ప్రసాద్ వెంకటేశ్వరరావు గారు, దొరబాబు గారు, సోమేశ్ రావు గారు, డా.రామారావు గారు (ఆర్మీ రిక్రూట్మెంట్), పుల్లేటి శీను బాబు గారు హ్యాపీ లివింగ్ రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ సహకారాలు అందించారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమం మొదలు పెట్టిన రోజు నుండి ఈవెంట్ అయ్యే వరకు మాకు సహకరించిన మా కుల బంధు నూకల మల్లేశ్వర గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

–కార్యక్రమం పర్యవేక్షణ నిర్వహణ : విష్ణుమూర్తి తిక్కిరెడ్డి, ఎస్ కే డి కాపు సంఘం ఇస్నాపూర్ టు చందానగర్
అడ్రస్ : గాలి అనిల్ కుమార్ గారు బిల్డింగ్ సెల్లార్, అశోక్ నగర్, హైదరాబాద్, తెలంగాణ





# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో పవన్‌కళ్యాణ్‌గారి పాత్ర



-సోమరౌతు వీరశేఖరరావు
రాజకీయ విశ్లేషకులు,
గుంటూరు, సెల్:99123 62962



పవన్‌కళ్యాణ్‌గారు రాజకీయ చరిత్ర లేకుండా సినిమా రంగం నుండి నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆయన రాకతో సాధారణ యువతలో ఒక నూతన ఉత్సాహం వచ్చింది. సాధారణ ఉద్యోగం, వ్యాపారం చేసుకునే యువకుడు కూడా, కోట్లకు అధిపతులు, వంశపారంపర్య నాయకులు పైన సవాలు విసరగలడనే నమ్మకం పెరిగింది.

**✦ సామాన్యుడి గళం**

రాజకీయాల్లో సాంప్రదాయంగా ఉన్న డబ్బు, మద్యం, కులం అనే మూడు బలమైన అడ్డుగోడలపై పవన్‌కళ్యాణ్ ప్రశ్నార్థక చిహ్నం వేశారు. ఒక మంత్రిని సామాన్యుడు నిలదీసే ధైర్యాన్ని ఆయన అభిమానులు పొందారు. సాంఘిక న్యాయం, అవకాశాలు సమానత్వం అనే అంశాలు ఆయన వేదికపై ఎక్కువగా వినిపించాయి.

**✦ ఎన్నికల్లో ఆయన ప్రభావం**

పవన్‌కళ్యాణ్‌గారి ప్రభావం వలన కుర్చీ అందుకోవడంలో కాకపోయినా, పాలన ఎవరి చేతిలో ఉండాలో నిర్ణయించడంలో ముఖ్యమైనది. 2014లో ఆయన మద్దతు ఇచ్చిన కూటమి విజయవంతమైంది. 2019లో ఆయన స్వతంత్ర పోరాటం ఊహించిన ఫలితం ఇవ్వకపోయినా, ప్రజాస్వామ్య చైతన్యం పెరిగింది.

2024లో ఆయన కలయికతో మళ్ళీ ఒక కింగ్‌మేకర్ పాత్ర వెలుగులోకి వచ్చింది. చంద్రబాబు నాయుడు గారి అరెస్ట్‌తో నిశ్చేష్టులైన తెలుగుదేశం పార్టీ నాయకులకు ఉత్తేజ చకితులను చేసిన ఆదర్శవాది. అంటే, ఆయన నాయకత్వం కంటే ఆయన అభిమానులు ప్రభావం రాష్ట్ర రాజకీయాల్లో ఎక్కువ సంచలనం అనిచెప్పవచ్చు.

**✦ జనసైనికుల ప్రత్యేకత**

జనసైనికులు డబ్బు, మద్యం లేకుండా స్వచ్ఛంధంగా పనిచేసే రాజకీయ శక్తిస్వరూపాలు. వారిని ఆకర్షించేది గెలుపు వాగ్దానం కాదు, నిజాయితీ, సమాజ సేవ అనే రెండు విలువలు. వారిలోని ఉద్యమ స్వభావం, భవిష్యత్తులో ప్రజాస్వామ్యానికి నూతన పునాది వేయగలదనే విశ్వాసం పెంచుతోంది.

**✦ భవిష్యత్తుకు దారి**

పవన్‌కళ్యాణ్‌గారి రాజకీయ ప్రయాణం ఇప్పటివరకు పోరాటం, త్యాగం, నిలదీసే ధైర్యం మీద ఆధారపడింది. కాని రాబోయే కాలంలో ఆయన తన ప్రభావాన్ని పాలనలో స్థిరమైన స్థానంగా మార్చగలిగితే, ఆంధ్రప్రదేశ్‌లో నూతన తర రాజకీయ సంస్కృతికి స్థాపన అవుతుంది. పవన్‌కళ్యాణ్‌గారి వల్ల ఏర్పడిన రాజకీయ చైతన్యం, యువతలోని నమ్మకం, ప్రజాస్వామ్యంలో డబ్బు, మద్యం ప్రలోభాలను తిరస్కరించే స్ఫూర్తి, భవిష్యత్తు పక్షాన ఒక శక్తివంతమైన విత్తనం.

**✦ ముగింపు**

పవన్‌కళ్యాణ్‌గారి పాత్రను ఒక వాక్యంలో చెప్పాలంటే.. ఆయన గెలుపు కోసం కాదు, కానీ ప్రజాస్వామ్యానికి కొత్త గాలి పీల్చేలా చేయడానికి వచ్చిన శక్తి. ఆ గాలి ఒక రోజు పాలన రూపం దాల్చితే, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో పవన్‌కళ్యాణ్ గారి పేరు తిరుగులేని మైలురాయిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

# తెలగ కుటుంబ సభ్యులకు పి.వి.ఆర్ మనవి

బిగ్‌బాస్ టివిషోలో మన తెలగా జాతి ముద్దుబిడ్డ భారతదేశ ఆర్మీ సైనికుడుగా విధులు నిర్వహిస్తున్న 23 ఏళ్ల పడాల పవన్‌కళ్యాణ్‌కు భోగాపురం విజయనగరం జిల్లా నుండి అరుదైన అవకాశం లభించినది. కావున బిగ్‌బాస్ ప్రవేశానికి ముందుగా జరగబోయే అగ్నిపరీక్ష అనే ఈవెంట్‌కు మనం మన పడాల పవన్‌కళ్యాణ్‌కు ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా ప్రతి ఒక్కరిని మనవి చేస్తున్నాను. మనవాళ్లు ఎదిగేటప్పుడు ఎదగనిచ్చే మార్గాలను అన్వేషించి ఎదగడానికి ప్రోత్సహిస్తే మన




భావితరాల భవిష్యత్తుకు బాటలో వేసినవాళ్ళు అవుతాము. సెప్టెంబర్ 5 తేదీ లోపల ప్రతీరోజు ఎన్ని ఓట్స్ వీలైతే అన్ని ఓట్స్ మన వాళ్ళ అందరితో వేయిపించి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బిగ్‌బాస్ షో ప్రవేశానికి మార్గ సుగమనం చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను. అందరికీ ధన్యవాదములు. ఇంకెందుకు ఆలస్యం.. స్పందించండి.

-మీ పల్లంట్ల వెంకటరామారావు (పివిఆర్),
ఉత్తరాంధ్ర తెలగా సంఘం నాయకులు,
విజయనగరం, సెల్: 9908577333

# "అల్లు" కుటుంబంలో తీవ్ర విషాదం



ప్రసిద్ధనిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత ప్రముఖ నటుడు పద్మశ్రీ అల్లు రామలింగయ్యగారి సతీమణి అల్లు కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. ఆగస్టు 29 అర్ధరాత్రి 1:45 గంటలకు వృద్ధాప్య కారణా లతో ఆమె తుదిశ్వాస విడిచారు. మర్నాడు మధ్యాహ్నం కోకాపేటలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. అల్లు కనకరత్నమ్మ మృతి వార్తతో అల్లు, కొణిదెల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖకు కనకరత్నమ్మ తల్లి కావడంతో చిరంజీవి కుటుంబానికి ఇది తీరనిలోటు. ఈ సందర్భంగా చిరంజీవి తన బాధను వ్యక్తం చేస్తూ ×లో ఒక





ఎమోషనల్ పోస్ట్ చేశారు. "మా అత్తయ్యగారు.. కీ॥శే॥ అల్లురామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ శివైక్యం చెందటం ఎంతో బాధాకరం. మా కుటుంబాలకు ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను "ఓం శాంతి" అని పేర్కొన్నా రు. అంతేకాకుండా ఆమె 'కళ్ళు' దానానికి చొరవతీసుకుని అల్లు, కొణిదెల కుటుంబాల సామాజికస్పృహను అందరికీ చాటిచెప్పారు.

నానమ్మ కనకరత్నమ్మ మరణవార్త తెలియగానే ముంబైలో షూటింగ్ లో ఉన్న అల్లు అర్జున్ హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్నారు. నానమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆమెతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. గతంలో 'పుష్ప' సినిమా విడుదలైన తర్వాత జైలు ఎపిసోడ్ నుంచి బయటిపడినప్పుడు, అల్లు అర్జున్‌కు నానమ్మే స్వయంగా దిష్టి తీశారు. ఆ సమయంలో నానమ్మ కాళ్ళకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అటు రామ్‌చరణ్ కూడా నిమిషం ఆలస్యం చేయకుండా 'పెద్ది' సినిమా షూటింగ్ నుంచి మైసూర్ టు హైదరాబాద్ చేరుకున్నారు. అమ్మమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు.

అంత్యక్రియల ఏర్పాట్లను అల్లు అరవింద్, చిరంజీవి దగ్గరుండి చూసుకున్నారు. త్రివిక్రమ్, ఘట్టమనేని శేషగిరిరావు, పవన్‌కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా, మురళిమోహన్, నాగచైతన్య, వరుణ్‌తేజ్, సాయి ధరమ్‌తేజ్, బన్నీవాసు, దగ్గుబాటి వెంకటేష్, జీవిత రాజశేఖర్, శ్యామలాదేవి వంటి పలువురు సినీ ప్రముఖులు అల్లు కనకరత్నమ్మ పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె మృతి తెలుగు సినీ పరిశ్రమలో విషాద ఛాయలు నింపింది. ఉపముఖ్యమంత్రివర్యులు పవన్‌కళ్యాణ్ వైజాగ్ సమావేశాలు ముగిసినవెంటనే హైదరాబాద్ వచ్చేసి అల్లు కుటుంబాన్ని ఓదార్చారు. ఎంతోమంది ప్రముఖులు ఆమె మృతికి సంతాపం తెలిపారు.

✤ ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌గారి మాతృమూర్తి.. దివంగత నటులు అల్లు రామలింగయ్యగారి సతీమణి.. కనకరత్నమ్మగారు స్వర్గస్తులయ్యారన్న వార్త విచారం కలిగించింది. ఆమె ఆత్మశాంతికై ప్రార్థిస్తూ.. అల్లు వారి కుటుంబానికి నా ప్రగాఢసానుభూతిని తెలియ జేస్తున్నాను.

**– నారా చంద్రబాబునాయుడు,** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు

✤ దివంగత శ్రీ అల్లు రామలింగయ్యగారి సతీమణి శ్రీమతి అల్లు కనకరత్నమ్మగారు కన్నుమూసారని తెలిసి చింతిస్తున్నాము. చెన్నైలో ఉన్నప్పటి నుంచి ఎంతో ఆప్యాయత చూపేవారు. చుట్టూఉన్నవారి పట్ల అమితప్రేమాభినాలు కురిపించేలా తన కుమార్తె, మా వదినమ్మ సురేఖగారిని తీర్చిదిద్దారు. శ్రీమతి కనకరత్నమ్మగారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌గారికి, కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేస్తున్నాను.

**–కె. పవన్ కళ్యాణ్,** ఏ.పి. ఉపముఖ్యమంత్రివర్యులు

✤ దివంగత సీనియర్ నటులు అల్లు రామలింగయ్యగారి సతీమణి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌గారి తల్లి కనకరత్నమ్మగారు మృతిచెందడం బాధాకరం. ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**–వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి,** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు



**–మా ప్రతినిధి, హైదరాబాద్**



# కాపు వధూవరుల ఉచిత పరిచయ వేదిక

(కాపుమిత్ర మాసపత్రికకు అనుబంధం)

## వధువు కావలెను

1. మంతెన వారి అబ్బాయికి
   కాపు, 31y, 5'7" B.Com, Transport Office,
   వైజాగ్, సెల్ : 9505116251
2. సుంకర వారి అబ్బాయికి
   కాపు, 36y, 5'9" ICWA, Senior Audit Member
   కాకినాడ, సెల్: 9110744505
3. సత్యంశెట్టి వారి అబ్బాయికి
   కాపు, 34y, 6"2, MCA, Test Triangle
   హైదరాబాద్, సెల్: 9989802402
4. బొంగు వారి అబ్బాయికి
   కాపు, 38y, 5'9", B.E, Capgemini, LPA 25
   హైదరాబాద్, సెల్: 9515764684
5. సూరపురెడ్డి వారి అబ్బాయికి
   కాపు, 34y, 5'8, Bachelor of Technology,
   Technology & Development APS, Canada
   కెనడా, సెల్: 9849391885
6. మోటూరి వారి అబ్బాయికి
   కాపు, 30y, 5'9, B.Tech, MBA (HR), LPA23,
   విశాఖపట్నం, సెల్: 9490431515
7. అప్పల వారి అబ్బాయికి
   తెలగా, 30y, 5'10" B.Tech, TAO Digital India, Pvtl Ltd. LPA 16,
   హైదరాబాద్, సెల్ : 9494943728
8. నల్లా వారి అబ్బాయికి
   కాపు, 33y, 6,1, MCA working as CRM Admin in Whalecloud Technologies, LPA 15.
   కాకినాడ, సెల్: 9676283949
9. జవ్వాది వారి అబ్బాయికి
   కాపు, 32y, 5'8, B.Tech, Cybage, LPA 25
   అమలాపురం, సెల్: 9885987832

## వరుడు కావలెను

1. అర్పుల వారి అమ్మాయికి
   తెలగ, 28y, 5'5", M.B.B.S, Tirupati, working as a Medical Officer at ESI Hospital Scinedia
   విశాఖపట్నం, సెల్: 9494943728
2. బండారు వారి అమ్మాయికి
   కాపు, 27y, 5'6", B.Tech, IBM LPA 10
   హైదరాబాద్, సెల్: 7331121569
3. మడమల వారి అమ్మాయికి
   కాపు, 34y, 5'8", B.Tech, Software Professional (Nokia Company, Bangalore)
   మచిలీపట్నం, సెల్: 7382900530
4. అంబటి వారి అమ్మాయికి
   కాపు, 30y, 5'3", B.Com, MBA (Finance & Working)
   పోరంకి-సెల్: 9849316602
5. ఉప్పలపాటి వారి అమ్మాయికి
   కాపు, 27y, 5'1", B.Tech, Accenture, LPA 10
   భీమవరం, సెల్: 9397112526
6. పెదపూడి వారి అమ్మాయికి
   కాపు, 32y, 5'3", B.E
   కాకినాడ, సెల్: 9177772345
7. సుంకర వారి అమ్మాయికి
   కాపు, 39y, 5'3", B.Tech, IBM (Software),
   గుంటూరు, సెల్: 7013305656
8. రామిశెట్టి వారి అమ్మాయికి
   కాపు, 27y, 5'5", B.Tech GCP Data Engineer, Tech Mahindra LPA 14
   బెంగుళూరు, సెల్: 8789765053
9. గళ్ళ వారి అమ్మాయికి
   కాపు, 27y, 5'1", B.Tech, Software Engineer IIT at , Jpmorgah Chase & Co.
   హైదరాబాద్, సెల్: 7893183083

గమనిక:- గత 22 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రచురించబడుచున్న కాపునేస్తం మాసపత్రికకు అనుబంధంగా ఈ ఉచిత కళ్యాణవేదికను ఏర్పాటు చేయడమైనది. కాపునేస్తం పాఠకులు, చందాదారులు, పోషకులు, మరియు శ్రేయోభిలాషులు సౌకర్యార్థం ఈ వేదిక ఏర్పాటు చేసినాము. మధ్యవర్తులు ఎవరూ ఉండరు. కాంటాక్ట్ ఫోన్ నెంబర్సు ద్వారా మీకు మీరే ఒకరితో ఒకరు మాట్లాడుకోవచ్చు. మీ మధ్య జరిగే చర్చలకు మాకు ఎటువంటి సంబంధం ఉండదు. ఇది పూర్తిగా ఉచిత పరిచయవేదిక. కాపునేస్తం పాఠకులు తమకు సంబంధించిన బయోడేటాలను **సెల్: 7780433728**కు వాట్సప్ ద్వారా పంపించవచ్చు. కాపునేస్తం పాఠకులకు మాత్రమే ఈ అవకాశం కల్పించబడింది. గమనించగలరు. –ఉప సంపాదకురాలు

# అవీ-ఇవీ-అన్నీ

## కాపుమిత్ర కబుర్లు



-బండారు రత్నావతి,
M.Com,
సబ్ ఎడిటర్

### ఓజి

పవన్‌కళ్యాణ్ నటించిన 'ఓజి' సినిమా సెప్టెంబరు 25న విడుదల కాబోతుంది. ఈ సినిమామీద భారీ అంచనాలే ఉన్నాయి. ముఖ్యంగా యువత ఎక్కువ ఎక్స్‌పక్టేషన్స్ పెట్టుకుంది. ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్ చూస్తే పవన్‌కళ్యాణ్ స్టైల్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. దర్శకుడు సుజిత్ ఇప్పటికే తననుతాను ప్రూవ్ చేసుకున్నాడు. అతని టేకింగ్, మేకింగ్ అందరినీ ఆకట్టుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. నిర్మాత డి.వి.వి. దానయ్య సినిమాలుపట్ల చక్కని అభిరుచి కలిగివుండే వ్యక్తి. తమన్ మ్యూజిక్ సరేసరి. అభిమానులకు పూనకాలు రప్పించడం ఖాయం. పవన్‌కళ్యాణ్ డాన్‌గా నటిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ సరికొత్త రికార్డులను సృష్టించేలా ఉంది. సుమారు 250 కోట్ల రూపాయలు వ్యయంతో ఈ సినిమా నిర్మితమైంది.

### పునర్వవిభజన

నవ్యాంధ్రప్రదేశ్‌లో మరోసారి జిల్లాల పునర్వవిభజన జరగబోతోంది. జిల్లాల పేర్లు విషయంలో వివాదాలు నెలకొనేలా ఉన్నాయి. ఇప్పటికే కృష్ణాజిల్లాకు వంగవీటి మోహనరంగా పేరుపెట్టాలనే ఉద్యమం ఊపందుకుంది. ఈ డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. జిల్లాలకు ప్రాంతీయత, సాంప్రదాయాలు, చరిత్ర, సాంస్కృతిక నేపథ్యం మరియు భౌగోళిక నైసర్గస్వరూపం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని పేర్లు పెట్టాలి. వ్యక్తుల పేర్లు పెడితే కొంతమంది మనోభవాలు దెబ్బతినే అవకాశం లేకపోలేదు. అంతేకాదు, స్వాతంత్ర్య సమరయోధులను మరియు జాతీయ నాయకులను అవమానపరచినట్లే. కోనసీమ జిల్లా పేరు విషయంలో ఇదే పరిస్థితి ఏర్పడింది. అక్కడ ఇప్పటికీ యస్.సి, మరియు నాన్ యస్.సిల మధ్య విభజనరేఖ ఇంకా పోలేదు.. ఎప్పటకి ఉంటుంది. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం ఇది. వైయస్సార్, ఎన్‌టిఆర్ తదితర్ల పేర్లు జిల్లాలకు పెట్టినపుడు వంగవీటి పేరు ఎందుకు పెట్టకూడదు? అనే చర్చకూడా నడుస్తుంది. అందుకే కొద్దిపాటి మార్పులతో పూర్వపు 13 జిల్లాలను యధాతధంగా ఉంచేస్తే ఏ గొడవ ఉండదు. వ్యక్తుల పేర్లు కొన్ని జిల్లాలకు పెడితే మాత్రం ఏదో ఒక జిల్లాకు "రంగా" పేరు పెట్టాల్సిందే.

### కృతజ్ఞత

ఇటీవలనే పెద్దాయన ముద్రగడ పద్మనాభంగారు పూర్తి ఆరోగ్యంతో హైదరాబాద్ నుండి ఇంటికి తిరిగి చేరుకున్నారు. ఆయన అనారోగ్యం పాలైనప్పటి నుంచి పరామర్శించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలను ఒకలేఖ ద్వారా తెలియజేస్తూ పెద్దరికాన్ని చాటుకున్నారు. అతను అనారోగ్యం గురించి కులాలు, పార్టీలకతీతంగా పలువురు ఆందోళన చెందడం గమనార్హం. మొండిపట్టుదలకు మారుపేరైన ఆయనంటే ఇప్పకీ చాలామందికి గౌరవం. ఆయన పూర్తిగా కోలుకుని యధావిధిగా తన కార్యకలాపాలను నిర్వహించుకుంటారని అభిమానులు మనస్ఫూర్తిగా ఆశిస్తున్నారు.

### సేనతో సేనాని

వైజాగ్‌లో మూడురోజులపాటు జరిగిన "సేనతో సేనాని" సమావేశాలు విజయవంతంగా ముగిసాయి. ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖుల పేర్లు వివిధ ప్రాంగణాలకు పెట్టడంతోనే సమావేశాలపట్ల అందరికీ ఆసక్తి కలిగించారు. ఈ కార్యక్రమాల్లో నాయకుల ఉత్సాహం చూసి కేడర్‌లో ఫుల్‌జోష్ పొంగిపొర్లింది. ఆయా కార్యక్రమాల్లో పండుగ వాతావరణం కనిపించింది. ఇటీవల కాలంలో అయోమయానికి గురవుతున్న కేడర్‌కు ఈ సమావేశాల ద్వారా ఒక స్పష్టత ఏర్పడింది. అధినాయకుడు పవన్‌కళ్యాణ్ వ్యవహారశైలి, ప్రసంగాలు ఆదింత్యం ఆకట్టుకున్నాయి. ఎటువంటి అనుమానాలకు తావులేకుండా అందరికీ చాలా క్లారిటీగా దిశానిర్దేశం చేయబడింది. ఈ సమావేశాల నిర్వహణకు సంబంధించిన ప్లానింగ్‌ను మాత్రం మెచ్చుకోకుండా ఉండలేం. మొత్తంమీద కర్త కర్మ క్రియలు అన్నీతానై జనసేనాని దుమ్ముదులిపేశాడు.

Edited, Published and owned by Sri Bandaru Ramamohan Rao
Printed at : Sri Bala Balaji Printers, College Road, Amalapuram -533 201.
for Satya Raghava Printers, D.No. 10-2-241/1C, Street No. 5, Lakshmi Towers,
West Maredupalli, Secunderabad-26, Telangana, Ph: 9963195232


సేవాతత్పరులు
గౌ॥ శ్రీ తులసి రామచంద్రప్రభు గారు
HAPPY
Birthday
लघु उद्योग भारती
తులసి సంస్థల డైరెక్టర్,
శ్రీ కృష్ణదేవరాయ ఎయిడ్‌ఫర్ పూర్ &
అండర్ ప్రివిలైజ్డ్ ట్రస్ట్ ట్రస్టీ మెంబర్
మరియు లఘు ఉద్యోగభారతి ఏ.పి రాష్ట్ర కమిటి అధ్యక్షులు
తులసి యోగీష్‌చంద్ర
గార్కి
జన్మదిన
శుభాకాంక్షలు
సెప్టెంబరు
20
శ్రీ కృష్ణదేవరాయ ఎయిడ్‌ఫర్ పూర్ & అండర్ ప్రివిలైజ్డ్ ట్రస్ట్
గుంటూరు, ఆంధ్రప్రదేశ్



SEP 16

# Happy Birthday to Great Personolity

PADMASRI

# Dr. P. Hanumantha Rao

MD (Ped), Ph.D (Psy), DCH, CPM & R, DN, FICP, FICA (USA), FIAMS, FIAP, FIMSA, FICGP, Developmental Pediatrician, Rehab. Pediatrician & Rehab. Psychologist

Dr. P. Hanumantha Rao studied MD Pediatrics, trained in Rehabilitation Medicine at All India Institute of Physical Medicine Rehabilitation, did his Ph.D in Rehabilitation Psychology. Published papers in National, International Journals.

With innate urge to serve the neglected section of our society the disabled with great hope, vision and mission, started a facility for children with Mental Retardation with five children and one teacher in 1977, in Garage attached to his Clinic, in spite of busy practice. Today it has grown into Sweekaar Academy of Rehabilitation Sciences, he is the Founder & Chairman. Sweekaar not only renders services to all types of disabled, of all age groups, by all types of specialists under one roof. It is a model in the country.

It also develops rehabilitation professionals through three institutes, Institute of Special Education, Institute of Speech and Audiology, Institute of Clinical Psychology, this is the only institute established in entire Telangana and Andhra Pradesh. Sweekaar contributed 8,700 rehabilitation proffessionals , it is expceptional contribution to the country.

To extend the services to other parts of TS and AP, he opened three campuses at Kadapa, Tandoor and Guntur. Operated for 17 years with personal resources.

To serve persons with different disabilities he has opened several centers.

- Centre for Children with Developmental Delays.
- Center for Autism Spectrum Disorders.
- Center for Attention Deficit Hyperactive Disorder & Learning Disability.
- Center for Learning Disorders.
- High School and Junior College for the Deaf.
- Center for Physiotherapy and Occupational Therapy.
- Center for Speech Therapy and Audiological Problems.
- Institute for Mentally ill patients to treat drug addicts and persons with mental illnesses.

He extended services to 85.75 Lakhs Divyangjan and contributed 8700 rehabilitation professionals. It is exceptional.

Dr. Rao received 47 National / International Awards. He received 5 times National Awards by the Presidents of India. He has been conferred with Padmashri Award for the year 2023.

SARS SWEEKAAR ACADEMY OF REHABILITATION SCIENCES
rehab from womb to tomb
9348-934-920 / 9100-979-969 / 9348-934-907 & 7416-496-666, & 040-2784 3338
Upkaar Complex, Upkaar Junction, Opp. JBS, Sec'bad - 03, TS.,
For more details : www.sweekaar.org.in sweekaar@gmail.com

SARS SWEEKAAR ACADEMY OF REHABILITATION SCIENCES
rehab from womb to tomb
9348-934-920 / 9100-979-969 / 9348-934-907 & 7416-496-666, & 040-2784 3338
Upkaar Complex, Upkaar Junction, Opp. JBS, Sec'bad - 03, TS.,
For more details : www.sweekaar.org.in sweekaar@gmail.com



Kapu Nestam Editor Bandaru Rama Mohan Rao with Padmasri Dr. Hanumantha Rao

-Kapunestam Reprasentative, Hyderabad

# సంస్మరణము









మా అమ్మగారి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆమెతో మాకున్న అనుబంధం మరువలేనిది.

ఆవిడ ఇంకా మాలోనే ఉందని, మాతోటే ఉందనే భావలోనే వున్నాం, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటున్న కుటుంబ సభ్యులు

**తిక్కిరెడ్డి నేతాజి సుభాష్ చంద్రబోస్,** (అమలాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు), **శ్రీమతి ఆదిలక్ష్మి (లేటు)**
**తిక్కిరెడ్డి విష్ణుమూర్తి, శ్రీమతి భవాని :: తిక్కిరెడ్డి బుజ్జి, శ్రీమతి సత్య** (హైదరాబాద్)

మనవళ్ళు :

**గరగ విజయ -సూర్య ప్రకాష్ గారు**
**అడబాల భవాని - జనార్ధన్ గారు**
**సురేష్ తిక్కిరెడ్డి**
**ఉలిశెట్టి సరిత - శివ నాగేంద్ర గారు**
**కొండేటి శ్రీదేవి - హర్షవర్ధన్ గారు**

ముని మనవలు :

**గరగ అకిరా నందన్**
**గరగ అశ్రుతా దేవి మణి**
**అడబాల అద్విక్ నందన్**
**అడబాల అరుష్ నందన్**
**ఉలిశెట్టి ఇషాన్**



దాసరి శేషసాయి ప్రియాంక
జననం : 25-8-2002

# సంస్మరణము

ది. 12-8-2025న స్వర్గస్తురాలైన
అఖిలభారత కాపు జె.ఎ.సి. కన్వీనర్
శ్రీ **దాసరి రాము** (రామ్మోహనరావు) గారి కుమార్తె
కీ॥శే॥ **దాసరి శేషసాయి ప్రియాంక** గారి
(Doctor Pharmacy)
అకాల మరణం పట్ల చింతిస్తూ...
ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని
తెలియజేస్తున్నాం.

## శ్రీ కృష్ణదేవరాయ కాపు సంఘం,

ఇస్నాపూర్ టు చందానగర్, అశోక్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ.
సెల్ : 9440090959

(తిక్కిరెడ్డి విష్ణుమూర్తిగారి సౌజన్యంతో...)

# శ్రద్ధాంజలి



శ్లో॥ జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతతస్య చ
తస్మాదపరిహార్యర్థే న త్వం శోచితుమర్హసి



జననం :
1931

మరణం :
30-8-2025

## శ్రీ॥శే॥ అల్లు కనకరత్నం గారు

**(పద్మశ్రీ అల్లు రామలింగయ్యగారి సతీమణి)**

మా శ్రేయోభిలాషి, ఆప్తులు, కాపునేస్తం మాసపత్రిక ప్రోత్సాహకులు
అల్లు అరవింద్‌గారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

**-కాపునేస్తం యాజమాన్యం**

లైఫ్ ఫర్టిలిటి

**Life Fertility**

Advanced IVF, Training & Research Centre

CREATING LITTLE MIRACLES

(సంతాన సాఫల్య కేంద్రం)

**1677 లో శాస్త్రవేత్త Antonie van Leeuwenhoek సూక్ష్మదర్శిని ఆవిష్కరించి, మానవ వీర్యాన్ని పరిశీలించి మొదటిసారిగా**

## స్పెర్మాటోజోవాను కనుగొన్నారు.

**ఈ విప్లవాత్మక ఆవిష్కరణ మానవ జనన శాస్త్రానికి కొత్తదారులు తెరిచింది.**









## లైఫ్ ఫర్టిలిటి అండ్ రీసెర్చ్ సెంటర్

వద్ద మేము ఇలాంటి చారిత్రాత్మక, మార్గదర్శక ఆవిష్కరణల నుంచి ప్రేరణ పొందుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాలను IVF లో ఆమోదించుకుంటూ,

**సంతాన సమస్యలతో బాధపడుతున్న జంటలకు**

అత్యుత్తమ చికిత్సను అందించడానికి కృషి చేస్తున్నాం.



**లైఫ్ ఫర్టిలిటి** - శాస్త్రానికి ప్రేరణ, జీవితానికి ఆశ.

దక్షిణ భారతదేశంలో తొలిసారి ఆంధ్ర విశ్వవిద్యాలయంతో కలిసి

**మాస్టర్ ఆఫ్ క్లినికల్ ఎంబ్రియాలజీ కోర్సును**

అందిస్తున్న ఏకైక ఫర్టిలిటీ క్లినిక్. దీని ద్వారా భవిష్యత్తు ఎంబ్రియాలజిస్టులను తీర్చిదిద్దుతూ, పరిశోధన ఆధారిత వైద్యాన్ని సమాజానికి చేరువ చేస్తున్నాం.

**+91 6301095439**

**మా చిరునామా :** 16-1-25, RS ఎడిఫైస్, కోస్టల్ బ్యాటరీరోడ్, కలెక్టర్ ఆఫీస్ జంక్షన్, విశాఖపట్నం.

info@lifefertility.in

www.lifefertility.in

Regd. RNI. No :APBIL/2023/88156

Simultaneously Published from Telangana & Andhra Pradesh

Date of Publication : 5-9-2025

# కాపు నేస్తం

KAAPU NESTAM

काপু नेस्तं



## గౌ॥ శ్రీ కొణిదెల పవన్‌కళ్యాణ్ గారికి

సెప్టెంబరు 2

## జన్మదిన శుభాకాంక్షలతో...

# వల్లభనేని బాలశౌరి

పార్లమెంటు సభ్యులు, మచిలీపట్నం నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్

కాపు నేస్తం మనకులస్థుల ఇంట ఉండవల్సిన సచిత్ర మాసపత్రిక